మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 53 | ఆదివారం 22 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3



**పవన్ కల్యాణ్ చొరవతో కొణిదెల గ్రామానికి మహర్దశ**



## సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయని ట్రంప్...



ప్రపంచవ్యాప్త దిగుమతి సుంకాలను 15 శాతానికి పెంచిన ట్రంప్


సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడి

దశాబ్దాలుగా దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయని ఆరోపణ

ఇది తన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'లో భాగమని స్పష్టీకరణ

2లో

# పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం





పాతవస్తువులు ఇస్తే నిత్యాసవర వస్తువులు ఇస్తున్నాం

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం కూడా బాధ్యతే

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రతో చెత్త ఏరివేత చేపట్టాం

వినుకొండ సభలో సిఎం చంద్రబాబు వెల్లడి

2లో

గ్రామీణ ప్రాంతాల్లో మార్చి 31 నాటికి చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిదని సీఎం చంద్రబాబు అన్నారు. మండలానికి ఒక స్వచ్ఛరథం ఏర్పాటు చేస్తున్నామని, వారానికి ఒకసారి గ్రామానికి స్వచ్ఛరథం వస్తుందని చెప్పారు. పల్నాడు జిల్లా వినుకొండలో నిర్వహించిన ' స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమానికి సీఎం హాజరయ్యారు. స్వచ్ఛరథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలను అందజేశారు. ప్రజావేదిక వద్ద స్టాళ్లను పరిశీలించారు. స్వచ్ఛ రథం వచ్చినప్పుడు పాత వస్తువులు ఇస్తే బదులుగా నిత్యావసరాలు ఇస్తారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు మీకు ఆదాయం వస్తుందని చంద్రబాబు అన్నారు.

# వైసీపీ నీచ రాజకీయం



పథకం ప్రకారమే మతవిశ్వాసాలపై దాడి

దేవుడి ఫొటోలు విసిరేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు

కూటమి మంత్రులు, ఎమ్మెల్యేల ధ్వజం

వైసీపీ నాయకులు ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్

2లో

# రెరా అధికారి ప్రైవేటు దందా!

ఫిర్యాదులు రిజిస్టర్ కాకుండానే వసూళ్ల పంచాయితీలు..

బిల్డర్లతో కలిసి బాధితులకు అన్యాయం

బిల్డర్లను హోటళ్లు, ఇళ్లకు పిలిచి సెటిల్‌మెంట్లు..

విచారణకు సింగిల్ బెంచ్ పెట్టాలని డిమాండ్లు

2లో





రియల్ ఎస్టేట్ మోసాలకు అడ్డుకట్ట వేయాల్సిన రియల్ ఎస్టేట్ రెగ్యులేటింగ్ అథారిటీ(రెరా)లోని ఓ అధికారి ప్రైవేటు సెటిల్‌మెంట్లు చేస్తూ ప్రజలను మోసం చేసిన కంపెనీలకే వంతపాడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితుల ఫిర్యాదులపై దర్యాప్తు చేయాల్సిన ఆ అధికారి.. సంబంధిత బిల్డర్లను పిలిపించి ప్రైవేటు పంచాయితీలు చేస్తున్నారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా రెరాలతో కొనుగోలుదారులకు ఏమీ ప్రయోజనం లేకుండా పోయిందని, మోసాలకు పాల్పడుతున్న సంస్థలకే ఇవి ఉపయోగపడుతున్నాయని

# అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం



**దేశ రైతులతో పాటు తెలంగాణకూ ముప్పే**

**మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు**

కేంద్ర ప్రభుత్వం అమెరికాతో ఇటీవల చేసుకున్న ఒప్పందాల వల్ల తెలంగాణ రైతులతో పాటూ దేశంలోని రైతులు తీవ్ర నష్టానికి గురయ్యే ప్రమాదం ఉందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అమెరికాలో సాగవుతున్న జొన్న, మొక్కజొన్న, సోయాబీన్, పత్తి వంటి పంటలను భారత దేశంలోకి ఎలాంటి టాక్స్ లేకుండా అనుమతించడం వల్ల మన దేశంలో వివిధ రాష్ట్రాల్లో ఉన్న రైతులతో పాటు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రైతులు ప్రమాదంలో పడతారని తెలిపారు.

## ఏ2 నిందితుడు వాసుదేవరెడ్డికి రిమాండ్

2లో

కుంభకోణంలో వాసుదేవరెడ్డిదే కీలకపాత్ర అని తేల్చిన సిట్

ఆన్‌లైన్ వ్యవస్థను మ్యాన్యువల్‌గా మార్చి స్కాంకు పాల్పడినట్లు నిర్ధారణ

అధికారులను, సిబ్బందిని సిండికేట్‌గా నడిపించారని ఆరోపణ

విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధింపు

# ఏపీ లిక్కర్ స్కాం



ఆంధ్రప్రదేశ్ మద్యం కుంభకోణం కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న వాసుదేవరెడ్డిని అధికారులు ఈరోజు అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడలోని ఏసీబీ కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి ఫిబ్రవరి 27 వరకు రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు వాసుదేవరెడ్డిని గుంటూరు జిల్లా జైలుకు తరలించారు. ఈ సందర్భంగా సిట్ అధికారులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పలు కీలక విషయాలను వెల్లడించారు.

## దేవాలయం లాంటి సభను అపహాస్య చేసిన వైసిపి

వైసీపీ నాయకుల ప్రవర్తన చాలా దుర్మార్గంగా ఉందని మంత్రి కొల్లురవీంద్ర అన్నారు. ప్రజా సమస్యల మీద మాట్లాడాల్సిన దేవాలయం లాంటి అసెంబ్లీని.. వైసీపీ సభ్యులు అపహాస్యం చేస్తున్నారని మండిపడ్డారు. 'జగన్ అసెంబ్లీకి రారు.. శాసనమండలిలో సభ జరగనివ్వరు' అంటూ మంత్రి విరుచుకుపడ్డారు. ఏపీ శాసనమండలిలో వైసీపీ నేతల తీరుపై మంత్రి కొల్లురవీంద్ర



2లో

**వారి దుర్మార్గాలకు అంతు లేకుండా పోయింది**

**మంత్రి కొల్లురవీంద్ర తీవ్రస్థాయిలో ఆగ్రహం**

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం



2లో

**ఓటరు జాబితాతో పాటు, దేశంలోనూ స్థానం లేకుండా చేస్తాం**

**కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా హెచ్చరిక**

నక్సలిజం నుంచి దేశం విముక్తి పొందుతున్నట్లే.. చొరబాటుదారులను ఏరివేయడం కూడా సాధ్యమేనని కేంద్ర మంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. అక్రమ వలసదారులను కేవలం ఓటర్ల జాబితా నుంచే కాకుండా.. దేశం నుంచే తొలగిస్తామన్నారు. రాబోయే ఐదేళ్లలో ఈ పనిని పూర్తి చేస్తామని చెప్పారు. అస్సాంలోని కామ్‌రూప్‌లో పోలీస్

# రెరా అధికారి ప్రైవేటు దందా!

ఇటీవల సుప్రీంకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. అయినా కొందరు అధికారుల్లో మార్పు రావటం లేదు. రాష్ట్రంలో రెరా పరిధిలో ప్రస్తుతం 10,551 ప్రాజెక్టులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఉన్నాయి. 4,853 మంది రిజిస్టర్ ఏజెంట్లు ఉన్నారు. రియల్ ఎస్టేట్ మోసాలపై వచ్చిన ఫిర్యాదులు 2,674 ఉన్నాయి.

**ప్రైవేటు సెటిల్‌మెంట్లకే మొగ్గు** రెరాలోని ఓ వ్యక్తి గతంలో ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే ఓ శాఖలో పని చేశారు. పదవీ విరమణ అనంతరం ఆయన్ను అథారిటీలో సభ్యుడిగా నియమించారు. ఆయన పనితీరుపై ఫిర్యాదుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మోసం చేసిన వారిపై ఫిర్యాదు చేయాలని వెళితే.. ఫిర్యాదు రిజిస్టర్ చేయకుండా మోసాలకు పాల్పడిన వారితో కార్యాలయం బయటే ప్రైవేటు సెటిల్‌మెంట్లు చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. సెటిల్‌మెంట్ కోసం ప్రాజెక్టు స్థాయిని బట్టి ఆయన తక్కువలో తక్కువ రూ.కోటి డిమాండ్ చేస్తారని బిల్డర్లు చెబుతున్నారు. ఫిర్యాదు రాగానే సంబంధిత బిల్డర్‌ను హోటల్స్‌కు, ఇళ్లకు పిలిపించి సెటిల్‌మెంట్‌కు ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నారు. చట్టపరంగా వేసే శిక్ష కంటే సెటిల్‌మెంట్ కోసం ఆయన అడుగుతున్న మొత్తమే ఎక్కువగా ఉంటోందని ఓ బిల్డర్ తెలిపారు. ఇటీవల మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో ఓ బిల్డర్‌పై చీటర్ అనే ముద్ర వేసి.. ఆయన్ను సెటిల్‌మెంట్ కోసం బెదిరించడం చర్చనీయాంశమైంది. సెటిల్‌మెంట్ కోసం ఒత్తిడి చేయడం, సుమోటో కేసు నమోదు చేయిస్తానని బెదిరించడం, మధ్యవర్తుల ద్వారా పంచాయితీ చేయడం వంటివి ఆయన కనుసన్నల్లోనే జరుగుతున్నాయని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో రెరాలో పని చేసిన ఓ కీలక అధికారిపై ఏసీబీ అప్పట్లో దాడులు చేసింది. ఆయన వద్ద రూ.కోట్ల అక్రమాస్తులు బయటపడటంతో సంస్థ ప్రతిష్ట దెబ్బతింది. అదే కార్యాలయంలో ఉన్న మరో వ్యక్తి బిల్డర్ల ప్లానింగ్, డిజైన్లలోని లోపాలను తనకు అనుకూలంగా మార్చుకుని వసూళ్లకు పాల్పడుతున్నారని బిల్డర్లు ఆరోపిస్తున్నారు.

**'రియల్' సంస్థలకు రెరా షోకాజ్ నోటీసులు**

రెరా రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా ప్రకటనలు ఇచ్చినందుకు చర్యలు రెరా రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా చట్ట విరుద్ధమైన ప్రకటనలు జారీచేసిన పలు రియల్ ఎస్టేట్ సంస్థలకు 'తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ'(రెరా) శనివారం షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఇళ్లు, ప్లాట్లు, యూనిట్ల అమ్మకాల సందర్భంలో కొనుగోలుదారులను ఆకర్శించేందుకు జారీచేసే ప్రకటనలపై రెరా రిజిస్ట్రేషన్ నెంబరు లేకుండా మోసం చేయొద్దని ప్రమోటర్లు, డెవలపర్లు, బిల్డర్లు, ఏజెంట్లు, ప్రచార మాధ్యమాలను హెచ్చరించింది. రెరా రిజిస్ట్రేషన్ నెంబరును పొందుపర్చకుండా ప్రకటనలు జారీచేసిన గోద్రెజ్ ప్రాపర్టీస్, నవనామి ఎలివేట్ ప్రాజెక్టు, వర్టెక్స్ విరాట్ ప్రాజెక్టు, స్వర్గసీమ అమేయ ప్రాజెక్టు, తిరుమల హిల్స్ వంటివాటికి షోకాజ్ నోటీసులు జారీ చేసినట్లు వెల్లడించింది. మరికొన్ని సంస్థలు రెరా రిజిస్ట్రేషన్ నెంబరును పొందుపర్చినప్పటికీ... వాటి ప్రకటనలు రెరా నిబంధనలకు విరుద్ధంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపింది.

స్వర్గసీమ కన్‌స్ట్రక్షన్‌కు చెందిన అమేయ ప్రాజెక్టు ప్రకటనలో అక్షరాల సైజు, ప్రాజెక్టు పూర్తి పేరు, లేఔట్ రిజిస్ట్రేషన్‌లో లోపాలున్నాయని, దీనిని పూర్తి రెసిడెన్షియల్ ప్రాజెక్టుగా చూపిస్తూ కొనుగోలుదారులను తప్పుదోవ పట్టించిందని, అందుకే షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు పేర్కొంది.

## దేశం నుంచి చొరబాటుదార్లను తరిమేస్తాం

10వ బెటాలియన్ కొత్త క్యాంపస్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఓ సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. చొరబాటుదారుల ఆక్రమణల నుంచి విడిపించిన స్థలంలోనే ఈ కొత్త క్యాంపస్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. చొరబాటుదారులను వారు ఆక్రమించిన స్థలాల నుంచి తరిమికొట్టినంత మాత్రాన సమస్య తీరిపోదు. వారు మరోచోట స్థిరపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో వారిని మొత్తంగా దేశం నుంచే బయటకు పంపించాలి. అక్రమ వలసదారులను బహిష్కరిస్తామని గతంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. కానీ.. కాంగ్రెస్ ఆ పని చేయబోదు. ఎందుకంటే వారే ఆ పార్టీకి ఓటు బ్యాంకు' అని అమిత్ షా ఆరోపించారు. చొరబాటుదారులను రక్షించాలనే హస్తం పార్టీ విధానాలు.. అస్సాంకు ముప్పుగా మారాయని విమర్శించారు. ఒకవేళ వారిపై చర్యలు తీసుకునే విషయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉంటే.. పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఆ విషయాన్ని పొందుపర్చాలని సవాల్ విసిరారు. రానున్న ఐదేళ్లలో ఈశాన్య భారతంలో అస్సాం పారిశ్రామిక కేంద్రంగా మారుతుందని అమిత్ షా చెప్పారు. అనంతరం గువాహటిలో నిర్వహించిన సీఆర్పీఎఫ్ డే పరేడ్‌లో పాల్గొన్నారు. శౌర్యపరాక్రమాలు, దేశభక్తిలో అందరికీ ఆదర్శంగా సీఆర్పీఎఫ్ నిలుస్తోందని పేర్కొన్నారు.

## ఏపీ లిక్కర్ స్కాం:

ఈ మద్యం కుంభకోణంలో వాసుదేవరెడ్డి పాత్రే అత్యంత కీలకమని సిట్ నిర్ధారించింది. లభించిన సాంకేతిక ఆధారాలు, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, విచారించిన సాక్షుల వాంగ్మూలాలన్నీ వాసుదేవరెడ్డి ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయని రిపోర్టులో పేర్కొంది. మద్యం అమ్మకాలు, కొనుగోళ్లు, ఆర్డర్లు, సరఫరా వరకు మొత్తం వ్యవహారాన్ని వాసుదేవరెడ్డి తన కనుసన్నల్లోనే నడిపారని సిట్ తెలిపింది. ాూాదీజూ కార్యకలాపాలు ఆన్‌లైన్‌లో ఉండగా, ఎలాంటి అనుమతులు లేకుండా వాటిని మ్యాన్యువల్‌గా మార్చడంలో ఆయన కీలకపాత్ర పోషించినట్లు తేలింది. ఈ కుంభకోణంలో ఒక సిండికేట్‌గా ఏర్పడి అధికారులు, సిబ్బందిని నడిపించారని, ఈ కేసులో ాూ1గా ఉన్న రాజశేఖర్ రెడ్డి, అతని అనుచరుల ద్వారా సెటిల్‌మెంట్‌లు చేశారని సిట్ తన రిపోర్టులో వివరించింది.

## దేవాలయం లాంటి సభను అపహాస్య చేసిన వైసిపి

తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లాలోని మోపిదేవి శ్రీవల్లి దేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామిని మంత్రి దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ..జగన్ సీఎంగా ఉన్నప్పుడు మద్యం పేరుతో దోచుకోవడమే కాకుండా భూములను కూడా దోచుకున్నారని కొల్లురవీంద్ర ఆరోపించారు. ఆఖరికి ప్రపంచమంతా పవిత్రంగా భావించే తిరుమల లడ్డూను కూడా కల్తీ చేశారన్నారు. తిరుమల లడ్డూలో నెయ్యి వాడకుండా నెయ్యిని సృష్టించారంటూ దుయ్యబట్టారు. కలియుగ దైవంగా భావించే వేంకటేశ్వర స్వామి పటాన్ని.. కాళ్లకు చెప్పులు వేసుకుని పట్టుకుని మరీ శాసనమండలిలో తిరిగారన్నారు. సొంత ఖర్చులతో మంత్రి లోకేశ్ క్రికెట్ మ్యాచ్ చూడడానికి వెళ్తే.. దాన్ని కూడా రాజకీయం చేశారంటూ మంత్రి మండిపడ్డారు. మంత్రి లోకేశ్ ప్రభుత్వధనాన్ని ఎక్కడా వృథా చేయలేదని మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. కాగా, సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి విచ్చేసిన మంత్రి కొల్లు రవీంద్రకు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఆపై స్వామివారి నాగులపుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు
## సుంకాలు వెంటనే అమల్లోకి..

ప్రపంచ దేశాలపై అమెరికా విధించిన సుంకాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత అధ్యక్షుడు ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వస్తాయని ప్రకటించారు. ఈ సుంకాలు వెంటనే అమల్లోకి వచ్చేలా ఒక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. అయితే ఈ సుంకాలు ఫిబ్రవరి 24 నుంచి అమల్లోకి వస్తాయని వైట్?హౌస్ వెల్లడించింది. ఇవి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయని తెలిపింది.అన్ని దేశాలపై 10 శాతం సుంకాలు విధించేందుకు ఓవల్ ఆఫీస్? నుంచి సంతకం చేయడం తనకు చాలా గౌరవంగా ఉందని ట్రూత్? పోస్ట్?లో పేర్కొన్నారు. ఇవి దాదాపు వెంటనే అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ విషయంపై అందిరికి ధన్యవాదాలు అని రాసుకొచ్చారు. చట్టపరమైన మరో అధికారాన్ని అమలు చేసే వరకు ఈ కొత్త సుంకం అమల్లో ఉంటుందని వైట్? హౌస్ అధికారి ఒకరు పేర్కొన్నారు. వాణిజ్య భాగస్వాములు అమెరికాతో కుదుర్చుకున్న ఒప్పందాలు ప్రకారం టారిఫ్?లు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. భారత్ 10 శాతం టారిఫ్ చెల్లించాలా? అలాగే ఇది గతంలో ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకానమీక్ పవర్ యాక్ట్(ఐఈఈపీఏ) కింద విధించిన టారిఫ్?లను భర్తీ చేస్తారా అని ప్రశ్నకు వైట్?హౌస్ అధికారి ఈ మేరకు స్పందించారు. ఈ 10 శాతం గ్లోబల్ టారిఫ్? అనేది అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేపట్టిన రక్షణాత్మక వాణిజ్య విధానంలో భాగమని పేర్కొన్నారు. చెల్లింపుల సమతుల్యత లోటును తగ్గించడం, అన్యాయ వాణిజ్య విధానాలను పరిష్కరించే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మరోవైపు రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్న చమురు కొనుగోళ్లను భారత్ తన అభ్యర్థన మేరకు గణనీయంగా తగ్గించిందని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్?తో తనకు అద్భుతమైన సంబంధం ఉందని తెలిపారు. వైట్?హౌస్?లో అమెరికా సుప్రీంకోర్టు తను విధించిన టారిఫ్‌లను రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక భారత్?తో ట్రేడ్? డీల్ కొనసాగుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. పరస్పర టారిఫ్‌లను 18 శాతానికి తగ్గించిన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు కొత్త చట్టపరమైన మార్గాల ద్వారా కొనసాగుతాయని సంకేతాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా, సుంకాలతో భారత్?- పాక్? యుద్ధాన్ని పరిష్కరించినట్లు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. 'నేను పరిష్కరించిన 8 యుద్ధాల్లో 5 యుద్ధాలను టారిఫ్‌ల ద్వారా ముగించాను. మీకు నచ్చినా, నచ్చకపోయినా నేను 8 యుద్ధాలను ముగించాను. అందులో భారత్-పాకిస్థాన్ వంటి అణు యుద్ధానికి దారితీసే పెద్ద వివాదాలు కూడా ఉన్నాయి. గురువారం జరిగిన పీస్ బోర్డ్ సమావేశంలో పాకిస్థాన్ ప్రధానమంత్రి మాట్లాడుతూ, అధ్యక్షుడు ట్రంప్ జోక్యం వల్ల 3.5 కోట్ల ప్రాణాలు కాపాడారని అన్నారు. వారు చాలా ప్రమాదకర చర్యలకు సిద్ధమవుతున్నారు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.భారత్?-పాక్ ఘర్షణ సమయంలో 10 యుద్ధవిమానాలు కూల్చివేసినట్లు ట్రంప్ తెలిపారు.

## చెరుకూరు గ్రామంలో శ్రీ ఘడి కామరాజు స్వామివారి మహోత్సవాలు.





**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21 (నంది పత్రిక)** ములుగు జిల్లా వాజేడు మండలం చెరుకూరు గ్రామంలో ఈనెల 18, 19, 20, 21 తేదీలలో నాలుగు రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో, పూజా కార్యక్రమాలు, గిరిజన సంప్రదాయ బద్ధంగా, ఆధ్యాత్మిక వైభవంతో ఘనంగా నిర్వహించారు.పాయం, అట్టం, మడప వంశస్తులు మరియు వాజేడు, వెంకటాపురం మండలాల కుటుంబాల ఆధ్వర్యంలో జరిగిన ఈ మహోత్సవం గ్రామ చరిత్రలో ఒక సువర్ణ అధ్యాయంగా నిలిచింది. సుమారు 55 సంవత్సరాల క్రితం గ్రామానికి విచ్చేసిన స్వామివారు మళ్లీ గ్రామంలోకి రావడం గ్రామ ప్రజలకు అపూర్వమైన అదృష్టంగా భావించబడింది. ఇన్ని దశాబ్దాల తర్వాత స్వామివారి దర్శనం లభించడం ప్రతి కుటుంబానికీ హర్షం, స్వామి వారి ఆశీర్వాదం, భక్తి కలయికగా మారింది. గ్రామమంతా పండుగ వాతావరణంలో మునిగిపోయి,ంది. వ్యవసాయ పాడిపంటల చెరుకూరు గ్రామం జాతీయ రహదారికి ఇరువైపులా విస్తరించి ఉన్నది. నాలుగు రోజులు నాలుగు రోజుల పాటు జరిగిన స్వామి వారి పూజా కార్యక్రమాలతో, స్వామి వారి భక్తిరస వాతావరణం నెలకొన్నది. ప్రతి ఇంటిలో తమ ఇలవేల్పు చల్లంగా చూడాలని పాడిపంటలు సక్రమంగా పండాలని అష్ట ఐశ్వర్యాలు ఆయురారోగ్యాలు కలిగించాలని, అందరు బాగుండాలి అందులో మనం అందరం ఉండాలి అని స్వామి వారికి పూజలు నిర్వహించి వేడు కున్నారు. ధిపాలంకరణ, పూల తోరణాలు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సాహభరితంగా వేడుకలు ఘనంగా జరిగాయి.

**మొదటి రోజు కార్యక్రమాలు** మహోత్సవం, తొలి రోజు స్వామివారి ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మంగళ వాయిద్యాలు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారిని ఆలయంలో ప్రతిష్టించారు. గ్రామ పెద్దలు, కుటుంబ ప్రతినిధులు సంప్రదాయ పద్ధతిలో పూజలు నిర్వహించి, భక్తి రస కానుకలు సమర్పించారు.

రెండవ, మూడవ రోజు, న ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, హారతులు, మొక్కుల కార్యక్రమాలు భక్తుల సమక్షంలో శాస్త్రోక్తంగానిర్వహించబడ్డాయి. మహిళలుదీపారాధనలు నిర్వహించి, యువత సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రివేళ భక్తి గీతాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ డంతో గ్రామమంతా ఆధ్యాత్మిక ఆనందంతో కళకళలాడింది.నాలుగవ రోజు మహాపూర్ణాహుతి,చివరి రోజుమహాపూర్ణాహుతి, సమిష్టి హారతి, తీర్థప్రసాద వితరణతో మహోత్సవం ముగిసింది. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులకు కూడా అన్న ప్రసాదశీ పంపిణీ చేశారు. వేలాది మంది భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు.భక్తులు తమ కోరికలు నెరవేరాలని మొక్కులు పెట్టుకొని, నెరవేరిన మొక్కులను తీర్చుకొని, స్వామివారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనేక కుటుంబాలు స్వామివారికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు.. ఉత్సవ పూజ నిర్వహణ కమిటీ ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించడంతో కమిటీ సభ్యులు పాయం వేణుగోపాల్, పాయం ఆంజనేయులు, అట్టం శ్రీనివాస్, అట్టం శివకృష్ణ, మడప మధు, పాయం సత్యనారాయణ, పాయం జానకిరావు ల విశేష కృషి చేశారు. ప్రతి చిన్న అంశాన్ని శ్రద్ధగా పర్యవేక్షిస్తూ కార్యక్రమాలు కు ఎటువంటి ఆటంకాలు లేకుండా జరిగేలా సమన్వయం చేశారు. గ్రామ యువత, మహిళా సంఘాలు, పెద్దలు అందరూ కలిసి ఐకమత్యంతో సేవలు అందించారు. ఈ నాలుగు రోజుల మహోత్సవం భక్తి, సంప్రదాయం, కుటుంబ బాంధవ్యాలు, గ్రామ ఐకమత్యానికి ప్రతీకగా నిలిచింది.శ్రీ ఘడి కామరాజు స్వామివారి కృపా కటాక్షాలు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు కలగాలని నిర్వహణ కమిటీ హృదయపూర్వకంగా ఆకాంక్షించింది.



## పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నాం

పసరిసరాల పరిశుభ్రతతోనే మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. పరిశుభ్రత కోసం మనమంతా కంకణబద్ధులం కావాలన్నారు. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాన్ని 2025 జనవరిలో ప్రారంభించాను. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారాయణ ఆధ్వర్యంలో కార్యక్రమాలు సాగుతున్నాయి. పచ్చదనం- పరిశుభ్రత, నీరు-మీరుతో ప్రజల వద్దకు వస్తున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటాం. నేను సీఎంగా వచ్చేనాటికి 108 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయింది. దానిని క్రమంగా తొలగిస్తున్నాం. వర్షాలు పడినప్పుడు భూగర్భ జలాలు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. కలుషిత నీళ్లు తాగితే డయేరియా వంటి అనేక సమస్యలు వస్తాయి. ప్రజలకు స్వచ్ఛమైన నీరు ఇవ్వాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టాం అని వివరించారు. ప్రతి నెల మూడో శనివారం ఎక్కడ ఉన్నా కార్యక్రమానికి హాజరువుతున్నా. మున్సిపాలిటీల్లో ఇంటింటికి వెళ్లి చెత్తను వంద శాతం సేకరిస్తున్నారు. మార్చి 31 నాటికి గ్రామీణ ప్రాంతాల్లోనూ చెత్త సేకరించే బాధ్యత ప్రభుత్వానిది. రాబోయే రోజుల్లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అనేక మార్పులు తీసుకొస్తుంది. ఇప్పటికే 'సూపర్ సిక్స్' హిట్ అయ్యింది. 'పేదల సేవలో' కార్యక్రమం కింద మొదటి తేదీనే ఇంటింటికి వస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద డబ్బులు ఇస్తున్నాం. ప్రతి ఎకరాకు నీళ్లిస్తున్నాం అన్నారు. గిట్టుబాటు వచ్చే పంటలు వేయిస్తున్నాం. రైతులకు టెక్నాలజీ అలవాటు చేస్తున్నాం. అగ్రికల్చర్ నిపుణులను అందుబాటులో ఉంచుతున్నాం. రైతాంగం టెక్నాలజీని అందిపుచ్చుకుంటోంది. మైక్రో ఇరిగేషన్, బిందుసేద్యం తదితర కార్యక్రమాలను నేనే ప్రారంభించానని వివరించారు. వారసత్వంగా వచ్చే పంటలే పండిస్తే ఆదాయం లేకుండా ఇబ్బందులు వస్తున్నాయి. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేస్తున్నాం. ప్రతి ఒక్కరికీ అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో రూ.5కే భోజనం పెడుతున్నాం. మెరుగైన జీవన ప్రమాణాల కోసం పీ4 కార్యక్రమం తీసుకొచ్చాం. ఆదాయం పెంచే మార్గాలను నేర్పించి వారిని ఆదుకుంటున్నాం అని అన్నారు. కొత్త విషయాలు నేర్చుకునేందుకు ముందుంటా. ఆదాయానికి చిరునామాగా మన రాష్ట్రం ఉండాలి. దేశానికి, రాష్ట్రానికి ఎవరు మంచి చేస్తున్నారనేది ప్రజలు గమనించాలి. దిల్లీలో జరిగిన ఏఐ సమిట్‌కు కాంగ్రెస్ వాళ్లు ఆటంకం కలిగించారు. నిన్న దిల్లీలో కాంగ్రెస్ కార్యకర్తల వైఖరి చూసి చాలా బాధపడ్డా. దేశానికి ఎంతో మేలు చేసే కార్యక్రమాలకు అండగా నిలవాలని చంద్రబాబు అన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పును ఖాతరు చేయని ట్రంప్...

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ వాణిజ్యంపై మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా దిగుమతులపై టారిఫ్‌ను 10 శాతం నుంచి 15 శాతానికి పెంచుతున్నట్లు శనివారం ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ పెంపు తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు. శనివారం తన ట్రూత్ సోషల్ ఖాతాలో ట్రంప్ ఈ వివరాలను పోస్ట్ చేశారు. “దశాబ్దాలుగా ఎన్నో దేశాలు అమెరికాను మోసం చేస్తున్నాయి. వాటిపై ఎవరూ ప్రతీకారం తీర్చుకోలేదు. నేను వచ్చిన తర్వాతే పరిస్థితి మారింది“ అని ఆయన పేర్కొన్నారు. టారిఫ్‌లపై శుక్రవారం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును “అసంబద్ధమైనది, అమెరికాకు వ్యతిరేకమైనది“ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ తీర్పు తర్వాత ఎంతో ఆలోచించి కొత్త టారిఫ్‌లను ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈసారి న్యాయపరమైన చిక్కులు రాకుండా సుంకాలు పెంచామని పేర్కొన్నారు. “సుప్రీంకోర్టు తీర్పును సమీక్షించిన అనంతరం, 10 శాతం ప్రపంచవ్యాప్త టారిఫ్‌ను 15 శాతానికి పెంచుతున్నాను. ఇది పూర్తిగా చట్టబద్ధమైనది“ అని ట్రంప్ తన పోస్ట్‌లో వివరించారు. రాబోయే నెలల్లో మరిన్ని సుంకాలను విధిస్తామని, ఇది తన 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' (మీూ+ూ) ఎజెండాలో భాగమని ఆయన స్పష్టం చేశారు. ట్రంప్ టారిఫ్ విధానాలకు సుప్రీంకోర్టు తీర్పు ఎదురుదెబ్బగా భావిస్తున్న తరుణంలో, ఆయన ప్రత్యామ్నాయ చట్టపరమైన మార్గాల ద్వారా తన విధానాలను ముందుకు తీసుకెళ్తున్నారు. అయితే, ఈ నిర్ణయం ప్రపంచ వాణిజ్యం, వస్తువుల ధరలు, ఇతర దేశాలతో అమెరికా సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందో వేచి చూడాలి.

## వైసీపీ నీచ రాజకీయం

కలియుగ దైవం శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల శాసన మండలిలో వైసీపీ ఎమ్మెల్సీలు మహాపచారానికి పాల్పడ్డారని కూటమి మంత్రులు శనివారం ఆరోపించారు. చెప్పులు, బూట్లు వేసుకొని శ్రీవారి ఫొటోలను ప్లకార్డుల్లా ప్రదర్శిస్తూ మహాపచారానికి పాల్పడ్డారని మండిపడ్డారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో మంత్రి కందుల దుర్గేశ్ మీడియాతో మాట్లాడుతూ, మాజీ సీఎం జగన్ డైరెక్షన్‌లోనే వైసీపీ నీచ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. వైసీపీ విధ్వంసకర విధానాలకు వ్యతిరేకంగా వారం రోజుల పాటు ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. శాసనమండలిలో శ్రీవారికి ఘోర అపచారం జరగడం యాదృచ్ఛికం కాదని, అది ఒక ప్రణాళిక ప్రకారం మతవిశ్వాసాలు, హిందూ ఆచారాలు, సంప్రదాయాలపై జరిగిన దాడి అని పేర్కొన్నారు. దేవుడి ఫొటోలు విసిరేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని, సాక్ష్యాలు ఉన్నప్పటికీ వైసీపీ నేత బొత్స సత్యనారాయణ బుకాయిస్తున్నారని మండిపడ్డారు. జగన్ ఓ ప్రణాళిక ప్రకారమే కుట్రపూరితంగా, ద్వేషపూరితంగా వ్యవహరించారని దుయ్యపట్టారు. కాగా, అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, దేశంలోని ఏ రాష్ట్ర అసెంబ్లీలోనూ భగవంతుడి ఫొటోలతో ఎవరూ ఇంత అవమానకరంగా ప్రవర్తించలేదని, వైసీపీ వాళ్లకు దేవుడంటే భయం, భక్తి లేవని, హిందుత్వాన్ని కించపరచడమే వారి నైజమని ధ్వజమెత్తారు. హిందువుల మనోభావాలతో మాజీ సీఎం జగన్ చెలగాటం ఆడుతున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ఏలూరులో ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌పై ఉన్న కేసుల్లోని సాక్షులు ఎలా చనిపోతున్నారో అర్థం కావడంలేదన్నారు. పరకామణి కేసులో సాక్షిగా ఉన్న అధికారి ఎలా చనిపోయాడని ప్రశ్నించారు. తిరుమల శ్రీవారిపై జగన్‌కు నమ్మకం లేదని, ఏనాడూ డిక్లరేషన్ కూడా ఇవ్వలేదని మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నంలో ఆరోపించారు. క్రికెట్ మ్యాచ్ చూడటానికి సొంత డబ్బుతో కొలంబో వెళ్లిన మంత్రి లోకేశ్‌ను వైసీపీ నాయకులు విమర్శించడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. తాడేపల్లి నుంచి తెనాలి వెళ్లడానికి కూడా హెలికాప్టర్ వాడిన జగన్ ఇప్పుడు నీతులు చెప్పడం ఎంతవరకు సబబని కొల్లు ప్రశ్నించారు. వేంకటేశ్వరస్వామి విషయంలో వైసీపీ నాయకుల తీరు దారుణంగా ఉందని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని సంకల్‌బాగ్ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కర్నూలు అర్బన్ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మతో కలిసి ఆలయంలో సంప్రోక్షణ చేపట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తిరుమల లడ్డూ వ్యవహారంలో చేసిన తప్పును జగన్ ఒప్పుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు. వైసీపీ అధ్యక్షుడిగా జగన్‌ను మార్చి ఇం కొకరిని ఎన్నుకోవాలని, అప్పుడైనా ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగేందుకు అవకాశం ఉంటుందేమోనని అభిప్రాయపడ్డారు. 2039 వరకు కూట మి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని సీనియర్ ఐఏఎస్‌లు తనతో చెప్పారని, కూటమి పాలన ఎంత బాగుందో దీన్నిబట్టి తెలుస్తోందని మంత్రి భరత్ పేర్కొన్నారు. వైసీపీ అధినేత జగన్‌కు గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ దేవుడంటే భయం, భక్తి లేవని, అందుకే రాజకీయ లబ్ధి కోసం ఆ దేవుడిని కూడా చట్ట సభలకు తీసుకువచ్చి సంప్రదాయాలను మంటగలుపుతున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ తెనాలిలో మండిపడ్డారు. లడ్డూ ప్రసాదాన్ని కల్తీ చేసి ఘోరమైన తప్పు చేసింది కాక హిందూ మత ఆచారాలను మంటగలిపేలా వ్యవహరించడం జగన్‌లోని రాక్షసత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. కాగా, మండలిలో శ్రీవారి చిత్రపటాన్ని కింద పడేసినట్లు నిరూపిస్తే తాము రాజీనామా చేస్తామని వైసీపీ ఎమ్మెల్సీ మధుసూదన్ రావు సవాల్ విసిరారని టీటీడీ బోర్డు సభ్యుడు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. మండలిలో దేవదేవుడి చిత్రపటాన్ని కింద పడేసి వెళ్లిపోతున్న ఫొటోలను ఎమ్మెల్యే ప్రదర్శించారు. వైసీపీ వారు చేసిన సవాల్‌ను స్వీకరించి, దమ్ముంటే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## అమెరికాతో ఒప్పందం రైతాంగానికి నష్టం

మన దేశంలో కూడా అన్నదాతలు మొక్కజొన్న, జొన్న, సోయాబీన్, పత్తి పంటలని ఎక్కువగా పండిస్తూ జీవనం సాగిస్తున్నారని వివరించారు. అమెరికా దేశం నుంచి ఈ పంటలను దిగుమతి చేసుకోవడం వల్ల తెలంగాణలో ఉన్న రైతులంతా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో రైతులకు సంబంధించిన ఓ కార్యక్రమానికి హరీశ్‌రావు ఇవాళ (శనివారం) హాజరయ్యారు. వివిధ స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకొని వ్యవసాయం చేస్తే మంచి లాభాలు పొందే అవకాశం ఉందని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వస్తున్న యాంత్రిక పరికరాలను ఉపయోగించుకోవాలని దిశానిర్దేశర చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ సర్కార్ రైతు భరోసా రావడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. కేవలం 12 గంటల పాటే విద్యుత్ సరఫరా ఇస్తున్నారని, ఎరువులు సకాలంలో అందడం లేదని చెప్పుకొచ్చారు. అన్నదాతల సమస్యలను త్వరలో జరిగే రాష్ట్ర బ్జడెట్ సమావేశాల్లో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేసే రైతులకు వ్యవసాయ పనిముట్లు, డ్రోన్లు, ట్రాక్టర్లు సబ్సిడీకి ఇచ్చే విధంగా బ్జడెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగుల కోసం మెగా ఆరోగ్య శిబిరం





## ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహణ

**సికింద్రాబాద్, నంది పత్రిక......** సౌత్ సెంట్రల్ రైల్వే ఉద్యోగుల సంఘం ఇంజనీరింగ్ కన్స్ట్రక్షన్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని రైల్ నిర్మాణ నిలయంలో మెగా మల్టీ–స్పెషాలిటీ ఆరోగ్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. సంఘ కార్యదర్శి ఏ. సంపత్ కుమార్ నాయకత్వంలో ఈ శిబిరాన్ని ఆస్టర్ ప్రైమ్ ఆసుపత్రి వైద్య బృందం నిర్వహించింది.పూర్తి రోజు కొనసాగిన ఈ శిబిరంలో 220 మంది రైల్వే ఉద్యోగులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. ఉద్యోగుల్లో ముందస్తు ఆరోగ్య సంరక్షణపై ఉన్న అవగాహనకు ఇది నిదర్శనమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి జీఎస్/ఎన్ఎఫ్ఐఆర్ & ఎస్సిఆర్ఈ సంఘం నాయకులు డా. ఎం. రాఘవయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సౌత్ సెంట్రల్ రైల్వే సీఏఓ/సి/ఎస్సి ఎం. రణధీర్ రెడ్డి గౌరవ అతిథిగా పాల్గొన్నారు. ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ (ఏపీ & తెలంగాణ) ప్రాంతీయ క్లస్టర్ సీఈఓ డా. హరి కుమార్ రెడ్డి, జేజీఎస్ భరణి భాను ప్రసాద్, ఏజీఎస్‌లు ఎం. రుద్రా రెడ్డి, షేక్ రౌఫ్, సత్యవాణి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శిబిరంలో బాడీ మాస్ ఇండెక్స్ , రక్తపోటు , ర్యాండమ్ బ్లడ్ షుగర్ , ఈసీజీ, 2డి ఎకో, బోన్ మినరల్ డెన్సిటీ , పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ హ్యాండ్ డాప్లర్ స్టడీ, కంటి పరీక్షలు, మౌత్ క్యాన్సర్ స్క్రీనింగ్ వంటి విస్తృత పరీక్షలు నిర్వహించారు.అదనంగా గైనకాలజీ విభాగం డా. సిరీష, ఆర్థోపెడిక్స్ నిపుణులు డా. శ్రీధర్ రెడ్డి, వాస్క్యులర్ సర్జన్ డా. ప్రణయ్, వైద్య సలహాలు అందించారు.

ఈ సందర్భంగా డా. హరి కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగుల ఆరోగ్యం మెరుగుపడితేనే సంస్థ అభివృద్ధి సాధ్యమవుతుంది. ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి సమయానుకూల చికిత్స అందించడం మా లక్ష్యం" అని తెలిపారు.ఉద్యోగుల సంఘ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఉద్యోగులు నిరంతరం ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. శిబిరం విజయవంతంగా ముగిసిందని నిర్వాహకులు తెలిపారు.

# అధిక శబ్దాలు చేసే బైక్ సైలెన్సర్లను , ఆటో హారన్ లను

## రోడ్ రోలర్‌తో ధ్వంసం చేయించిన : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





### 100 బైక్ సైలెన్సర్సులు , 500 ఆటో హారన్ లు ధ్వంసం.

### స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సైలెన్సర్ల ను, ఆటో హారన్ లను సీజ్ చేసిన కర్నూలు ట్రాఫిక్ పోలీసులు.

**కర్నూలు నంది పత్రిక......** శనివారం కర్నూలు పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం కొండారెడ్డి బురుజు దగ్గర అధిక శబ్దం కలిగించే 100 సైలెన్సర్స్ లను, 500 ఆటో హారన్ లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. ఈ కార్యక్రమాన్ని కర్నూలు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియా తో మాట్లాడారు. కర్నూలు నగరంలో కొంతమంది యువకులు వారి యొక్క ద్విచక్ర వాహనాలకు అధిక శబ్ధం వచ్చే సైలెన్సర్స్ ను మాడిఫైడ్ చేసి అమర్చుకుని, అధిక శబ్దం వచ్చే విధంగా డ్రైవ్ చేయడం తో వారి పై ఒక నెల రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. 100 బైక్ సైలెన్సర్స్ లను , 500 ఆటోల హారన్ లను సీజ్ చేయడం జరిగిందన్నారు .రోడ్ రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందన్నారు. రాత్రి వేళల్లో అధిక శబ్దం వచ్చే విధంగా సౌండ్ పోల్యూషన్ చేస్తున్నారని ప్రజల నుండి ఫిర్యాదులు రావడం జరిగిందన్నారు. అటువంటి బైక్ లు, ఆటోల పై కర్నూలు సబ్ డివిజన్ పోలీసులు, కర్నూలు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి గుర్తించడం జరిగిందన్నారు. ప్రజలకు , యువతకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన చేస్తున్నామన్నారు. ఎవరైనా మోడిఫై చేసిన సైలెన్సర్లను ద్విచక్రవాహనాలకు, ఆటోలకు హారన్ లు అమర్చినట్లయితే జరిమానాలతో పాటు ఆ వాహానాలను సీజ్ చేస్తామన్నారు. చట్టం ప్రకారం శబ్ద కాలుష్యం చేస్తూ అధిక శబ్దం చేసే బైక్ సైలెన్సర్లను ను , ఆటో హారన్ల ను అమర్చుకోకూడదన్నారు.అధిక శబ్దం వలన ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా, వృద్ధులు, చిన్నారులు, రోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయన్నారు. మోటార్ వెహికల్స్ చట్టం ప్రకారం అనుమతి లేని మార్పులు చేసిన వాహానాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు వ్యక్తిగత భద్రత పాటించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కర్నూలు పట్టణంలో సామాజిక బాధ్యత కలిగిన పబ్లిక్ , ప్రవేట్ సంస్థల వారు ట్రాఫిక్ పోలీసులకు సహాకారం అందిస్తున్నారన్నారు. కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి నిధుల క్రింద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు దాతలు సహకారశీ అందిస్తున్నారన్నారు.డిజిటల్ ఎల్ ఈ డి డిస్ ప్లే బోర్డు ను , 66 సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్ ను, 4 అధునాతన మూవబుల్ బారికేడ్స్ ను కర్నూలు ట్రాఫిక్ పోలీసులకు దాతలు అందజేశారన్నారు. అనంతరం దాతలైన కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం , గోల్డ్ షాప్ ప్రభాకర్ , డి ఈ ఫణీ కుమార్ లకు కర్నూలు ఎస్పీ జ్ఞాపికలు అందజేశారు.ముఖ్యమైన రద్దీ ప్రాంతాలలో రాత్రి వేళల్లో రోడ్డు బాగా కనిపించే విధంగా సోలార్ రెడ్ బ్లింకింగ్ స్టడ్స్ ను త్వరలో ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్, స్పెషల్ బ్రాంచ్ సిఐ మధుసుధన్ రావు, కర్నూలు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ , ఆర్ ఐ లు, ఆర్ఎస్ఐలు, కర్నూలు ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.





# చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహిస్తే కటిన చర్యలు

### అహోబిలంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 284 మద్యంసీసాలు స్వాధీనం, 8 మందిపైచర్యలు డీఎస్పీ కె. ప్రమోద్

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21, నంది పత్రిక** ప్రవిత్ర పుణ్యక్షేత్రమైన అహోబిలంలో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. శనివారం తెల్లవారు జామున అహోబిలంలో ఆళ్లగడ్డ సబ్ డివిజన్ లోని 50 మంది అధికారులు, సిబ్బందితో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 8 మంది వ్యక్తుల నుండి 284 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ముఖ్య ప్రదేశాలలో వాహనాల తనిఖీలు నిర్వహించి, రౌడీ షీటర్లు, నేరచరిత్ర గలవారు, అనుమానితుల ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ మాట్లాడుతూ అహోబిలంలో అక్రమమద్యం విక్రయాలు, నాటుసారా అమ్మకాలు, రౌడీయిజంవంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను సహించబోమనీ అన్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో ఆళ్లగడ్డ రూరల్ సి ఐ బి.వి. రమణ, ఆళ్లగడ్డ రూరల్ ఎస్ ఐ వరప్రసాద్, ఉయ్యాలవాడ ఎస్ ఐ రామిరెడ్డి, చాగలమరి ఎస్ ఐ రాజారెడ్డి, ఆళ్లగడ్డ పట్టణ ఎస్ ఐ పీరయ్య, రుద్రవరం ఎస్ ఐ జయప్ప, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇంటర్ పరీక్షలకు బేతంచెర్ల మోడల్ స్కూల్ సర్వం సన్నద్ధం.



**బేతంచెర్ల ఫిబ్రవరి 21 ( నంది పత్రిక).** బేతంచెర్ల మండలం గొరుమానుకొండ గ్రామ పరిధిలో గల ఏపి.మోడల్ స్కూల్ లో ఫిబ్రవరి 23వ తేదీ సోమవారం నుండి జరగబోవు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పరీక్షా కేంద్రం యొక్క చీఫ్ సూపరిండెంట్ & మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ టి.మరియా దాస్ శనివారం తెలియజేశారు. ఈ సెంటర్లో పరీక్ష రాసే విద్యార్థులు పరీక్షా కేంద్రానికి సరైన సమయానికి హాజరు కావలయునని, ఆర్టీసీ సహకారంతో బస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులందరూ తమ తమ హాల్ టికెట్లతో ఉదయం 8 గంటల 30 నిమిషాలకు పరీక్ష కేంద్రానికి హాజరు కావలయునని, పరీక్షలు మొత్తం సీసీ కెమెరా పర్యవేక్షణలో నిర్వహిస్తారని తెలియజేశారు.

# స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**బేతంచెర్ల ఫిబ్రవరి 21 ( నందిపత్రిక).** ఆంధ్ర ప్రదేశ్ కూటమి ప్రభుత్వం నిర్వహిస్తున్నటు వంటి ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, బేతంచెర్లనగర పంచాయితీ కమషనర్ డి. హరిప్రసాద్ ఆధ్వర్యంలో, నగర పంచాయతీ కార్యాలయం నుండి స్టేట్ బ్యాక్ మీదుగా కొత్త బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి, అక్కడ మానవహరంను ఏర్పాటు చేసుకొని, పర్యావరణం గురించి బేతంచెర్ల మండల విద్యాధికారి సోమశేఖర్, డిప్యూటి తహసీల్దార్ మారుతీ లు విపులంగా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారి చేత ప్రతిజ్ఞ చేయడమైనది.బ్యాంక్ అధికారులు, నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది , మెప్మా సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, సుమేధ స్కూల్ విద్యార్థులు మరియు పొదుపు సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లు పంపిణి



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్ లో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్లో టీబీ పేషెంట్లకు న్యూట్రిషనల్ కిట్లను పంపిణీ చేసినట్లు డాక్టర్ నెరవాటి అరుణకుమారి డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ నీ క్షయ మిత్ర టిబి పేషెంట్లకు ఉచితంగా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా టీబీ పేషెంట్లకు పౌష్టిక ఆహారాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు.శనివారం నంద్యాల పట్టణంలోని నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నందు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



# మళ్లీ పెరుగుతున్న బంగారం ధరలు!

దేశంలో బంగారం ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. ఈ వారం మధ్యలో కాస్త తగ్గుముఖం పట్టిన పసిడి, శనివారం ఉదయం మరోసారి పెరిగింది. దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరల్లో స్వల్ప పెరుగుదల నమోదైంది. తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య నగరాలైన హైదరాబాద్, విజయవాడలో 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం (10 గ్రాములు) ధర రూ.1,57,380 వద్ద స్థిరపడింది. ఇక ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,44,260గా ఉంది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ కథనం ప్రకారం, శుక్రవారంతో పోలిస్తే 24 క్యారెట్ల బంగారంపై రూ.880, 22 క్యారెట్లపై రూ.800 మేర పెరిగింది. దేశంలోని ఇతర నగరాల్లోనూ ఇదే ధోరణి కనిపించింది. ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,57,520 ఉండగా, ముంబైలో రూ.1,57,370, చెన్నైలో రూ.1,57,300గా నమోదైంది. అంతర్జాతీయ మార్కెట్లలో చోటుచేసుకుంటున్న పరిణామాలే బంగారం ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు.

# అన్ని ఉత్తుత్తి ఫో(టోలే )జులే!





**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 21 :** అవన్నీ ఉత్తుత్తి ఫోజులేనా. కాదు కాదు ఉత్తుత్తి ఫోటోలు కూడా! కేవలం పత్రికల కోసం మాత్రమే విడుదల చేసే ఫోటోలు మాత్రమే ఇవి. కార్యక్రమంలో అధికార యంత్రాంగం భాగస్వామ్యం అయ్యింది కూడా లేదు. ప్రభుత్వం అమలు చేస్తుంది కనుకనే అధికార యంత్రాంగం తప్పనిసరిగా గ్రామాల వైపు పరుగులు తీస్తున్నారు తప్ప, చిత్తశుద్ధితో ఏమాత్రం పనిచేయడం లేదు. వచ్చాం పోయాం అనే రీతిలో మొక్కుబడిగా అధికారులు ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం అవుతున్నారు తప్ప, ప్రజలకు అవగాహన కల్పించడంలో మాత్రం విఫలమవుతున్నారు. వాళ్లే వస్తారు, పొరకలు తీసుకొని ఫోటోలు దిగిపోతారు, ఇంత దానికి మేమెందుకు అంటూ సామాన్య ప్రజానీకం పెదవి విరుస్తోంది. స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా ప్రతినెల మూడవ శనివారం ప్రభుత్వం ఏదో ఒక కార్యక్రమాన్ని చేపడుతూ ఉంది. శనివారం నిర్వహించే కార్యక్రమంలో పారిశుధ్య పనులు చేపట్టాలని జిల్లా యంత్రాంగం నుండి వచ్చిన ఆదేశాల మేరకు అధికారులు గ్రామాలకు ఉదయమే చేరుకున్నారు. మండల స్థాయి అధికారులు అందరినీ ఆయా గ్రామ సచివాలయ ప్రత్యేక అధికారులుగా నియమించారు. వారి పర్యవేక్షణలోనే గ్రామాలలో పారిశుధ్య పనులు జరగాల్సి ఉంది. బండి ఆత్మకూరు మండల పరిషత్తు అభివృద్ధి అధికారి గాయత్రి పార్నపల్లి గ్రామానికి ప్రత్యేక అధికారి నంటు తానే ఉత్తర్వులు జారీ చేసుకున్నారు. పార్నపల్లి గ్రామంలో పారిశుధ్య పనులను చేపట్టేందుకు సచివాలయ సిబ్బంది కార్యదర్శి అంగన్వాడీలు పూనుకున్నారు. కానీ అప్పటికే గ్రామ సర్పంచ్ షబ్బీర్ హరిత రాయబారితో కలిసి గ్రామంలో పారిశుద్ధ పనులను చేయించారు. చేసేది లేక ఎంపీడీవో గాయత్రితో పాటు సచివాలయ సిబ్బంది రోడ్డుపై పొరకలు పట్టుకొని రోడ్లు ఊడుస్తున్నట్లుగా ఫోటోలకు ఫోజులు ఇచ్చారు. ఇక తర్వాత గ్రామంలో ఓ చిన్నపాటి ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. తర్వాత అంతా ఒక చోట గుమి గుడి చక చక ప్రతిజ్ఞ ను చదివి కార్యక్రమాన్ని మమ అనిపించారు. ఇక బండి ఆత్మకూరు సచివాలయంలో కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది. ప్రతిసారి నిర్వహించే స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి ఆ నలుగురే హాజరవుతూ ఉంటారు. ఫోటోలకు ఫోజులిచ్చి విసుగు వచ్చేసిందేమో! ఈసారి ఆ నలుగురు నాయకులు కూడా ప్రోగ్రాంలో పాల్గొనేందుకు మొహం చాటేశారు. ఇక చేసేది లేక సచివాలయం ప్రాంతంలో ఉన్న హోటల్లో అక్కడక్కడ టీ తాగుతున్న నలుగుర్ని పోగేసి ఫోటోలకు సిద్ధం చేశారు. ఇక్కడ కూడా ప్రతిజ్ఞ చదివించి అందర్నీ పంపించి వేశారు. ఈ కార్యక్రమాలలో సచివాలయం సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొంటున్నారు తప్ప, స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పట్ల ప్రజలు అసహనంగా ఉన్నారన్నది వాస్తవమైన విషయం. మండలంలో మిగతా గ్రామాలలో కూడా ఇలాంటి పరిస్థితులే నెలకొని ఉండటం విచారించదగ్గ విషయం. బండి ఆత్మకూరులో పారిశుధ్య పనులు మాత్రం తూతూ మంత్రంగా నిర్వహిస్తున్నారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులను ప్రశ్నిస్తే సాకులు చెబుతూ తప్పించుకుంటున్నారు.

గ్రామాలలో సేకరించిన తడి చెత్త పొడి చెత్తను గ్రామాలకు ఊరి బయట ఎక్కడంటే అక్కడ పడేస్తున్నారు. లక్షల రూపాయలు ఖర్చుపెట్టి వీటి నిర్వహణ కోసం డంపింగ్ యార్డులు ఏర్పాటు చేస్తే, పొడిచెత్తను, ఇలా ఊరి బయట పారవేయటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గ్రామాలలో హరిత రాయబార్లు ఏదో వస్తున్నాం పోతున్నాం అనే రీతిలో పనిచేస్తున్నారు. ఇలా బాధ్యతారాహితంగా పనిచేస్తే ప్రభుత్వ నుండి వచ్చే ఐ ఆర్ ఎస్ కాల్ లకు రెండు నొక్కక ఒకటి నొక్కుతారా మరి!

# చెత్త రహిత తిరుపతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.






## కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక** చెత్త రహిత, సుందర తిరుపతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం నగరంలోని దండి మార్చ్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. టీటిడి బోర్డు మెంబెర్ పనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, హస్త కళల కార్పొరేషన్ చెర్మన్ హరి ప్రసాద్, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూది కుమారి, అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ వూకా విజయకుమార్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కుమారమ్మ, నాయీ బ్రాహ్మణ సంఘం చైర్మన్ రుద్రకోటి సదాశివం లు పాల్గొని వ్యర్తాల వలన కలిగే అనర్థాలను ప్రజలకు వివరించి, దుకాణ దారులకు తడి,పొడి చెత్త వేరు చేసేందుకు బుట్టలను అందజేశారు. అందరిచే స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞను చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడవ శనివారం నిర్వహిస్తోందని తెలిపారు. అందులో భాగంగా ప్రతినెల ఒక అంశంపై ప్రజలకు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాల నిర్వహణపై ప్రజల్లో అవగహన కల్పిస్తున్నామని తెలిపారు. తమ ఇంటితో పాటు, పరిసరాలు, కార్యాలయాల్లో వ్యర్థాలు లేకుండా శుభ్రం చేసి, వ్యర్థ రహిత, సుందర తిరుపతి సాధనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఫోర్ బిన్ సిస్టం ద్వారా తడి, పొడి, ప్రమాదకర వ్యర్తాలు, ఈ వేస్ట్ అనే నాలుగు రకాలుగా చెత్త ను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హోమ్ కంపోస్ట్ చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించుకోవాలని తెలిపారు. హోమ్ కంపోస్ట్ తయారీ విధానం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ శారదా దేవి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, డి. ఈ. లు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.







# నదులను కాపాడటం ప్రతి పౌరుని కర్తవ్యం

## కెసి కెనాల్ స్వచ్ఛత పనులు కలెక్టర్ ఏ.సిరి పరిశీలన

**కర్నూలు నంది పత్రిక......** పౌరుల బాధ్యతాయుత సహకారంతోనే నదుల సంరక్షణ ఫలప్రదమవుతుందని, నదులను కాపాడటం ప్రతి పౌరుని కర్తవ్యం అని జిల్లా కలెక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం వినాయక ఘాట్ సమీపంలో కెసి కెనాల్లో కొనసాగుతున్న శుభ్రత పనులను నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. కెనాల్ పరిసరాల్లో చెత్త పారవేయడాన్ని కట్టడి చేయడానికి మున్సిపల్ శానిటేషన్, జలవనరుల శాఖ సిబ్బంది ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. దెబ్బతిన్న రక్షణ వలయాలను తక్షణమే పునరుద్ధరించాలని సూచించారు. కెనాల్లోకి మురుగునీరు ప్రవహిస్తున్న ప్రదేశాలను గుర్తించి, వాటి మళ్లింపుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నగర నడిబొడ్డున ప్రవహించే ఎసి కెనాల్ నగర సౌందర్యానికి ప్రతీకగా నిలవాలని, అయితే పరిసర ప్రాంతాల నిర్లక్ష్యంతో అపరిశుభ్రత నెలకొనడం విచారకరమన్నారు.



నీటి ప్రవాహం తగ్గిన వేళ దుర్వాసనలు, దోమల ప్రబలత వంటి సమస్యలు పెరిగి ప్రజారోగ్యానికి ముప్పుగా మారుతున్నాయని తెలిపారు. రక్షణ కంచెలను ధ్వంసం చేసి వ్యర్థాలు పారవేయడం సమంజసం కాదని హెచ్చరించారు. కెనాల్ శుభ్రత, సంరక్షణకు ప్రజాధనం వినియోగమవుతున్న విషయాన్ని గుర్తుంచుకోవాలని పేర్కొన్నారు. విజ్ఞతతో ఆలోచించి ప్రజలు చెత్తను మున్సిపల్ వాహనాలకే అప్పగించి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో కార్యదర్శి నాగరాజు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, డిఈఈ పవన్ కుమార్ రెడ్డి, శానిటేషన్ ఇంస్పెక్టర్లు ఆర్.రాజు, నాగేశ్వరరావు, మల్లికార్జున, కోఆర్డినేటర్లు జయక్రిష్ణ, శ్రీనివాస్, కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ దత్తత గ్రామంలో సాసా ప్రోగ్రాం




**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 21 :** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గనియ దత్తత తీసుకున్న గ్రామంలో మండల పరిషత్ అధికారులు స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారు. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న గాలి చెన్నయ్యపాలెం గ్రామానికి సమీపంలో ఉన్న నెమళ్లకుంట చెంచుగూడెం ను కలెక్టర్ రాజకుమారి గనియా దత్తత తీసుకొని అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారు. డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం చెంచుగూడెంలో పర్యటించి సాసా ప్రోగ్రామును చేపట్టారు. గూడెం పరిసరాల్లో పిచ్చి మొక్కలను తొలగించే పనులను చేపట్టారు. గిరిజనుల చేత ప్రతిజ్ఞ చేయించారు. గిరిజనుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన కమ్యూనిటీ హాలును పరిశీలించారు. గిరిజనుల కొరకు ప్రత్యేకంగా తాగునీటి వసతికై ప్రత్యేకంగా ఆరో ప్లాంటును నిర్మించాలని కలెక్టర్ ఆదేశించిన మేరకు ఇక్కడ ఆర్వో ప్లాంట్ నిర్మాణం కూడా పూర్తయింది. ఈ పనులను కూడా డిప్యూటీ ఎంపీడీవో అన్నం పురుషోత్తం పరిశీలించారు. ఆయన వెంట గాలి చెన్నయ్యపాలెం పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ కూడా ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు స్వస్తి పలకాలి

### బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వర ఆచారి



**కర్నూలు నంది పత్రిక....** కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి లేదు రాహుల్ గాంధీ ప్రధాని కలలు తీరవు బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సోమేశ్వర ఆచారి నిప్పులు చెలరేగారు దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులను అడ్డుకోవాలని చూడడం కాంగ్రెస్ పార్టీ దిగజారుడు రాజకీయాలకు పరాకాశిస్టు అని బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు సోమేశ్వర చారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు దేశ ప్రతిష్టాత్మకలను ప్రపంచ దేశాల ముందు మంట కలిపేందుకు కాంగ్రెస్ శ్రేణులు చేస్తున్న ప్రయత్నాలను ఆయన తీవ్రంగా ఖండించారు దేశ వ్యతిరేక విధానాలై కాంగ్రెస్ నైజం ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న కీలక సదస్సుల కాంగ్రెస్ అనుబంధాల విధాలుగా కార్యకర్తలు అక్రమంగా ప్రవేశించి రచ్చ చేయడం వారి బుద్ధిని చాటుతోందని సోమేశ్వరాచారి మండిపడ్డారు భారతదేశ అభివృద్ధిని దేశ ప్రజల ఆకాంక్షలను అణిచివేయడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకోండి విదేశీ ప్రతినిధుల ముందు మన దేశ పరువు తీయాలని చూడటం సిగ్గుచేటు అని ఆయన ధ్వజమెత్తారు రాహుల్ గాంధీ నీ కలలు ఎన్నటికీ నిజం కావు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై ఆ ఆయన ఘాటుగా వ్యాఖ్యలు చేశారు తన జీవితంలో తన జీవితకాలంలో ఒక్కసారైనా ప్రధాని కావాలని కలలు కంటున్నారు కానీ మోదీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్నంతకాలము రాహుల్ గాంధీ ప్రధాని కావడం అసాధ్యం అని అన్నారు.

# నంద్యాలలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం

**ప్రారంభించిన రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి.**

**రెండు రోజులపాటు జరిగే టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, తెలుగు రాష్ట్రాల జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు.**

**విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు,ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం అందజేస్తారు.**



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక )** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ శనివారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన,నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ ను డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి చెస్ బోర్డుపై పావులు కదిలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెట్టే క్రీడ అని, నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. చెస్ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకుతల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ క్రీడాకారులలో ఏకాగ్రత ఇనుమడింప చేస్తుందని, గెలుపు ఓటములను స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై మార్కులు,ర్యాంకులు కోసం ఒత్తిడి పెంచరాదని, చదువుతోపాటు క్రీడలు, కళలలో ప్రోత్సహించడం ద్వారా వారికి మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం ప్రదానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్,డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ,నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ 'జీరో-వ్యర్థాల జీవనశైలిని అలవర్చుకోవాలి

## పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో ప్రజల భాగస్వామ్యం చాలా కీలకం జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు నంది పత్రిక**.....ప్రతి ఒక్కరూ 'జీరో-వ్యర్థాల జీవనశైలిని అలవర్చుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు. శనివారం కలెక్టరేట్ లో "జీరో లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో నిర్వహించిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అధికారులు పాల్గొన్నారు. తొలుత కలెక్టరేట్ నుండి అధికారులతో కలిసి ర్యాలీ నిర్వహించిన అనంతరం స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో భాగంగా "జీరో లిట్టర్ గవర్నెన్స్" అనే థీమ్ తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన వాతావరణం సాధ్యమని, ప్రతి ఒక్కరూ 'జీరో-వేస్ట్' జీవనశైలిని అలవర్చుకోవాలని కలెక్టర్ కోరారు. వ్యర్థాల ఉత్పత్తిని తగ్గించాలని, రీ సైక్లింగ్, తిరిగి ఉపయోగించడం లాంటి పద్ధతుల ద్వారా పర్యావరణ ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా, తడి చెత్త మరియు పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందించి తమ వంతు సహకారం అందించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడొద్దని, పర్యావరణ హిత వస్తువులనే వాడాలన్నారు. డ్రైనేజీలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలని, అదే విధంగా డీ-సిల్టేషన్ పనులు చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ఈ సారి సుమారు 40 నుండి 45 లక్షల మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే ఉన్న పాత చెత్తను తొలగించడంతో పాటు, కొత్తగా చేరే ఘన మరియు ద్రవ వ్యర్థాలను శుద్ధి చేయడానికి వివిధ దశల్లో టెండర్లు ప్రక్రియలు జరుగుతున్నాయన్నారు. అక్కడే ఉన్న పారిశుధ్య కార్మికులతో కలెక్టర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించే సమయంలో ఖచ్చితంగా గ్లౌస్ లు, మాస్క్ లు ధరించాలని కలెక్టర్ సూచించారు... పనిముట్లు ఇస్తున్నారా? లేదా ? సరైన సమయానికి జీతం వస్తుందా? లేదా? అని కలెక్టర్ పారిశుధ్య కార్మికులను ఆరా తీశారు. పారిశుధ్య కార్మికులు పోషకాహారాన్ని తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని కలెక్టర్ పారిశుధ్య కార్మికులకు సూచించారు.. కార్యక్రమంలో డిపిఓ భాస్కర్, కలెక్టరేట్ ఏఓ శివరాముడు, తదితరులు పాల్గొన్నారు..




# రెండు ఎకరాలలో మొదలైన నమ్మకం- గ్రామానికే మార్గదర్శకం





## బూర్గుల బాషా ప్రకృతి వ్యవసాయ విజయగాథ..

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక )** నంద్యాల జిల్లా, ఆళ్ళగడ్డ మండలంలోని, ముత్యాలపాడు గ్రామంలో ఒక యువ రైతు "ప్రకృతి వ్యవసాయంతో" ఒక పెద్ద మార్పుకు నాంది పలికాడు. ఆయనే బూర్గుల బాషా. కేవలం 27 ఏళ్ల వయసులోనే వ్యవసాయం అంటే కష్టమనే భావనను చెరిపేసి, ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో చూపించిన యువకుడు. డిగ్రీ పూర్తిచేసిన బాషా గారు ప్రస్తుతం శెట్టివీడు యూనిట్‌లోని సూర్య వి.ఓ.కు ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ గా సేవలందిస్తున్నారు. రెండు ఎకరాల ఎర్ర నేల భూమి, బోరు నీటి సదుపాయం, మూడు ఎద్దులు, పది మేకలతో కూడిన పశుసంపద ఇవన్నీ ఆయన వ్యవసాయానికి బలంగా నిలిచాయి. కానీ ఈ ప్రయాణం ఎప్పుడూ సులభంగా సాగలేదు. 2015లో బాషా గారు రసాయన వ్యవసాయంతో తన వ్యవసాయ జీవితం ప్రారంభించారు. ఖరీఫ్, రబీ సీజన్లలో మినుములు, జొన్నలు సాగు చేశారు. అయితే యూరియా, డిఏపీ, పురుగుమందులపై అధిక ఖర్చులు, నేల సారంలో క్రమంగా తగ్గుదల, నీటి వినియోగం పెరగడం, మార్కెట్లో తక్కువ ధరలు ఇవన్నీ కలిపి వ్యవసాయాన్ని నష్టాల బాట పట్టించాయి. కష్టపడి పండించిన పంటలైనా ఆశించిన ఆదాయం ఇవ్వకపోవడంతో వ్యవసాయం పట్ల నిరాశ మొదలైంది. అలాంటి సమయంలో, 2018లో గుంటూరులో జరిగిన పద్మశ్రీ సుభాష్ పాలేకర్ గారి ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయ శిక్షణ బాషా గారి జీవితాన్ని మలుపు తిప్పింది. "రసాయనాలు నేలకే కాదు, మన ఆరోగ్యానికీ శత్రువులు" అనే పాలేకర్ గారి మాటలు ఆయన మనసులో బలంగా నాటుకుపోయాయి. ఆ క్షణమే ప్రకృతి వ్యవసాయాన్ని తన జీవిత మార్గంగా ఎంచుకోవాలని నిర్ణయించుకున్నారు. అహోబిలం వి.ఓ ఐసిఆర్‌పి టీ. పుల్లయ్య గారి మార్గదర్శకత్వంలో, 2018 జూన్ 1న బాషా గారు రెండు ఎకరాల్లో లిప్రీమాన్సూన్ డ్రై సోయింగ్ విధానాన్ని ప్రారంభించారు. పన్నెండు రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి రెండు ఎకరాల్లో వెదజల్లారు. 3540 రోజుల తరువాత రోటావేటర్‌తో కలియదున్ని నేలలో కలిపి నేలలోని సారాన్ని పెంచారు. అనంతరం అదే భూమిలో ఖరీఫ్‌లో మినుములు సాగు చేశారు. విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసి, చివరి దుక్కిలో ఘన జీవామృతం చల్లారు. ద్రవ జీవామృతాన్ని నాలుగు దఫాలుగా పిచికారీ చేశారు. పురుగుల నియంత్రణకు అగ్నాస్త్రం, వర్ష కషాయం వాడారు. ఈ ప్రకృతి పద్ధతుల ఫలితంగా పురుగుల సమస్య గణనీయంగా తగ్గింది, నేల జీవంతో నిండింది, పంట ఆరోగ్యంగా పెరిగింది. రెండు ఎకరాలకు 18 క్వింటాళ్ల దిగుబడి వచ్చి, క్వింటాల్‌కు ₹9,200 ధరతో మొత్తం ₹1,65,600 ఆదాయం లభించింది. పెట్టుబడులు తీసేయగా ₹1,33,600 నికర ఆదాయం రావడం బాషా గారికి ప్రకృతి వ్యవసాయంపై పూర్తి నమ్మకాన్ని కలిగించింది. ఈ విజయం ఆయనను అక్కడితో ఆపలేదు. ప్రస్తుతం బాషా గారు ~గ్రేడ్ మోడల్ ,యని టైమ్ మనీ మోడల్‌లను అమలు చేస్తున్నారు. 2025 ఖరీఫ్‌లో ~గ్రేడ్ మోడల్‌ను రెండు ఎకరాల్లో చేపట్టి, నిమ్మ ప్రధాన పంటగా, చుట్టూ వివిధ పండ్లు, కూరగాయలు, అంతర పంటలతో జీవ వైవిధ్యాన్ని పెంచుతున్నారు. తక్కువ పెట్టుబడితోనే ఇప్పటివరకు మంచి ఆదాయం పొందుతూ, భూమి సారాన్ని మరింత బలపరుస్తున్నారు. అలాగే 20 సెంట్లలో అమలు చేస్తున్న ~వీ మోడల్ బాషా గారి జీవితంలో స్థిర ఆదాయానికి ఆధారంగా నిలిచింది. ప్రతివారం వచ్చే ఆదాయం కుటుంబ అవసరాలను తీర్చడమే కాకుండా, రసాయన రహిత కూరగాయలను ఇంటికే అందిస్తోంది. "డబ్బు కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా ప్రకృతి వ్యవసాయం అవసరం" అనే భావన ఆయన జీవితంలో ప్రతిఫలిస్తోంది. ప్రకృతి వ్యవసాయం వల్ల నేలలో వానపాములు పెరిగాయి, నీటి నిల్వ సామర్థ్యం మెరుగైంది, ఖర్చులు గణనీయంగా తగ్గాయి. మార్కెటింగ్ విషయంలో కూడా నేరుగా వినియోగదారులకే విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారు. బాషా గారి కృషిని నంద్యాల జిల్లా ఏపీ.సి.ఎన్ అధికారులు ప్రశంసించారు. ఆయన ప్రభావంతో సోదరులు, పొరుగువారు కూడా ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. ఒక యువ రైతుగా ఆయన చూపిస్తున్న దారి అనేక మందికి ప్రేరణగా మారుతోంది. "నేను నా కుటుంబానికి ఆరోగ్యకరమైన ఆహారం పండించగలుగుతున్నాను. ప్రతి రైతు కనీసం అర ఎకరంలో అయినా పి.ఎం.డి.ఎస్. ప్రయత్నించాలి" అని బాషా గారు చెబుతున్నారు. బాషా గారి విజయాన్ని చూసి చుట్టుపక్కల గ్రామాల్లో దాదాపు 3040 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారారు. అంతేకాకుండా, నాగర్ భాష అనే మరో రైతు ఇటీవలే జీవ వనరుల ఉత్పత్తుల కేంద్రం ను స్థాపించి, ముత్యాలపాడు గ్రామ పరిసర ప్రాంత రైతులకు జీవ ఎరువులు, కషాయాలు మరియు ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్లను అందిస్తూ సేవలందిస్తున్నారు. ప్రకృతితో కలిసి సాగు చేస్తే జీవితం ఎంత అందంగా మారుతుందో బి. బాషా గారి ప్రయాణం మనకు నేర్పుతుంది. ఇది కేవలం ఒక రైతు కథ కాదు ఇది లిభూమిని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడుకునే మార్గం




# 'చందమామ' పుస్తకాల పంపిణీ




## హరిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కథాపుస్తకాలు

**కాశినాయన ఫిబ్రవరి 21( నంది పత్రిక ):** కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం డాక్టర్ ఫణి రాజ కుమార్ స్థాపించిన హరిత ఫౌండేషన్ సహకారంతో, హెచ్.ఎం. వాకా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రూ.20 వేల విలువైన 'చందమామ' కథల పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి చేతుల మీదుగా చందమామ కథల పుస్తకాలను వంకమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కరణంవారిపల్లె ప్రాథమిక పాఠశాలలకు అందజేశారు. ఈ సందర్భంగా దాదా పీర్, పరిమళ జ్యోతి మాట్లాడుతూ విజ్ఞానం, వినోదం అందించే ఈ పుస్తకాలు విద్యార్థుల విజ్ఞానాభివృద్ధికి ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెరిగితే వారి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని అన్నారు. ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఫణి రాజ కుమార్ సందేశమిస్తూ, విద్యార్థులు కథలపై ఆసక్తి పెంచుకుని చందమామ పుస్తకంలోని ప్రతి కథను చదివి విజ్ఞానవంతులుగా ఎదగాలని సూచించారు. విద్యార్థి దశ నుంచే పుస్తక పఠనం అలవర్చుకుంటే భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థుల విద్య కోసం హరిత ఫౌండేషన్ నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన హరిత ఫౌండేషన్‌కు హెచ్.ఎం. వాకా చంద్రశేఖర్, రవీంద్రబాబు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రమణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీను, మహేష్ కుమార్, సురేష్ కుమార్, శ్రీలత, విజయలక్ష్మి, సావిత్రి, బాష, దేవరాజు కృతజ్ఞతలు తెలిపారు.




# అహోబిలంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రా




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21, నంది పత్రిక** ప్రతినెల మూడో శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం అహోబిలం గ్రామ పంచాయతీలోని స్కూల్ విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞచేశారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి హరి గోపాల్, డిఎల్ డిఒ శివారెడ్డి మాట్లాడుతూ ఈనెలకు సంబంధించిన జీరో లిట్టర్ గవర్నెన్స్ గురించి తెలిపారు. అనంతరం సివిఎపి టీంతో పి4 పై రివ్యూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నూర్జహాన్, పీఎస్ సుదర్శన్ రెడ్డి, ఉపాధి హామీ ఈ పి ఒ ప్రతాప్, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వ్యాపారవేత్త వెంకటసుబ్బయ్య ఆకస్మిక మృతి కుటుంబాన్ని పరామర్శించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 21 (నంది పత్రిక):** పోరుమామిళ్ల గ్రామంలోని మెయిన్ బజార్‌లో నివాసం ఉంటున్న నెమిలి రంగయ్య శ్రేష్టి కుమారుడు పబ్బిశెట్టి వెంకటసుబ్బయ్య గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలియగానే మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి వెంకటసుబ్బయ్య స్వగృహానికి చేరుకుని పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, నెమిలి రంగయ్య కుటుంబంతో తమ కుటుంబానికి మొదటి నుంచీ సన్నిహిత సంబంధాలు ఉన్నాయని తెలిపారు. వెంకటసుబ్బయ్య ఇలా అకస్మాత్తుగా మరణించడం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. ఆయన మంచి మనిషిగా, మంచి వ్యాపారస్తుడిగా ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తి అని కొనియాడారు. అనంతరం కుటుంబ సభ్యులు, భార్యా పిల్లలను పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పారు. ఈ విషాదాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని కోరుతూ, వెంకటసుబ్బయ్య ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి ఘటించారు.

# నంద్యాలలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో అంతర్జాతీయ ఫిడే రేటింగ్ రాపిడ్ చెస్ టోర్నమెంట్ శనివారం నంద్యాల రామకృష్ణ పీజీ కళాశాల ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, నంద్యాల జిల్లా చెస్ సంఘం ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి నిర్వహణలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి టోర్నమెంట్ లాంచనంగా ప్రారంభించారు. టోర్నమెంట్ ప్రారంభ మ్యాచ్ ను డాక్టర్ రవికృష్ణ, రామకృష్ణ విద్యా సంస్థల డైరెక్టర్ హేమంత రెడ్డి చెస్ బోర్డుపై పావులు కదిలించి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ చదరంగం మెదడుకు పదును పెట్టే క్రీడ అని, నంద్యాలలో అంతర్జాతీయ రేటింగ్ టోర్నమెంట్ నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. చెస్ అభివృద్ధి కోసం నంద్యాల జిల్లా చెస్ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. విద్యార్థులను చదువుతోపాటు క్రీడలలో ప్రోత్సహించాలని విద్యాసంస్థల యాజమాన్యాలకు, తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ క్రీడాకారులలో ఏకాగ్రత ఇనుమడింప చేస్తుందని, గెలుపు ఓటములను స్వీకరించే మానసిక స్థైర్యం అలవడుతుందని తద్వారా జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి అవసరమైన ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులపై మార్కులు,ర్యాంకులు కోసం ఒత్తిడి పెంచరాదని, చదువుతోపాటు క్రీడలు, కళలలో ప్రోత్సహించడం ద్వారా వారికి మానసిక వికాసం జరుగుతుందని అన్నారు. జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ లో వివిధ రాష్ట్రాలు, ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న వివిధ జిల్లాల నుండి 300 మంది పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. విజేతలకు 3 లక్ష రూపాయల నగదు బహుమతులు, ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలు ఆదివారం సాయంత్రం ప్రదానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్బిటర్ ఫణి కుమార్, డిప్యూటీ చీఫ్ ఆర్బిటర్ మణికంఠ, నంద్యాల జిల్లా చెస్ సంఘం సంయుక్త కార్యదర్శి రాజా రమేష్ చక్రవర్తి, టోర్నమెంట్ నిర్వాహకురాలు సుజాత, క్రీడాకారులు, కోచ్ లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధుల కొరత

## -ఎమ్మార్వో కార్యాలయాల దగ్గర ధర్నా కార్యక్రమం.

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):నంద్యాల సిపిఐ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎ. సుబ్బారెడ్డి అధ్యక్షత విలేకరుల సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న రైతు సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కె భాస్కర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పి నరసింహులు ఎం రాజు పాల్గొన్నారు.పై నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ఫిబ్రవరి 14న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2026- 27న బడ్జెట్ 3.33 లక్షల కోట్ల బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేవలం 4.31 శాతం మాత్రమే. కేటాయించడం గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉంది అన్నారు.అన్నదాత సుఖీభవ పథకానికి గతంలో 9.400 కోట్లు ఉండగా ప్రస్తుతం 6. 660 కోట్లు తగ్గించారు.రాష్ట్రంలో మెజారిటీ భూములు సాగు చేస్తున్న కౌలు రైతుల ప్రస్తావనే ఈ బడ్జెట్లో లేకపోవడం. దురదృష్టకరం. వడ్డీ రాయితీకి రూ 2.000 కోట్లు అవసరమైతే కేవలం రూ 250 కోట్లే కేటాయించారు.ధరల స్థిరీకరణ నిధికి 3 వేల కోట్లు అవసరమైతే కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించారు. ఉచిత పంటల బీమా ను ఎత్తివేయడం పకృతి విపత్తుల సహాయాన్ని నిధులు కేటాయించకపోవడంతో రైతాంగం ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం మరియు దాని




అనుబంధ రంగాలకు కనీసం 10% నిధులు కేటాయించలేదు గత మరియు ప్రస్తుత సంవత్సర బకాయిల కింద సుమారు 27,500 కోట్లు తక్షణమే విడుదల చేయాలి.భూమిలేని కౌలు రైతులకు రావలసిన సుమారు 350 కోట్లు బకాయిలను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలి ఎన్నికల వాగ్దానం మేరకు నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి .ధరల స్థిరీకరణకు రూ 300 కోట్లు. వడ్డీ రాయితీకి 200 కోట్లు. మరియు ఉచిత పంటల బీమా కు 250 కోట్ల కేటాయించాలి.మైనర్ ఇరిగేషన్ పనుల కొరకు కనీసం 500 కోట్ల కేటాయించాలి. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న సాగు ప్రాజెక్టులు పూర్తి చేయాలి. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి నిధులు కేటాయించాలి.ఆత్మహత్యలు చేసుకున్నా రైతులకు వెంటనే ఎక్స్గ్రేషియాను అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు పెంచేలా ఒత్తిడి చేయాలి.రాష్ట్రంలో వెన్నెముకైనా రైతాంగం ఆర్థికంగా కృంగిపోకుండా ఉండాలంటే ప్రభుత్వం ఈ డిమాండ్లను అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా డిమాండ్ చేస్తున్నాం.పై రైతాంగ డిమాండ్ల సాధనకై 23వ తేదీన అన్ని ఎమ్మార్వో కార్యాలయాల వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

# మాతృభాషే మన అస్తిత్వం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంలో వక్తల ఉద్ఘాటన







నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక )శ్రీ రామకృష్ణ అటానమస్ డిగ్రీ కళాశాలలో,తెలుగు విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మాతృభాష ప్రాధాన్యత, భాషా సంరక్షణ అవసరాన్ని విద్యార్థుల్లో నాటే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, కళాశాల ప్రాంగణం విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డాక్టర్ రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మాతృభాష మన ఆలోచనలకు మూలమని, భావవ్యక్తీకరణకు సహజమైన సాధనం మాతృభాషేనని అన్నారు. విద్య మాతృభాషలో అందితే విద్యార్థుల్లో అవగాహన పెరగడమే కాకుండా సృజనాత్మకత వికసిస్తుందని తెలిపారు. తెలుగు భాషకు ఉన్న గొప్ప చరిత్ర, సాహిత్య సంపదను యువత తెలుసుకొని గర్వించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. మహోన్నతమైన వ్యక్తుల జీవిత చరిత్రలు చదవాలని, గ్రంథ పఠన అలవాటు చేసుకోవాలని అన్నారు. నూతన విద్యా విధానం మాతృభాషలకు సాహిత్యానికి, కళలకు ప్రాంతీయ కళారూపాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

**ముఖ్య అతిథుల ప్రేరణాత్మక ఉపన్యాసాలు** ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల పట్టణ ప్రముఖ వైద్యులు, సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచీకరణ ప్రభావంతో అనేక భాషలు అంతరించి పోతున్నాయని, అలాంటి పరిస్థితుల్లో మాతృభాషను కాపాడు కోవడం ప్రతి పౌరుని బాధ్యతగా మారిందన్నారు. భాష ఉన్నప్పుడే సంస్కృతి నిలుస్తుందని, సంస్కృతి ఉన్నప్పుడే సమాజం బలంగా ఉంటుందని వివరించారు. వేమన, సుమతి, కృష్ణ శతకాలు చదవాలని పద్యాలను కంఠస్థ పెట్టాలని తెలుగు భాష పైన సాహిత్యం పైన విద్యార్థులు అభిరుచి ఇష్టాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. తెలుగు భాష మాటకు పాటకు పద్యానికి శ్లోకానికి అనువైన భాష అని అన్నారు.

మరో ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది, సాహితీ స్రవంతి అధ్యక్షులు శ్రీ యం శ్రీనివాస మూర్తి మాట్లాడుతూ

తెలుగు భాషకు అపారమైన సాహిత్య సంపద ఉందని, భావాలను హృదయానికి హత్తుకునేలా వ్యక్తపరచగల శక్తి మాతృభాషకే సాధ్యమని అన్నారు. విద్యార్థులు ఆంగ్ల భాషను నేర్చుకుంటూనే మాతృభాషను నిర్లక్ష్యం చేయకుండా రోజువారీ జీవితంలో తెలుగును వినియోగించాలని సూచించారు. పాఠశాలలు కళాశాలలో తెలుగు భాషకు ప్రాముఖ్యత ఇవ్వాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శ్రీ కేబివి సుబ్బయ్య మాట్లాడుతూ అంతర్జాతీయ మాతృభాషల ప్రాధాన్యాన్ని గురించి చెబుతూ విద్యార్థులు మాతృభాషలో ఉన్న సౌలభ్యాన్ని మాధుర్యాన్ని గుర్తించాలని అన్నారు. శ్రీమతి ఏఎస్ ప్రగతి మాట్లాడుతూ విద్యార్థులు మాతృభాషల ప్రాధాన్యాన్నీ గుర్తిస్తూ ఇంగ్లీష్ వంటి భాషలను నేర్చుకోవాలని, పట్టు సాధించాలని అన్నారు. మన సహజత్వానికి మాతృభాషలు దగ్గరగా ఉంటాయని సహజమైన భావాలను మాతృభాషలలోనే మనకు తెలియకుండా వ్యక్తం చేస్తామని అన్నారు. ఉపాధి కోసం ఇంగ్లీష్ వంటి భాషలను నేర్చుకున్న అమ్మ భాషను మరవకూడదని అన్నారు.విద్యార్థుల్లో మాతృభాషపై అవగాహన అభిరుచి పెంచుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మాతృభాష ప్రాధాన్యతపై జరిగిన ఉపన్యాసాలు, చర్చలు విద్యార్థుల్లో మంచి అవగాహనను కల్పించాయి. భాషా పరిరక్షణకు సంబంధించిన అంశాలు విద్యార్థులను ఆలోచింపజేశాయి. విజయవంతంగా ముగిసిన కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం వారు ముఖ్య అతిథులను శాలువా పూలమాల మెమెంటోళ్ళతో సన్మానించారు. కార్యక్రమం చివరలో నిర్వాహకులు ముఖ్య అతిథులకు, అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ లలితా సరస్వతి శ్రీ మోహనరావు, సత్యనారాయణ, మస్తాన్, విద్యార్థులు పాల్గొన్నారు. జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది.



# నిబద్ధత కలిగిన వ్యక్తి మాదాల శ్రీనివాసులు

## -తుది శ్వాస వరకు నమ్ముకున్న లక్ష్యం కోసం పని చేశారు

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):విద్యార్థి నాయకుడుగా సిపిఎం నాయకుడిగా, జర్నలిస్ట్ నాయకుడిగా విద్యార్థి సమస్యలపైన, ప్రజల సమస్యపైన, జర్నలిస్ట్ ల సమస్యలపైన పని చేసిన వ్యక్తి మాదాల శ్రీనివాసులని, నమ్ముకున్న లక్ష్యం కోసం తుది శ్వాస కోసం పని చేసిన వ్యక్తి మాదాల శ్రీనివాసులని సిపిఎం జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్ అన్నారు.శనివారం నంద్యాల పట్టణంలోని టీ. నరసింహయ్య భవన్ లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మాదాల శ్రీనివాసులు సంస్మరణ సభను ఆ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లా నరసింహ అధ్యక్షతన నిర్వహించారు.ముందుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి టీ. రమేష్ కుమార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ. నాగరాజు, సీనియర్ నాయకులు తోట మద్దులు, పట్టణ కార్యదర్శి దర్శనం. లక్ష్మణ్,ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ అబ్దుల్ సమద్ తదితర నాయకులు మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు.ఈ సందర్భంగా రమేష్ కుమార్ మాట్లాడుతూ



మాదాల శ్రీనివాసులు ఆర్ధనంతరంగా మృతి చెందడం బాధాకరమని ఆయన లేని లోటు ప్రజా తంత్ర ఉద్యమానికి తీరని లోటన్నారు. 1984-85 మధ్యలో ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి ఉద్యమంలో పని చేస్తూ అటు విద్యార్థుల సమస్యలపైన, తరువాత యువజన నాయకుడిగా వార్డ్ లలో ప్రజా సమస్యల పైన పని చేశారన్నారు. తదనంతరం ప్రజాశక్తి లో చేరి తుది శ్వాస వరకు పాత్రికేయుడిగా ఒకే పత్రికలో కొనసాగరన్నారు. పాత్రికేయుడిగా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా నిక్కచ్చిగా అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పని చేశారాని, రైల్వే స్టేషన్ ఏరియాలో రోడ్డు సైడ్ చిన్న వ్యాపారుల సమస్యలపైన ఆయన పని చేశారన్నారు.తాను నమ్ముకున్న సిద్ధాంతం కోసం అహర్నిశలు పని చేశారాని ఆయన సేవలను రమేష్ కుమార్ కొనియాడారు.అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ.నాగరాజు మాట్లాడుతూ పత్రికా రంగంలో ఎలాంటి లాభాపేక్ష లేకుండా నీకచ్చిగా పని చేశారు. సమాజ మార్పులో శ్రీనివాసులు పని చేశారు. అయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలన్నారు.ముస్లిం మైనార్టీ సంఘాల ఐక్య వేదిక కన్వీనర్ అబ్దుల్ సమద్ మాట్లాడుతూ మాదల శ్రీనివాస్ తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని మంచి నిబద్ధత కలిగిన వ్యక్తి. ఏదైనా ఒక సమాచారాన్ని వార్తరూపంలో ఇవ్వాలంటే లోతుగా అధ్యయనం చేసి వార్త ఇచ్చేవాడన్నారు. సాహితి స్రవంతి లో కూడా బాగా పని చేసి సాహితి రంగాన్ని ముందుకు తీసుకెళ్లారని,ఆయన మృతికి సంతాపం తెలుపుతూ.. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.సిపిఎం పట్టణ కార్యదర్శి దర్శనం.లక్ష్మణ్ మాట్లాడుతూ విద్యార్థి, యువజన రంగంలో పని చేశారని పత్రికా రంగంలో సుదీర్ఘకాలం పాటు ఆయన ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా పనిచేశా రన్నారు.ఆయన కోరుకున్న సమసమాజం కోసం మనం పని చేయాలన్నారు.అప్పుడే నిజమైన నివాళులు అర్పించిన వారం అవుతామని అన్నారు. ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట లింగం, ప్రజాశక్తి రిపోర్టర్, ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ నాయకులు మౌలాలి, జగన్, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజంకోసం కృషిచేద్దాం

## - ప్రత్యేకాధికారి చింతమణి

కొత్తపల్లి - నంది పత్రిక: ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించుకొని ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని ప్రత్యేకాధికారి చింతమణి పిలుపు నిచ్చారు. శనివారం మండలంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ముందుగా పరిసరాల పరిశుభ్రతపై, ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాస్టాండ్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అధికారులు, విద్యార్థులతో కలసి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యజీవితంగా మనందరికి ప్లాస్టిక్ ఒక వ్యసనంలా మారిందన్నారు. పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరంగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దాసరి మేరి, ఏపీఓ విమలమ్మ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



# పాఠశాల ప్రవేశ ప్రచార మ్యాగజైన్ ఆవిష్కరణ

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):పోలూరు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన క్లస్టర్ ప్రైమరీ ఉపాధ్యాయుల సమావేశంలో మోడల్ ప్రైమరీ స్కూల్ రాయమాల్పురం పాఠశాల హెచ్ఎమ్ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ప్రచార మ్యాగజైన్ ను క్లస్టర్ ఇంచార్జ్ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రెస్ తో మాట్లాడుతూ



తల్లిదండ్రులు సంపాదించే డబ్బు వారి పిల్లల భవిష్యత్ కు ఉపయోగించాలని మంచి నైపుణ్యం, అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు, ఆంగ్ల బోధన మీ గ్రామంలోనే ఉండి మీ పిల్లల బంగారు భవిష్యత్ తీర్చుదిద్దుకోవాలని కోరారు.అనంతరం క్లస్టర్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిస్టాత్మకంగా మోడల్ ప్రైమరీ వ్యవస్థను ప్రవేశ పెట్టిందని ఉపాధ్యాయులు మరింత విన్నూత్నంగా పద్ధతిలో అధునాతన బోధన ద్వారా విద్యార్థులను తీర్చిదిద్దాలని తెలిపారు. హెచ్ ఎమ్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమపై నమ్మకం ఉంచాలని,పేద మధ్యతరగతి విద్యార్థులకు మంచి కార్పొరేట్ విద్యను అందిస్తామని అడ్మిషన్స్ ప్రారంభమైనవి పాఠశాలలో నమోదు చేసుకోవాలని తెలిపారు కార్యక్రమంలో క్లస్టర్ అర్పి లు మహేంద్ర రెడ్డి,వెంకటేశ్వర్లు క్లస్టర్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ఘనత

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):పాణ్యం సమీపంలోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు ఎన్. సాదిక్ హుస్సైన్ మరియు పి. జయసూర్య ఫిబ్రవరి 20న ప్రొద్దుటూరులోని సీబీఐటిలో నిర్వహించిన ఎలక్స్-2 కే26 కార్యక్రమంలో పేపర్ ప్రెజెంటేషన్ విభాగంలో పాల్గొని ప్రథమ బహుమతిని సాధించారు. వీరు సమర్పించిన అన్ ఇంటెలిజెంట్ స్పటియల్ మప్పింగ్ సిస్టమ్స్ ఫర్ ఇన్స్టిట్యూషనల్ నావిగేషన్ ప్రిమే మనాజ్మేట్ పోర్టల్" అనే పరిశోధనా పత్రం న్యాయనిర్ణేతలను విశేషంగా ఆకట్టుకుంది. విద్యాసంస్థలలో సులభమైన నావిగేషన్ సౌకర్యం కల్పించడం మరియు పరిపాలనా నిర్వహణను సమర్థవంతంగా చేయడం ఈ ప్రాజెక్ట్ ప్రధాన లక్ష్యం.




వారి వినూత్న ఆలోచన, సాంకేతిక పరిజ్ఞానం మరియు సమర్థమైన ప్రదర్శనకు గాను ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా కళాశాల ఎం. డీ శివరామ్ , ప్రిన్సిపాల్ ఎం.వి. సుబ్రహ్మణ్యం , ఈసీఈ విభాగాధిపతి మల్లికార్జున రావు , సమన్వయకర్త వి. శంకర్‌నాథ్ మరియు విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి కళాశాలకు మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఫిబ్రవరి28న అరుదైన గ్రహాల కూటమి.

మంత్రాలయం ఫిబ్రవరి 21 (నందిదినపత్రిక ప్రతినిధి) ఈనెల 28వ తేదీన అరుదైన గ్రహాల కూటమి. సూర్యా స్తమయం తర్వాత సుమారు 30నిమిషాలపాటు ఆకాశంలో ఒకే వరుసలో దగ్గరగా కనిపించనున్న బుధుడు, శుక్రుడు, గురుడు, శని, యురేనియస్, మరియూ నేఫ్యూన్ గ్రహాలను చూడవచ్చు.



# మృధు స్వభావి కానాల రమణారెడ్డి అనారోగ్యంతో మృతి.

## వైసిపి నాయకులు నివాళి

బేతంచెర్ల ఫిబ్రవరి 21 ( నందిపత్రిక ) బేతంచెర్ల పట్టణానికి చెందిన పారిశ్రామికవేత్త కానాల రమణారెడ్డి (65) అనారోగ్యంతో కర్నూలు లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు.డాక్టర్ బుగ్గన సంజీవరెడ్డి ( శ్రీధర్ రెడ్డి) ఫ్యాక్టరీలో



గుమస్తాగా చాలా సంవత్సరములు ఓబిడియంట్లిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్న సౌమ్యుడు కానాల రమణారెడ్డి. అంచెలంచెలుగా ఎదిగిన కానాల రమణారెడ్డి అకాల మరణం చెందారు. శనివారం ఈ విషయం తెలుసుకున్న బేతంచెర్ల మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బుగ్గన నాగభూషణం రెడ్డి, బేతంచెర్ల నగర పంచాయతి చైర్మన్ సిహెచ్.చలం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల మాజీ డైరెక్టర్ బాబు రెడ్డి, వార్డు కౌన్సిలర్ ఇబ్రహీం, శ్రీశైలం దేవస్థానం కమిటీ నెంబర్ బుగ్గన చంద్రమౌళీశ్వర రెడ్డి, వైసీపీ నాయకులు బుగ్గన మనుమోహన్ రెడ్డి, సిహెచ్.కార్తీక్ రెడ్డి, బేతంచెర్ల టౌన్ ఆర్.టి.ఐ వింగ్ రాఘవేంద్ర రెడ్డి, మంచి పేరు పొందిన కానాల రమణారెడ్డి మృత దేహంపై పూలమాలలు వేసి నివాళలు అర్పించారు. సంతాపం తెలియ జేశారు.



# విద్యాప్రమాణాలను మెరుగుపరచాలి

## -మార్కులను నిర్ణీత కాలంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి

## - ఎంఈఓ-2 ఇనాయతుల్లా

కొత్తపల్లి - నంది పత్రిక: విద్యార్థుల్లో విద్యాప్రమాణాలను మెరుగుపచాలని, విద్యార్థుల మార్కులను నిర్ణీత సమయంలో ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని ఎంఈఓ-2 ఇనాయతుల్లా సూచించారు. శనివారం స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయులకు క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాన్ని సందర్శించారు. ముందుగా సమావేశం డైరెక్టర్, ఎస్సీఈఆర్టీ మార్గదర్శకాల ప్రకారం జరుగుతుందా లేదా అని పరిశీలించారు. క్లస్టర్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రభావంతమైన నిర్వహణకు సంబంధించి ఉపాధ్యాయులతో సంభాషించారు. సబ్జెక్టుల వారిగా చర్చల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో ప్రమాణాలను మెరుగుపరచడాన్ని ఉపాధ్యాయులు ప్రేరేపించాలన్నారు. విద్యార్థులు వివిధ పరీక్షల్లో సాధించిన మార్కులను ఆన్లైననందు అప్లోడ్ చేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు ఖచ్చితమైన పద్దతిలో ఉండాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.



# శ్రీ జగజ్జననీ దేవాలయంలో ఘనంగా అయిదు రోజులు ప్రతిష్ఠా వార్షికోత్సవాలు.



**శ్రీ జగజ్జననీ అమ్మవారి పుట్టినరోజు వేడుకలు.**

**భక్తులు అందరికీ ఆహ్వానం.**

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21( నంది పత్రిక ). నంద్యాల పట్టణంలో ఈ నెల 23 నుంచి అయిదు రోజులు శ్రీ జగజ్జననీ అమ్మవారి ప్రతిష్ఠా వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రపంచంలోనే 2 వ శ్రీ జగజ్జననీ దేవాలయం మన నంద్యాలలో ఉండడం ఎంతో పుణ్యం చేసుకున్న వారం అవుతాము. శ్రీ జగజ్జనని అమ్మవారు మొదటి దేవాలయం హిమాలయాల్లో ఉందని పండితులు పేర్కొంటున్నారు.హిమాలయాల్లో ఉన్న దేవాలయం సందర్శించాలంటే మానవ మాత్రునికి సాధ్యం కాదని తెలుస్తోంది.నంద్యాలలో 17 ఏళ్ల క్రితం శ్రీ జగజ్జననీ అమ్మవారి ఆలయం ప్రతిష్ఠ చేశారు.మొదట అమ్మవారి చిన్న విగ్రహం ఏర్పాటు చేసి అంచలంచెలుగా దేవాలయాన్ని అభివృద్ధి చేస్తున్నారు.అమ్మవారిని కొలిచినవ్వారికి ఉద్యోగాలు,పెళ్ళిళ్ళు,ఆరోగ్యం కుదుటపడటంతో భక్తులు నమ్మకంతో దర్శిస్తున్నారు.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దేవాలయంలో ఉన్నవారికి,లేనివారికి అనే బేదం లేకుండా పూజలు నిర్వహిస్తారు.ఆలయంకు వచ్చే ప్రతి భక్తుడు వద్ద ఒక్క పైసా డబ్బులు తీసుకోకుండా కుంకుమార్చన పూజలు నిర్వహిస్తారు.ఆలయంలో సాంప్రదాయ కట్టుబాట్లు పాటించాలి.ప్రతి రోజు భక్తుల కోరికలు తగ్గట్టుగా రాహు కాలం,యమ గండం పూజలతో పాటు ప్రతి నెల పౌర్ణమి,అమావాస్య పూజలు నిర్వహిస్తారు.అమ్మవారికి పుట్టింటి,పట్టు చీరే కార్యక్రమం సైతం ఎలాంటి టికెట్టు కానీ రుసుము కానీ తీసుకోరు.భక్తులు సమర్పించే కానుకలు స్వప్రయోజనాల వాడకుండా దేవాలయం అభివృద్ధికి ఖర్చుపెడుతున్నారు.దేవాలయం కు సంబంధించి ఎలాంటి ప్రచారాలకు డబ్బులు వృథా చేయకుండా అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తున్నారు.ఆలయం కు వచ్చే భక్తులకు ఉదయం టిఫిన్,మధ్యాహ్నం,రాత్రి ఉచితంగా భోజన సౌకర్యం కల్పిస్తున్నారు.విశ్వంలో సర్వజనుల ఆరోగ్య యోగ క్షేమాలు ముఖ్యమే.ఆనందంగా ఉండడం కోసం అన్ని ప్రార్థనాలయాల్లో జప,తప,హోమ,అభిషేక,అర్చనలు ,ధర్మ ,ధార్మిక పూజలు జరిగేలామేధావులు,సాధుసంతులు,రాజులు,అధికారులు,పెద్దలు ,తగిన జాగ్రత్తలు సాగేలా చర్యలు తీసుకోవాలన్నది ధర్మ స్థాపన.ప్రతి సంవత్సరం పాల్గుణ శుద్ధ సప్తమి నుండి ఫాల్గుణ శుద్ధ ఏకాదశి వరకు శ్రీ జగజ్జననీ అమ్మవారి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. శ్రీ జగజ్జననీ ప్రతిష్ఠా సప్త దశ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 23 సోమవారం ఉదయం గణపతి పూజతో ప్రారంభం తో పుణ్యాహవాచనం,శాల ప్రవేశం,రుత్రిగ్వరణములు, మంటప పూజాదికం,కలశ స్థాపన,అమ్మవారి అభిషేకం,మహామంగళ హారతి తో ప్రారంభించి భక్తులు ఆరోజు అమ్మవారికి ఉదయం ఆరు గంటల నుంచే కొత్త చెంబు తో మంచినీరు,పుణ్య నదుల నీటితో అమ్మవారికి అభిషేకం చేస్తారు,నీటితో పాటు భక్తులు 100 గ్రాముల గోపురం మార్క్ కుంకుమ,పసుపు అందిస్తారు,సాయంత్రం అగ్ని ప్రతిష్ఠాపన దీక్షా హోమం,ప్రదోష పూజలు నిర్వహిస్తారు.మంగళవారం భక్తులు ఇంటి నుంచి కలశాలు,వారి శక్తికి తగ్గట్టు ఎన్ని లీటర్లు అయినా అమ్మవారికి అవుపాలతో కిరాభిషేఖం చేస్తారు.ఆ రోజు సాయంత్రం భక్తులు అన్ని రకాల పండ్లతో దండలు కట్టుకొని ఆలయానికి వస్తే



వాటిని అమ్మవారికి అలంకరించి దేవాలయంలో చుట్టూ పండ్లతో అలంకరిస్తారు.మంగళవారం సాయంత్రం నుంచి బుధవారం సాయంత్రం వరకు పండ్ల దండలు అలంకరిస్తారు.బుధవారం సాయంత్రం నుంచి గురువారం సాయంత్రం వరకు అన్ని రకాల కూరగాయలతో చేసిన దండలు అలంకరిస్తారు.గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం వరకు వివిధ రకాల పూలతో చేసిన దండలతో అలంకారం చేస్తారు.శుక్రవారం అమ్మవారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ వార్షికోత్సవ దినాల్లో భక్తులు కు వసతి ఉంటే ఇంటి నుంచే గండా దీపం తీసుకొని రావచ్చు.అయిదు రోజులు జరిగే వార్షికోత్సవ వేడుకలకు భక్తులు అందరికీ ఆహ్వానం పలుకుతున్నారు.వార్షికోత్సవానికి వచ్చే భక్తులు ఆలయ సంప్రదాయాలు పాటించి,అమ్మవారి కృపకు పాత్రలు కండి.దేవాలయ అభివృద్ధికి చేతులు కలపండి.

# ఛోటా నేత అధికార మదం

**-దళితుల భూముల ఆక్రమణకు యత్నం**





మద్రిపాడు ఫిబ్రవరి 21నంది పత్రిక : అధికారం మాదే... ఎవరి భూమినైనాఆక్రమిస్తాం, అడ్డొస్తే ఏమైనా చేస్తాం. మమ్మల్నెవర్రా ఆపేది అన్నట్లుగా ఉంది అధికార కూటమి నాయకుల తీరు. ఛోటా నేతలు సైతం తమ కనుసన్నాల్లో కనిపించిన భూమిని ఆక్రమించేందుకు యత్నించడం, అందులోని మొక్కలను సైతం నరికిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తుంటే అడిగిన ఆ రైతును పొలంలోకి వస్తే నిన్ను కూడా నరికేస్తానంటూ బెదిరింపులకు పాల్పడుతున్న వైనం మండలంలోని నాగినేనిగుంట గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే నాగినేనిగుంట గ్రామంలో కాలేపల్లి రామయ్యకు మూడు దశాబ్దాల క్రితం సర్వే నెం.288/1లో మూడు ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. గత ఎన్నో సంవత్సరాలుగా భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే గత కొంత కాలం క్రితం గ్రామానికి చెందిన టీడీపీ ఛోటా నేత గిద్దలూరు జిలాని కన్ను ఆ భూమిపై పడింది.అధికార పార్టీ అన్న అహంకారంతో ఆ భూమిలో సాగులో ఉన్న జామాయిల్ మొక్కలను సైతం నరికివేసి రైతును ఆ పొలం తమదంటూ బెదిరించడం మొదలుపెట్టాడు. అయితే అప్పట్లో పలువురు పెద్దలు, గ్రామానికి చెందిన వారు సర్ధిచెప్పడంతో కొంత వెనక్కు తగ్గిన గిద్దలూరు జిలానీ మళ్లీ గత రెండు రోజుల క్రితం కాలేపల్లి రామయ్య పొలంలోని మొక్కలను మరోసారి నరికివేశాడు.ఇదేమని జిలాని ని ప్రశ్నిస్తే పొలంలోకి వస్తే నిన్ను కూడా నరుకుతూ అంటూ జిలానీ బెదిరించినట్లు రామయ్య తెలిపారు. దీనిపై తాము గతంలోనే పోలీసుల దృష్టికి, రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, మళ్లీ తమ భూమిలోని మొక్కలను నరికివేసి తమకు నష్టం కలిగించారని, ఇప్పుడు కూడా పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. మద్రిపాడు మండలంలో కూటమి నేతల ఆక్రమణల పర్వం రోజురోజుకు శృతి మించిపోతున్నాయని మండలవాసులు అంటున్నారు. అధికారులకు ఫిర్యాదు చేసిన అంతంత మాత్రంగానే పట్టించుకోవడం, మళ్లీ యధావిధిగా ఆక్రమణలదారులు తమ పనులు తాము చేసుకుంటూ పోతున్నారని, ఇలాగే జరిగితే పట్టా భూములను సైతం ఆక్రమించినా అడిగేందుకు ఎవరూ ఉండకుండా పోతారని చెబుతున్నారు. జిల్లా ఉన్నతాధికారులైనా చొరవ చూపి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# రామాయణ మహాభారతాలు భారతీయ రక్తంలో కలిసిపోయాయి

**-డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే**

**జూలేపల్లిలో ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**



గోస్పాడు. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):వేల సంవత్సరాల దురాక్రమణదారుల విద్వంసాలను తట్టుకుని ఈ నాటికీ శ్రీమద్రామాయణ, మహాభారతాల ఖ్యాతి తెలుసుకుంటు న్నామంటే, అవి భాలతీయుల రక్తంలో కలిసిపోయాయి కాబట్టేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గోస్పాడు మండలం, జూలేపల్లి గ్రామంలోని శ్రీ సాయిబాబా మందిరం నందు గత ఐదు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. మూడురోజులపాటు శ్రీమద్రామాయణ, మహాభారతం, భగవద్గీతలపై తెలుగు పండితులు డాక్టర్ దోనేపూడి నరేశ్ బాబు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎ. వి. ఎస్. శర్మ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజనలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ దోనేపూడి నరేశ్ బాబు, నున్న సుబ్బరాయుడు, కె కృష్ణమూర్తి, రెడ్డి మధు, అడపా వెంకటసుబ్బయ్య, కె శివ, మంజుల రాముడుతోపాటు స్థానిక భక్త సమాజాల సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ఊరిబిండి ని కలిసిన బొమ్మవరం పంచాయతీ అధ్యక్షులు.

అనంతసాగరం ఫిబ్రవరి 21నంది పత్రిక : అనంతసాగరం మండల వైసీపీ సీనియర్ నాయకులు ఊరిబిండిప ప్రభాకర్ రెడ్డి ని బొమ్మవరం నూతన పంచాయతీ వైసీపీ అధ్యక్షులు సన్నపురెడ్డి నరసింహ రెడ్డి, ఎంపిటీసీ అక్కలరెడ్డి కొండారెడ్డి, వైసీపీ యువనాయకుడు అక్కలరెడ్డి నారాయణ రెడ్డి, అక్కలరెడ్డి భాస్కర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, రోశిరెడ్డి, మాల్యాద్రి, గూడూరు కృష్ణా రెడ్డి నెల్లూరు ఆయన స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా గ్రామ పంచాయతీల వారీగా అధ్యక్షులను మరియు కమిటీ మెంబర్లను వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతిష్ట పార్టీ బలోపేతానికి ఏర్పాటు చేయడం జరిగిందని.. తమ పంచాయతీల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పలు రాజకీయ అంశాలపై చర్చించడం జరిగింది.



# శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏఐ హ్యూమనాయిడ్ రోబోటిక్స్ వర్క్‌షాప్



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):నంద్యాల లోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (అటానమస్))లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో, స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో నిర్వహించిన రెండు రోజుల “ఇ× & హుమనోడ్ రోబోటిక్స్ ఫ్రమ్ కన్సెప్ట్‌టీడీ రియల్ టైమ్ ఇంప్లిమెంటేషన్” వర్క్‌షాప్ శనివారం ఘనంగా ముగిసింది.ఈ కార్యక్రమం ముగింపు (వాలెడిక్టరీ) సమావేశానికి కళాశాల ప్రధానాచార్యులు డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఆధునిక సాంకేతిక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు రోబోటిక్స్ కీలక పాత్ర పోషిస్తున్నాయని, విద్యార్థులు ఇటువంటి ప్రాయోగిక శిక్షణ కార్యక్రమాల ద్వారా తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఆయన సూచించారు.విభాగాధిపతి డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు కాన్సెప్ట్‌లతో పాటు రియల్‌టైమ్ అమలుపై అవగాహన కలిగిందని, భవిష్యత్‌లో మరిన్ని ఆధునిక సాంకేతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ వర్క్‌షాప్‌కు రిసోర్స్ పర్సన్‌గా పాల్గొన్న రోబోటిక్స్ ట్రైనర్ కె. సందీప్ రెండు రోజుల పాటు విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, హ్యూమనాయిడ్ రోబోటిక్స్, మరియు ప్రాక్టికల్ డెమోస్ ద్వారా శిక్షణ అందించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ జి. నాగ పవని కార్యక్రమ నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. వర్క్‌షాప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, నిర్వాహకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో డేటా స్మార్ట్ ఘనవిజయం

**బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి సి నాగరాజ్**



చిత్తూరు జిల్లా బ్యూరో, (నంది పత్రిక ) ఫిబ్రవరి 21 కుప్పం మండలంలోని కుప్పం ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన డేటా స్మార్ట్ 2కే 26 టెక్నికల్ సింపోజియం ఘన విజయం సాధించిందని కళాశాల చైర్మన్ డాక్టర్ బిసి నాగరాజ్ పేర్కొన్నారు. వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి విద్యార్థులు సుమారు 250 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ శోభ బిందు పాల్గొన్నారు. మాట్లాడుతూ... భవిష్యత్తులో ఉత్తమ ఉద్యోగాలను సాధించాలంటే సాంకేతిక నైపుణ్యాలను నిరంతరం అభివృద్ధి చేసుకోవాలన్నారు. అలాగే కృత్రిమ మేధస్సు సాధనాలను సమర్ధవంతంగా ఉపయోగించు కోవాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సరిగా వినియోగిస్తే మెరుగైన అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాల చైర్మన్ డాక్టర్ బీసీ నాగరాజ్, కళాశాల వైస్ చైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్ విద్యార్థినీ విద్యార్థులకు ఇటువంటి సదస్సు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ బాబు విద్యార్థులను అభినందించారు. అలాగే డేటా స్మార్ట్ 3కే 26 సింపోజియంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ నిర్వహించారు. విజయం సాధించిన విద్యార్థులకు నగదు ఇరవై వేలు, బహుమతులు అందించారు.

# కొత్తూరు సుబ్బరాయుని సన్నిధిలో చంద్రశేఖర్ ఆజాద్ ప్రత్యేక పూజలు

**-ఆలయ ఈవో యం.రామకృష్ణ.**





ఎస్.కొత్తూరు. నంది పత్రిక . ఫిబ్రవరి 21.ప్రముఖ శైవక్షేత్రం పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామాల్లో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి సన్నిధిలో చంద్రశేఖర్ ఆజాద్ “రీజనల్ జాయింట్ కమిషనర్, దేవదాయ శాఖ“ వారు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కంపమల్ల నారాయణ శర్మ, సురేష్ శర్మ సిబ్బంది ఆలయ మర్యాదలైన పూర్ణకుంభంతో స్వాగతం పలికి శ్రీ స్వామివారికి అభిషేకములు, అర్చనలు పలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వ మంటపము నందు స్వామివారి కంకణ ధారణ, శాలువాలు, శేష వస్త్రములు, పూలమాలతో ఘనంగా సత్కరించి, ఆశీర్వదించి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మాపింగ్ శాతాన్ని పెంచాలి..

**167- తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గ**

**ఓటరు నమోదు అధికారి ఎన్.మౌర్య.**



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక తిరుపతి నియోజకవర్గ పరిధిలో 2002 సంవత్సరపు ఓటర్ల జాబితాతో మాపింగ్ శాతం పెంచేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మరియు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 పై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. 2025 జాబితా లోని ఓటర్లను 2002 ఓటర్ల జాబితా లోని ఓటర్లతో మ్యాపింగ్ ప్రక్రియ చేయు నిమిత్తం అందరూ బూత్ లెవెల్ అధికారులు, సూపెర్వైసర్స్, గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించి మ్యాపింగ్ శాతాన్ని పెంచాలని తెల్పినారు. ఈ సమావేశంలో తిరుపతి పట్టణ తహశీల్దారు వి. సురేష్ బాబు, ఎన్నికల ఉప తహసీల్దార్ సుధాకర్ నాయక్ & వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఢిల్లీ నుంచి మీరట్‌కు కేవలం 58 నిమిషాల్లోనే

ఢిల్లీ, పశ్చిమ ఉత్తరప్రదేశ్ మధ్య ప్రయాణాన్ని సులభతరం చేస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం మీరట్‌లో పర్యటించి సుమారు రూ.12,930 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ పర్యటనలో భాగంగా 82 కిలోమీటర్ల పొడవైన ఢిల్లీ–ఘజియాబాద్–మీరట్ ‘నమో భారత్’ రీజనల్ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్కారిడార్‌ను పూర్తిస్థాయిలో జాతికి అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ ‘మీరట్ మెట్రో’ సేవలను కూడా జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. తాజా ప్రారంభోత్సవంతో ఢిల్లీలోని సారాయ్ కాలే ఖాన్ నుంచి మీరట్‌లోని మోదీపురం వరకు ప్రయాణ సమయం కేవలం 58 నిమిషాలకు తగ్గనుంది.

# వైద్య రంగంలో నిరంతర శోధన తప్పనిసరి....



## డాక్టర్ చంద్రశేఖర్, వైస్ ఛాన్స్ లర్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ,

**విజయవాడ. నంది పత్రిక.....** వైద్య రంగంలో నిరంతర శోధన తప్పనిసరి అని వైద్యశాస్త్రంలో నూతన ఆవిష్కరణలు ఎప్పటికప్పుడు జరుగుతుంటాయని వాటిని తెలుసుకోవడం తప్పనిసరి అని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ డాక్టర్ పి చంద్రశేఖర్ అన్నారు. శనివారం కర్నూల్ మెడికల్ కాలేజీలో ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (ఓసాప్) ఆధ్వర్యంలో2026 రాష్ట్రస్థాయి మూడు రోజుల ఆర్థోపెడిక్ కాన్ఫరెన్స్ కు రెండవ రోజు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యశాస్త్రంలో నూతన ఆవిష్కరణలను వైద్యులు నిరంతరం శోధిస్తూ తెలుసుకుంటేనే రోగులకు మరింత మెరుగైన ఖచ్చితమైన చికిత్సలు అందించవచ్చని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నూతన ఆవిష్కరణలకు ఎప్పుడూ ప్రోత్సాహం ఇస్తుందన్నారు. రీసెర్చ్ ఆక్టివిటీకి ప్రత్యేకంగా నిధులను కేటాయిస్తున్నామన్నారు. ఆర్థోపెడిక్ రాష్ట్రస్థాయి ఈ సదస్సుకు కర్నూలు మెడికల్ కాలేజీ నిర్వహించడం మంచి పరిణామం ఆర్థోపెడిక్ విభాగంలో ఎన్నో నూతన ఆవిష్కరణలు జరుగుతున్నాయని ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ రెండో రోజు రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్కు రిజిస్ట్రేషన్ చేసుకున్న 1200 మంది వైద్యులు హాజరు కావడం జరిగింది. ఆర్థోపెడిక్ వ మెడికల్ ఎడ్యుకేషన్ వ్యవస్థలో రిసెర్చ్, స్కిల్ డెవలప్మెంట్, పేషెంట్ సేఫ్టీ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. శిక్షణతో పాటు సేవా భావాన్ని కూడా పెంపొందించాల్సిన బాధ్యత వహిస్తున్నాయని అన్నారు. ఈ కాన్ఫరెన్స్లో రాష్ట్రవ్యాప్తంగా మరియు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రముఖ ఆర్థోపెడిక్ నిపుణులు పాల్గొని,ట్రామా మేనేజ్మెంట్,స్పైన్ సర్జరీ,జాయింట్ రీప్లేస్మెంట్ ,స్పోర్ట్స్ ఇంజురీలు,పిల్లల ఆర్థోపెడిక్స్ వంటి అనేక అంశాలపై డిబేట్ లు, పేపర్ ప్రజెంటేషన్లు, అధునాతన ప్రొసీజర్ల గురించి తెలియచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎడియంఇ, ప్రిన్సిపాల్ డా. చిట్టి నరసమ్మ, ఏ.డి.ఎం.ఇ, సూపరిండేంట్ డా. వెంకటేశ్వర్లు, ఓసాప్కాన్ ప్రెసిడెంట్ సెక్రటరీ లు డా. అశోక్ కుమార్, డా. విజయ కృష్ణారెడ్డి, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసులు, సెక్రటరీలు ఇలియాస్ భాష, కో చైర్మన్ డా. రమణ , సైంటిఫిక్ కమిటీ డా. రాజయ్య, డా. అచ్యుత రావ్, జాయింట్ సెక్రెటరీ డా రాజేష్, ఏపీఎంసీ అబ్జర్వర్ డా. వెంకట రమణ పాల్గొన్నారు.



## బండ లాగుడు పోటీలు: విజేతలకు బహుమతులు అందజేసిన కోట్ల సుజాతమ్మ



**నంది పత్రిక –ప్యాపిలి** ప్యాపిలి మండలం వెంకటంపల్లి గ్రామంలో నిర్వహించిన బండ లాగుడు పోటీలు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు డోన్ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి కోట్ల సుజాతమ్మ నగదు బహుమతులు అందజేసి అభినందించారు. నాగార్జున కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడలు మన సంప్రదాయానికి మరియు పూర్వీకుల వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎద్దుల బండ లాగుడు పోటీలు రైతు బిడ్డల పౌరుషానికి, పట్టుదలకు నిదర్శనమని కొనియాడారు. యువత ఇటువంటి క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆధునిక కాలంలో అంతరించిపోతున్న గ్రామీణ సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.విజేతల కృషిని అభినందిస్తూ, భవిష్యత్తులో వీరు మరింత ఉన్నత స్థాయి పోటీల్లో పాల్గొని రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, రాజా నారాయణమూర్తి, కాజా పీర్, సుదర్శన్, రామ్మోహన్, మోహన్, రమణయ్య రాముడు,గ్రామ ప్రముఖులు, క్రీడాకారులు మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ ఇచ్చి.. సరుకులు తీసుకెళ్ళండి: ప్యాపిలిలో 'స్వచ్ఛ రథం' ప్రారంభం





**నంది పత్రిక –ప్యాపిలి** సమాజంలో ప్లాస్టిక్ రహితంగా మార్చడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ రథం వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేమాట్లాడుతూ, ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా ఈ వాహనాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు.తుక్కు ఇవ్వండి సరకులు తీసుకోండి అనే నినాదంతో ఈ రథం ఇంటింటికీ తిరుగుతుంది.ప్రజలు తమ ఇళ్లలోని ప్లాస్టిక్ వ్యర్థాలను అందజేస్తే, దానికి బదులుగా వారికి అవసరమైన నిత్యావసర సరుకులను అక్కడికక్కడే అందజేస్తారని సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో రీసైక్లింగ్కు పంపడం జరుగుతుందన్నారు. పర్యావరణ హితం ప్లాస్టిక్ వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి ఎమ్మెల్యే ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. "గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే కేవలం అధికారుల వల్లే సాధ్యం కాదు, ప్రజల చురుకైన భాగస్వామ్యం ఎంతో అవసరమని ఈ స్వచ్ఛ రథం ద్వారా వ్యర్థాల నిర్వహణ సులభతరం అవుతుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణలో ప్యాపిలి మండలం ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, కాజా పీర్, సుదర్శన్, రామ్మోహన్, నాగేంద్ర, ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ ఏ ఓ శివకుమార్ గౌడ్,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మనోహర్, ఎన్ఆర్జిఎస్ ఏపీ ఓ రవీంద్ర,మధు,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

### గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడమే మన లక్ష్యం

### నెరవాడ టిడిపి లీడర్ జాఫర్

**కల్లూరు నంది పత్రిక.....** నెరవాడ గ్రామాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని టిడిపి లీడర్ జాఫర్ అన్నారు. అనంతరం పాణ్యం నియోజకవర్గంలోని నెరవాడ గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం టిడిపి లీడర్ జాఫర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతే కాకుండా మన చుట్టూ ఉన్నటువంటి పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా ఉండాలని ఆయన ప్రజలకు విద్యార్థులకు తెలియజేశారు. తదనంతరం ప్లాస్టిక్ నివారణ పై ఆయన విద్యార్థులకు తగిన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆహమ్మద్ లాల్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు , చంద్రశేఖర్ శర్మ ,బషీర్, ఫీల్డ్ అసిస్టెంట్ , గ్రామ టిడిపి నాయకులు తిరుమలేష్, జ చిన్న మిన్నెల,విద్యార్థులు పాల్గొన్నారు.



## నంద్యాల జిల్లా వడ్డెర గ్రీవెన్స్ కార్యక్రమానికి విశేష స్పందన: చైర్మన్ మల్లె ఈశ్వరరావు





**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ వడ్డెర అభివృద్ధి మరియు ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్గా బాధ్యతలు చేపట్టిన మల్లె ఈశ్వరరావు గారికి నంద్యాల వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. శనివారం నంద్యాల టౌన్ 19వ వార్డు పొన్నాపురం కాలనీ బైపాస్ రోడ్డు వద్ద గల శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాలయంలో వడ్డె రాజుల సంఘం ఆధ్వర్యంలో "నంద్యాల జిల్లా వడ్డెర గ్రీవెన్స్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చైర్మన్ మల్లె ఈశ్వరరావు గారిని సంఘం నాయకులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లె ఈశ్వరరావు మాట్లాడుతూ వడ్డె ఓబన్న గారి సొంత జిల్లా అయిన నంద్యాల నుండే వడ్డెరుల సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభించాలని నిర్ణయించి, ఈ గ్రీవెన్స్ ప్రోగ్రామ్ను ఇక్కడ మొదలుపెట్టామన్నారు. వడ్డెర కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి వీటిని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. నంద్యాల పట్టణంలో వీర వడ్డే ఓబన్న గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నా వంతు పూర్తి సహకారం అందిస్తానన్నారు. వడ్డె రాజులు నిర్మించిన శ్రీ ఓంకారేశ్వర కోదండ రామాలయ అభివృద్ధికి హామీ ఇస్తున్నాను అని తెలిపారు ఈ కార్యక్రమంలో వడ్డె రాజుల సంఘం ప్రతినిధులు వడ్డే చంద్రగిరి వెంకటసుబ్బయ్య, మంజుల సుబ్బరాయుడు, వడ్డే జనార్ధన్, వడ్డే శీను, కర్నూలు జిల్లా వడ్డే సంఘం అధ్యక్షుడు జరపటి తిరుపాలు బాబు, జీవీఎల్ నారాయణ, సంపంగి రామకృష్ణ, బివిఎన్ రాజు, వడ్డే ఓబన్న వారసుడు మంజుల బాల నరసింహుడు, సురేషు, ఆలకుంట్ల నాగేంద్ర శేషగిరిరావు, వడ్డే నాగేశ్వరరావు, పాణ్యం వెంకటస్వామి, వడ్డే గోపాల్ మరియు పెద్ద సంఖ్యలో వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## ఇంటి పన్ను వ్యవహారంలో యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో గోల్మాల్

### డబ్బులు తీసుకున్నారు రసీదు ఇచ్చారు పాత బకాయి ఉందని చెప్పారు.



**శిరివెళ్ల (నంది పత్రిక):–** సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వ్యవహారం గోల్మాల్ గా మారింది. ఏడాది క్రితం నగదు ఇచ్చి ఇంటి పన్ను చెల్లించి రసీదు తీసుకొని తిరిగి 2026 ఇంటి పన్ను చెల్లించేందుకు వెళ్లిన ఇంటి యజమానులకు గత సంవత్సరం బకాయి ఉందనడంతో అవాక్కయ్యారు. గత ఏడాది ఇంటి పన్ను చెల్లించిన పన్ను రసీదులు చూపించడంతో గ్రామపంచాయతీ అధికారులు సిబ్బంది నాలుక కరుచుకున్నారు. ఇంటి పన్నుకు సంబంధించిన బకాయి ఇంటి యజమాని చెల్లించగా లెడ్జర్ బుక్కులో నమోదు చేసుకున్నారు కానీ కంప్యూటర్లో ఎక్కించకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం ఆందోళన వ్యక్తం చేశారు. గత సంవత్సరం బకాయి ఆన్లైన్లో చూపించడం పట్ల ఇంటి యజమాని అడిగిన ప్రశ్నలకు ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ లోని కంప్యూటర్ ఆపరేటర్ సమాధానం చెప్పేందుకు గత రెండు రోజుల నుండి అందుబాటులో లేరని పంచాయతీ అధికారులు తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పన్ను చెల్లించినప్పటికీ ఆన్లైన్లో జమ చేసుకోని సంఘటనలు కోకోల్లుగా ఉన్నాయని సంబంధిత అధికారులు తక్షణమే విచారణ జరిపి కంప్యూటర్ ఆపరేటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఎర్రగుంట్ల మేజర్ గ్రామపంచాయతీ ప్రజలు పేర్కొంటున్నారు.

## ఏ కోడూరు, వెంగల్ రెడ్డి పేటలో గ్రామసభలు

**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 21:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు,వెంగల్రెడ్డి పేట గ్రామాలలో శనివారం అధికారులు గ్రామసభ నిర్వహించారు. 2024– 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జరిగిన పనులు 19వ విడత సామాజిక తనిఖీలు రెండు పంచాయతీలలో గ్రామసభలు జరిగాయి. గ్రామపంచాయతీ సర్పంచ్ నాగమణి, పంచాయతీ కార్యదర్శి చక్రధర్, భార్గవి గ్రామ పెద్దలు శ్రీనివాసులు, రామకృష్ణ, వెంకటరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి ఉపాధి హామీ వేతనదారులు డిఆర్పి, ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారని ఎపిఓ డాక్టర్ వసుధ తెలిపారు.



## "ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వైద్య విద్యలో నూతన ఒరవడి"....

### డా. కే.చిట్టి నరసమ్మ , అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్.





**కర్నూలు నంది పత్రిక.....** ప్రపంచవ్యాప్తంగాఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ యుగం నడుస్తుందని వైద్య విద్యలో కూడా ఏ.ఐ ఆధారిత కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ కు ఇదే కాలేజీ లో చదువుకున్న మెడికల్ విద్యార్థి చంద్రశేఖర్ బొందుగుల రూపొందించిన ఎడ్మెడ్ఎఇ ఆధారిత అభ్యాస మౌలిక సదుపాయాలు వైద్య విద్యార్థులకు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా విద్యార్థుల, ఉపాధ్యాయుల అన్ని రకాల అసెస్మెంట్ సులువుతుందన్నారు. విద్యార్థుల స్కిల్స్ కూడా మెరుగుపడతాయన్నారు. అనంతరం ఎడ్మెడ్ఎఇ రూపకర్త డా. చంద్రశేఖర్ బొందుగుల లైవ్ గాడెమో చేసి ఎలా ఉపయోగించాలో చూపించారు. డాక్టర్ చంద్ర శేఖర్ బొందుగుల మాట్లాడుతూ అమెరికా లో వైద్య ఆరోగ్య రంగంలో 25 సంవత్సరాల అనుభవం కలిగిన తాను ఎడ్మెడ్ఎఇ సహకారంతో వైద్య విద్యార్థులకు అత్యున్నత నాణ్యత కలిగిన ఏఐఆధారిత అభ్యాస మౌలిక సదుపాయాలు అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ నిర్దేశించిన కాంపిటెన్సీ బేస్డ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఫ్రేమ్ వర్క్ ప్రకారం నైపుణ్యాల ట్రాకింగ్, కంటిన్యూస్ అసెస్మెంట్ డిజిటల్ లెర్నింగ్ తప్పనిసరిగా చేయాల్సి ఉందని అదేవిధంగా సాంకేతిక ఏఐ ఆధారిత అభ్యాసాల స్వీకరణ కూడా చేయాలని నేషనల్ మెడికల్ పేర్కొందని సూచించారు. తాను ప్రస్తుతం అమెరికాలోని గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ కమిటీ చైర్మన్ గా ఉన్నానని ఈ దేశంలో చదువుతున్న విద్యార్థిగా తిరిగి దేశానికి సేవ చేయడానికి అత్యుత్తమ నాణ్యత కలిగిన ఏఐ ఆధారిత వైద్య విద్య ప్రక్రియలను అందించేందుకు ప్రత్యేకంగా ఒక యాప్ ను రూపొందించామని తెలిపారు. దీని ద్వారా భవిష్యత్తుకు సిద్ధమైన ప్రతిభావంతమైన వైద్యులను భారతదేశం ద్వారా అందించేందుకు ఏఐఆధారిత ఎడ్ మెడ్ ద్వారా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం తమ పూర్వ విద్యార్థి రూపకర్త డా. బొందుగుల చంద్ర శేఖర్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లు డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, డాక్టర్ సిందియా శుభప్రద, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ లక్ష్మి, డాక్టర్. విజయశంకర్, డాక్టర్ . విద్యాసాగర్ మరియు వివిధ విభాగాల అధిపతులు అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అఖిల్ ఉప్పల పాల్గొన్నారు.

## శాయి స్పోర్ట్స్ హాస్టల్ కు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలి




**కర్నూలు నంది పత్రిక....** కర్నూలులో ఉన్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా శాయి హాస్టల్ కు అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ శనివారం కర్నూలు అవుట్డోర్ స్టేడియం ఎదుట పెద్ద ఎత్తున క్రీడా సంఘాల ప్రతినిధులు,క్రీడాకారులు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా సంఘాల జేఏసీ నాయకుడు నాగరత్నమయ్య,జిల్లా ఒలంపిక్స్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సునీల్ కుమార్,బాక్సింగ్ సంఘం అధ్యక్షుడు సురేష్ గౌడ్,జిల్లా ప్రైవేట్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు చిన్న సుంకన్న , జిల్లా టైక్వాండో సంఘం కార్యదర్శి సతీష్ లు హాజరై మాట్లాడారు.శాయి స్పోర్ట్స్ హాస్టల్ ను తిరుపతికి తరలించేందుకు కుట్రలో భాగంగానే ఇప్పటివరకు అడ్మిషన్ నోటిఫికేషన్ ప్రకటించలేదని అన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన కోచ్ లు సెంటర్ ఇంచార్జి గా ఉన్నారు అన్ని వారు తిరుపతికి తరలించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా స్పోర్ట్స్ అత్తారింటి అధికారులు స్పందించి అడ్మిట్ నోటిఫికేషన్ ఇవ్వాలని లేకపోతే రానున్న రోజుల్లో ఉద్యమం తీవ్రం చేస్తానని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాజు,భరత్, చరణ్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కోటపాడు లో అలరించిన అద్భుతమైన కోలాట ఉత్సవం.

### శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట గజ్జల పూజ....



**శిరివెళ్ల ::(నంది పత్రిక)** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో శివ గౌరీ గణేశ కమిటీ వారి కోలాట బృందం వారిచే శనివారం నాడు గజ్జల పూజ నిర్వహించారు. అందరినీ ఆకట్టుకునే నృత్యం కోలాటం, భక్తి ,జానపద, సినిమా పాటలు, డీజే పాటలతో ఆడుతూ పాడుతూ, కోలాటం ఆడుతూ రంగురంగుల దుస్తుల్లో మహిళలు గుండ్రంగా తిరుగుతుంటే చూసేవారికి కన్నుల పండుగ అయినట్టయింది. కడప జిల్లా, నంద్యాల జిల్లా చాలామంది అంగరంగ వైభవంగా నిర్వహించబడిన కోలాట పర్ణశాల లో భక్తి పాటలు ప్రదర్శించి, వీటివల్ల కండరాల బలాన్ని పెంచి ,ఏకాగ్రత ను పెంచుతాయి. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా కోలాటం చెక్కభజనలు లాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు, కమిటీ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని తిలకరించడానికి వచ్చిన గ్రామస్తులకు, ఇతర గ్రామంలో నుండి వచ్చిన వారికి భోజనాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు కమిటీ సభ్యులు మాట్లాడుతూ కోటపాడు గ్రామంలో గత మూడు నెలలుగా కోలాటం గురువుల చేత కోలాటం మా గ్రామంలో నేర్పించడం జరుగుతుంది. వివిధ గ్రామాలకు కూడా వెళ్లి శ్రీ గౌరీ గణేష్ కమిటీ కోలాటం నిర్వహించడం జరిగింది. మంచి పేరు తెచ్చుకోవడం జరిగిందని అందులో భాగంగానే మూడు నెలలు పూర్తయి నాలుగో నెల జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జన వాస సమూహంలో దేవాదాయాలకు అతి సమీపంలో ఏర్పాటు చేసిన కోలాటాన్ని తిలకించేందుకు వచ్చిన వారికి పండుగలా మారిపోయిందని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ శివ గౌరీ గణేష్ కమిటీ పెద్దలు మరియు సభ్యులు మరియు కోటపాడు గ్రామస్తులు మరియు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## పరిసరాలపరిశుభ్రత కు ప్రాధాన్యం ఇవ్వాలి - ప్రత్యేక అధికారి



**పాములపాడు ఫిబ్రవరి 21 (నంది పత్రిక )–:** పరిశుభ్రత పరిశుద్ధానికి ప్రాధాన్యత ఇచ్చి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేదించుకొని పరిసరాలలో ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మండల ప్రత్యేకాధికారి ఎం ఎస్ వి రాజు పిలుపు నిచ్చారు. శనివారం మండలంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ రథం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా పరిసరాల పరిశుభ్రతపై, ప్లాస్టిక్ నియంత్రణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బాస్టాండ్ అవరణలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అధికారులతో, కలసి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు నిత్యజీవితంగా మనందరికి ప్లాస్టిక్ ఒక వ్యసనంలా మారిందన్నారు. పూర్తిగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. దీంతో ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అదే విధంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యకరంగా ఉంటామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రశేఖర్ డిప్యూటీ ఎంపీడీవో సులోచన, పంచాయతీ కార్యదర్శి తది తరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించండి-



**పాములపాడుఫిబ్రవరి(నందిపత్రిక)** మండల కేంద్రమైన బస్టాండ్ ఆవరణలో కేజీ రోడ్డుపై నిరుపయోగంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలని జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు అన్నారు విద్యుత్ అధికారులకు నిర్లక్ష్యంతో ఇనుప స్తంభం రోడ్డు పైనే అలా ఉందని చాలాసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినప్పటికీ విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలో మిట్టకందాలకు వెళ్లే టర్నింగ్ దగ్గర నిరుపయోగంగా ఉన్న పాత ఇనుప స్తంభాన్ని తీసివేసి, బడి పిల్లల బస్సులకు, భారీ వాహనాలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ సమస్యలపై ఎన్నోసార్లు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రాలు సమర్పించిన విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు కర్నూలు అదే మాదిరిగా ఆత్మకూరు నుండి వచ్చే వాడాల, మద్దూరు గ్రామాల, బడి పిల్లల బస్సులకు విద్యార్థులు ఎక్కి దిగేందుకు టర్నింగ్లో ఈ విద్యుత్ స్తంభం ఉండడం వలన చాలా ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారన్నారు, అలాగే ట్రాఫిక్ కూడా ప్రధాన సమస్యగా మారి, ఎన్నోసార్లు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ విద్యుత్ అధికారులకు కనీసం చీమకుట్టినట్టు కూడా లేదన్నారు అలాగే. గ్రామాలలో రోడ్ల వెంట, పొలాలలో భూమికి నేల వాలుతున్న స్తంభాలను తొలగించకపోవడం వల్ల ప్రమాదాలకు గురై రైతులు సామాన్య ప్రజానీకం చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే మండల విద్యుత్ అధికారులు అప్రమత్తమై నేల వాలిన స్తంభాలను తీసివేసి, కొత్త స్తంభాలు వేయాలన్నారు లేదంటే జిల్లా విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేస్తారని ఆయన హెచ్చరించారు.

## వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహణ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 21 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా హెడక్వాటర్ లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు వడ్డెర కులబందువుల సమస్యల పరిష్కారం కొరకు జిల్లాల వారీగా పర్యటన లో భాగంగా మన ఐకాన్ వడ్డె ఓబన్న సొంత జిల్లా అయినటువంటి నంద్యాల జిల్లా నుండి గ్రీవెన్స్ డే కార్యక్రమం మల్లె ఈశ్వర్ రావు వడ్డెర సంక్షేమం & అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సమక్షంలో మీ కోసం-మీ ఈశ్వర్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కులభందులు తెలిపిన సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి, సమస్యలకు తగిన పరిష్కారం అందేలా చూస్థానానికి చైర్మన్ అన్నారు.ఈ కార్యక్రమం లో మంజుల సుబ్బారాయుడు,పీవీ సుబ్బయ్య,వడ్డె జనార్ధన్, బాల నరసింహుడు, చల్లా మద్దిలేటి(నంద్యాల), బివిఎన్ రాజు, కేతన సురేష్ మరియు వడ్డెర కుల బంధువులు పాల్గొన్నారు.

## రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

### కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ .

### కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .



**కర్నూలు నంది పత్రిక.....** ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సంధర్బంగా ఈ రోజు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత , ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 21 వరకు ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఈ - చలనాలు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**ఈ క్రింది విధంగా**

**ఓవర్ స్పీడ్ చేసిన 810 మంది పై ,**హెల్మెట్ లేకుండా వాహనం నడిపిన 642 మంది పై , సెల్ ఫోన్ డ్రైవింగ్ చేసిన 270 మంది పై ఈ - చలాన్ జరిమానాలు నమోదు చేశారు. 1,187 డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు, 2,137 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.



## ఫిబ్రవరి 23 నుండి ఇంటర్మీడియేట్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభం : ప్రిన్సిపాల్ దేవిశెట్టి శ్రీనివాసులు



**సిరివెళ్ల (నంది పత్రిక)** ఫిబ్రవరి నెల 23వ తేదీ నుండి సిరివెళ్ల మండల పరిధిలోగల +ు=వీ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎర్రగుంట్ల నందు ఇంటర్మీడియట్ జనరల్ మరియు ఒకేషనల్ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమవుతాయని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు.పరీక్షా సమయం ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగును. పరీక్షలు వ్రాయు విద్యార్థులు ఉదయం 8:30 నిమిషాలకు కళాశాలలో ఉండాలని విద్యార్థులకు పరీక్షలు రాయుటకు అనువైన క్లాస్ రూములు, ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు జరుపుటకు అవసరమైన గాలి, వెలుతురు, స్వచ్ఛమైన త్రాగు నీరు, వైద్యం లాంటి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడమైనది. ఫిబ్రవరి 23 నుంచి మార్చి 18వ తేదీ వరకు జరిగే అన్ని పరీక్షలు సిసి కెమెరాల పర్యవేక్షణలో జరుగును. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 152 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు 125 మంది పరీక్షలు రాయడం జరుగుతుంది. పరీక్షల ముఖ్య నిర్వహణ అధికారిగా శ్రీమతి ఏ.వీ.రమణ కుమారి గారిని మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ గా జి.రామ మోహన్ గారిని ఇంటర్మీడియట్ బోర్డు వారు నియమించడం జరిగింది. పరీక్షా కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఏకాగ్రతతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలని కోరడమైనది.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో ఈవో అశ్విన్ కుమార్



**శిరివెళ్ల:: (నంది పత్రిక)** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా, శనివారం ఉదయం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ప్రోగ్రాం నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం సందర్భంగా పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది మరియు స్థానికులు కలిసి ఈ పరిశుభ్రత కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈవో అశ్విని కుమార్ మాట్లాడుతూ సిరివెళ్ల మేజర్ పంచాయతీనీ స్వచ్ఛమైన నగరంగా మార్చడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

**ఎంపీటీసీ కొండబోయిన బాలచంద్రుడు మాట్లాడుతూ** "ప్రతి పౌరుడు బాధ్యతగా చెత్తను రోడ్లపై వేయకుండా, తడి-పొడి చెత్తను వేరు చేసి వాహనాలకు అందించాలి. నిరంతరం జరిగే ఈ ప్రక్రియతోనే మనం 'స్వర్ణ ఆంధ్ర' లక్ష్యాన్ని చేరుకోగలము" అని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాలచంద్రుడు, ఇతర సచివాల సిబ్బంది, మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్యాపిలి బస్టాండ్‌లో మెరుగైన వసతులు కల్పించాలి: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి





**నంది పత్రిక -ప్యాపిలి** ప్యాపిలి బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ సౌకర్యాలను మెరుగుపరచాలని, భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టం చేయాలని డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన ప్యాపిలి బస్టాండ్‌ను సందర్శించి, అక్కడ ఉన్న వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

**పార్కింగ్ సమస్యపై ప్రత్యేక దృష్టి** బస్టాండ్‌లో వాహనాల పార్కింగ్ వల్ల ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే, డిపో మేనేజర్‌తో ఈ విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వాహనాల క్రమబద్ధీకరణ కోసం తగిన స్థలాన్ని కేటాయించాలని సూచించారు. బస్సులు వచ్చే సమయంలో ప్రయాణికులకు అంతరాయం కలగకుండా పార్కింగ్ జోన్లను ఏర్పాటు చేయాలన్నారు.

**భద్రతా ఏర్పాట్ల పరిశీలన** ప్రయాణికుల రక్షణకు పెద్దపీట వేయాలని చెప్తూ, బస్టాండ్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును ఎమ్మెల్యే స్వయంగా తనిఖీ చేశారు."ప్రయాణికుల భద్రత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదు. నిరంతరం నిఘా కొనసాగేలా సీసీ కెమెరాల నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయాలి," అని ఆయన అధికారులను ఆదేశించారు.

**అధికారులకు ఆదేశాలు** బస్టాండ్‌లో తాగునీరు, కూర్చునే సదుపాయాలతో పాటు ఇతర మౌలిక వసతులపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎద్దులదొడ్డి ప్రభాకర్ రెడ్డి, లక్ష్మీనారాయణ,ఎస్ ఐ నాగార్జున, కాజాపీర్, శ్రీనివాసులు, సుదర్శన్,ఎస్కే వలి,వెంకటేష్, రమేష్, రంగాపురం వెంకటేష్ స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## శనగ పంటకు మద్దతు ధర తో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు.



**అవుకు ఫిబ్రవరి 21నందిపత్రిక** రైతులు పండించిన శనగ పంటను మద్దతు ధరతో కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ అవుకు మండలం లో రబీ పంటగా 1800 హెక్టార్ లలో శనగ పంట సాగు చేసారని ఎకరాకు 6 నుంచి 10 క్వింటాల్ ల దిగుబడి వస్తున్నదని తెలియజేశారు. ప్రస్తుతం మార్కెట్ లో క్వింటాల్ ధర రూ. 5 వేలు పలుకుతుంది. కానీ ప్రభుత్వం క్వింటాలుకు రూ.5875 మద్దతు ధర కల్పించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందు కోసం రైతులు రైతు సేవా గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులను సంప్రది రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.

## దిల్లీ ఉగ్రకుట్రకు లష్కరే ప్లాన్

దేశ రాజధాని దిల్లీలో మరోసారి పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ లష్కరే తయిబా(లామ) కుట్ర పన్నింది. ఈ మేరకు నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీంతో దిల్లీ పోలీసులు హై అలర్ట్ ప్రకటించారు. దిల్లీలోని ఎర్రకోట, చాందినీ చౌక్ ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలే లక్ష్యంగా ఎల్?ఈటీ దాడులకు కుట్ర పన్నినట్లు నిఘా వర్గాలు వెల్లడించాయి. చాందినీ చౌక్ ప్రాంతంలోని ఒక దేవాలయంపై ఐఈడీతో దాడి చేసేందుకు ఉగ్రవాదులు వ్యూహం పన్నుతున్నట్లు నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఫిబ్రవరి 6న పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్‌లోని ఒక మసీదులో జరిగిన పేలుడుకు ప్రతీకారంగా, భారత్‌లోని ప్రముఖ ధార్మిక స్థలాలపై దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తోందని నిఘా వర్గాలు చెబుతున్నాయి. కేవలం దిల్లీలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లోని ప్రముఖ దేవాలయాలు కూడా ఉగ్రవాదుల హిట్ లిస్టులో ఉన్నట్లు తెలుస్తోంది.

## విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

### ఏఐఎస్ఎఫ్- ఏఐఎస్ఏ- పి డి ఎస్ యు- ఆర్పిఎస్ఎఫ్- బీసీ విద్యార్థి సంఘం

### కళాశాల నిర్లక్ష్యానికి బలి అయిన విద్యార్థికి న్యాయం చేయాలి

### శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కాలేజీ నిర్వాహకులపై కేసు నమోదు చేయాలి

### విద్యార్థి మృతిపై కళాశాల ముందు విద్యార్థి సంఘాల ధర్నా




**కర్నూలు నంది పత్రిక....** రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కాలేజీలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న హుస్సేన్ పీరా అనే విద్యార్థి మృతి పై సమగ్రమైన విచారణ జరిపించాలని ఏఐఎస్ఎ- ఏఐఎస్ఎఫ్- పి డి ఎస్ యు- ఆర్ పి ఎస్ ఎఫ్- బీసీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కళాశాల ముందు ఆందోళన చేపట్టారు.. ఈ సందర్భంగా ఏఐఎస్ఎ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున పిడి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు రమణ కుమార్ ఎఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి అశోక్ అధ్యక్షుడు అభి ఆర్పిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు,బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయి మాట్లాడుతూ....విద్యార్థి హుస్సేన్ పీరా మృతి అత్యంత అనుమానాస్పదంగా ఉందని, ఈ ఘటనపై కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని. విద్యార్థి మృతికి దారితీసిన పరిస్థితులు, కళాశాలలో ఉన్న ఒత్తిళ్లు, వేధింపులు, పరిపాలనా లోపాలు ఉన్నాయా అనే కోణంలో సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల నుండి వేలకు వేల రూపాయలు ఫీజులను జలగల్ల తల్లిదండ్రుల రక్తాన్ని పీలుస్తూ విద్యార్థుల భద్రతను మాత్రం గాలికి వదిలేసారని మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటే నిష్పాక్షిక విచారణ చేయాలని అలాగే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.. మృతుడి కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ ఆందోళన కార్యక్రమంలో నాయకులు అశోక్, అమర్, వేణు, రవి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఆవరణలో "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 21(నంది పత్రిక):–** ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే "స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం నంద్యాల కలెక్టరేట్ ఆవరణలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి స్వయంగా పాల్గొని పరిశుభ్రత కార్యక్రమాలను పర్యవేక్షించారు. కలెక్టరేట్ ప్రధాన ఆవరణతో పాటు పి.జి.ఆర్.ఎస్ హాల్ పరిసరాల్లో ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టారు. చెత్త, వ్యర్థ పదార్థాలను తొలగించి, ఒక చిన్న కాగితం కూడా కనపడకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్, వివిధ విభాగాల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చురుకుగా పాల్గొని పరిశుభ్రతపై తమ నిబద్ధతను చాటారు. ప్రతి ఒక్కరూ సమిష్టి బాధ్యతగా భావించి శుభ్రత కార్యక్రమాలలో పాలుపంచుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సమక్షంలో సిబ్బంది అందరూ "స్వచ్ఛ ఆంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. పరిశుభ్రమైన కార్యాలయ వాతావరణం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని, శుభ్రతను జీవిత విధానంగా అవలంబించాల్సిన అవసరాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.



## డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా 'స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్'

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి



**నంది పత్రిక– డోన్** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివాస్" కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. "జీరో వేస్ట్ లిట్టర్ గవర్నెన్స్" థీమ్‌తో జరిగిన ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి** కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆసుపత్రి పరిసరాలను కలియతిరిగి, పారిశుద్ధ్య పనులను స్వయంగా పరిశీలించారు. నిరంతరం శ్రమిస్తూ ఆసుపత్రిని శుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య సిబ్బందిని ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం అధికారులతో కలిసి మొక్కలు నాటి, పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం. చెత్తను తడి, పొడి చెత్తగా వర్గీకరించి సక్రమంగా నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో వైద్య సేవలు పొందేలా అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. "స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివాస్" ద్వారానే పరిశుభ్రమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్,ఆసుపత్రి సూపరింటెండెంట్ హనీఫ్, వలసల రామకృష్ణ, రాఘవేంద్ర గౌడ్,సలీంద్ర శ్రీనివాసులు,వైద్యులు, మున్సిపల్ అధికారులు మరియు పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ వార్షిక క్రీడా సంబరాలు

## 'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' పోస్టర్‌ను ఆవిష్కరించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక )** నంద్యాల స్థానిక శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీలలో నిర్వహించ తలపెట్టిన వార్షిక క్రీడా వేడుకలు 'బ్లేజింగ్ రాకెట్స్ - 2026' కు సంబంధించిన గోడపత్రికను (పోస్టర్) ను నంద్యాల జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం ఆవిష్కరించారు.నంద్యాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పాఠశాల యాజమాన్యం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి, ఈ క్రీడా సంబరాలకు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించాలని కోరుతూ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. చదువుతో పాటు శారీరక ధారుడ్యం, మానసిక ఉల్లాసం కోసం విద్యార్థులు క్రీడల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇంతటి భారీ స్థాయిలో క్రీడా పోటీలను నిర్వహిస్తున్న శ్రీ సంకల్ప ఒలింపియాడ్ స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో శాంతినికేతన్ స్కూల్స్ చైర్మన్ సుధాకర్ , వివిధ పాఠశాలల



కరస్పాండెంట్ ఇసాక్ వలి , వికాస్ వలి, ఉత్తేజ్ , హుస్సేన్ భాష, అభ్యుదయ వలి మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## "స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర (ాబుాబు)" కార్యక్రమంలో భాగంగా ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే డా. బివి జయ నాగేశ్వర రెడ్డి





**ఎమ్మిగనూరు ఫిబ్రవరి 21,(నంది పత్రిక)** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంలో,పరిశుభ్రమైన మరియు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే లక్ష్యంగా స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించారు.మొదటగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి,పరిశుభ్రత,పారిశుధ్య పరిస్థితులు, తాగునీటి సౌకర్యాలు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులతో సమావేశమై,వారి పని విధానం,వ్యర్థాల నిర్వహణ ప్రక్రియ,బార్‌కోడ్ విధానంలో వ్యర్థాల ట్రాకింగ్ అమలు, బయోమెడికల్ వ్యర్థాల వేరు చేయడం మరియు సక్రమ పారవేసే విధానాలు కచ్చితంగా పాటిస్తున్నారో లేదో పరిశీలించారు. అలాగే నూతనంగా ఏర్పాటుచేసిన ఆపరేషన్ థియేటర్లు మరియు పోస్ట్ ఆపరేటివ్ గదులను ప్రారంభించారు.ఆపరేషన్ సౌకర్యాలు, మెడిసిన్ రూమ్, బ్లడ్ బ్యాంక్, ప్రసూతి మరియు శిశు సంరక్షణ వార్డులు, నిర్మాణంలో ఉన్న ఆయుర్వేద కేంద్రాన్ని పరిశీలించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ (ఎఐజ) సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులతో సమీక్ష సమావేశం నిర్వహించి, ఆసుపత్రి మౌలిక సదుపాయాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం మరియు ఇతర అభివృద్ధి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, హెచ్‌డీసీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు,సిబ్బంది, మున్సిపల్ కమిషనర్,పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన... ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

### సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

### పాడి రైతులకు చంద్రబాబు చేయూత

### పల్లెలకు పూర్వ వైభవం దిశగా కృషి



**జూపాడుబంగ్లా: ఫిబ్రవరి 21: (నంది పత్రిక)** మండల పరిధిలోని 80 బన్నూర్ గ్రామంలో శనివారం సిసి రోడ్డుకు భూమి పూజ చేసి అనంతరం ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన మినీ గోకుల షెడ్డును స్థానిక ఎమ్మెల్యే గిత్త జయసూర్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులను దృష్టిలో ఉంచుకొని కూటమి ప్రభుత్వం ఈ పథకానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. 90 శాతం సబ్సిడీ వచ్చే గోకుల మిత్ర పథకాన్ని పాడి రైతులు స్వదివినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో కూడా రైతులకు మరిన్ని పథకాలు కూటమి ప్రభుత్వం అందిస్తుంది న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర యాదవ్, కేసీ కెనాల్ నీటి సంఘం చైర్మన్ కట్టా పరమేశ్వర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ శ్రీనివాసులు, పోతులపాడు మాజీ సర్పంచ్ రవికాంత్, తర్తూరు దేవస్థాన కమిటీ చైర్మన్ మందడి నారాయణరెడ్డి, లక్ష్మణ గౌడ్, తాటిపాడు కృష్ణారెడ్డి, రవి కుమార్ యాదవ్, రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సుధాకర్, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీవో గోపికృష్ణ, ఏపీఎం అంబమ్మ, ఏపీవో రేష్మ, పంచాయతీరాజ్ ఏ ఈ బషీర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగేంద్రబాబు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ మాజీ మంత్రి మేకపాటి గౌతం రెడ్డి వర్ధంతి

### పుష్పాంజలి ఘటించిన మండల వైసీపీ నాయకులు.



**మర్రిపాడు ఫిబ్రవరి 21నంది పత్రిక:** మండల కేంద్రం మర్రిపాడు వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి స్వర్గీయ మేకపాటి గౌతంరెడ్డి 4వ వర్ధంతిని మండల వైసీపీ కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్లు రెడ్డి, మాజీ మండల వైసీపీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో మండల వైసీపీ నాయకులు తో కలిసి గౌతంరెడ్డి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి మేకపాటి గౌతంరెడ్డి భౌతికంగా మనతో లేకపోయినా ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని ఆయన మరణంతో ఒక మంచి నాయకుడు పార్టీకి రాష్ట్రానికి దూరమయ్యాడని ఆయన మనకు దూరమై నాలుగు సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఆయన లేని లోటు అటు పార్టీలో ఇటు రాష్ట్రంలో కనిపిస్తూనే ఉంటుందని మర్రిపాడు మాజీ వైసీపీ మండల కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులు నాయుడు తెలిపారు. ఈ సందర్భంగ మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గం నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కీలకమైన ఐటీ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి రాష్టానికి పెట్టుబడులతో పాటు పరిశ్రమలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన అనతి కాలంలోనే ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారన్నారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు నిర్లక్ష్యముతో ఇష్టారాజ్యంతో పనులు చేస్తున్న కాంట్రాక్టర్



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 21 (నంది పత్రిక ):** పోరుమామిళ్లలో నడిబొడ్డున బస్టాండ్ కు దగ్గరలో పంట కాలవ గురించి తవ్విన కాలువను 24 గంటలు గడవకముందే బూర్చి వేసిన కాంట్రాక్టర్. కనీసం క్యూరింగ్ కూడా చేయకుండా ఆ పంట కాలువకు పోయే కాలవను కాంక్రీట్ తో నింపి ఎటువంటి కడ్డీలు వేయకుండా నాసిరకముగా నిర్మిస్తున్న కాంట్రాక్టర్ ఎక్కడ చూసినా క్వాలిటీ లేని డ్రైనేజీ కాలువలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ అధికారులు చూసీచూడనట్టు పోతున్నారు వాళ్ళకందాల్సిందే అందుతూ ఉన్నట్టుంది అందుకే ప్రజల బాగోగులు అధికారులకు అవసరం లేదు .వాళ్ళ కుర్చీలకే వాళ్ళు పరిమితమైతున్నారు వేల మంది తిరుగుతున్న ఇంత నిర్భయంగా కాలువను రాత్రిపూట తీసి పైపులు వేసి నాసిరకమైన కాంక్రీట్ వేసి 24 గంటలు మునుపే పూడ్చి వేశారు. మరి ఇవన్నీ అధికారులకు తెలియదా వాళ్ళ ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్లు క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు అధికారులు అందరూ కుమ్మక్కై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఈ సిబ్బందిని కలెక్టర్ గారు తక్షణమే విజిట్ చేసి ప్రజలను వ్యాపారస్తులను విచారించి తగిన పనిష్మెంట్ ఇవ్వాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యుడు ఫణి రావు మరియు ప్రజలు కోరుతున్నారు తక్షణమే క్వాలిటీ కంట్రోల్ వాళ్ళు అందరూ వచ్చి ఇలాంటి నాసిరకమైన వర్కును చూడవలసిందని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ మరియు ప్రజలు కోరుకుంటున్నారు



## 1,100 ఫైల్స్? దగ్ధం ..

### డేటా రికవరీ చేయడం కష్టం

### కేసుల దర్యాప్తులో ఎఫ్ఎస్ఎల్ ఎంతో ముఖ్యం

### నాంపల్లి ఫోరెన్సిక్? ల్యాబ్? ఘటనపై ప్రత్యేక బృందం

నాంపల్లి ఫోరెన్సిక్? సైన్స్? ల్యాబ్?లో ఇటీవల జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఘటనలో మొత్తం 1,100 ఫైల్స్? దగ్ధం అయినట్లు నాగ్?పూర్? నుంచి వచ్చిన స్పెషల్? టీం గుర్తించింది. ఈ దగ్ధమైన ఫైల్స్?లోని డేటా రికవరీ కోసం ఆ బృందం ఎంతో తీవ్రంగా ప్రయత్నించింది. తాజాగా ఈ ఫైల్స్?లోని డేటా రికవరీ చేయడం కష్టమని ప్రత్యేక బృందం తేల్చి చెప్పింది. ఈ ఫోరెన్సిక్? సైన్స్? ల్యాబ్?లో వివిధ కేసుల దర్యాప్తులో ఎఫ్?ఎస్ఎల్? కీలక పాత్ర పోషిస్తుంది. ఇందులో వెంట్రుకలు, ఎలక్ట్రానిక్? డివైజ్?ల విశ్లేషణ, రక్తం, వేలిముద్రలు, బుల్లెట్లు, లేదా డీఎన్?ఏ నమూనాలు, ఆయుధాలు, డాక్యుమెంట్లు ఫోర్జరీ జరిగాయా లేదా ప్రతీది ఇతర అన్ని ఆధారాలను ల్యాబ్?లోనే పరిశీలించి నివేదికలు సిద్ధం చేస్తారు. ఈ ఆధారాలు ఎన్నో కోర్టు తీర్పుల్లో కీలకంగా ఉంటాయి. కానీ ఈ ప్రమాద ప్రభావం వల్ల కేసుల దర్యాప్తుపై ఎంత వరకు పడనుందనేది ఆందోళనకరమైన విషయం.

## పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో కీలకం...

### ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక......** పదవ తరగతి ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైనదని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు...కర్నూలు నగరంలోని ఎస్.వి.ఆర్ కాలనిలో గల శ్రీ లక్ష్మి హై స్కూల్ లో గత సంవత్సరం పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు...ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ టెన్త్ క్లాస్ అనేది ఒక విద్యా సంవత్సరం మాత్రమే కాదని, పిల్లల భవిష్యత్తుకు పునాది వేసే కీలక దశ అన్నారు.. ఉన్నత చదువులకు పదవ తరగతిలో వచ్చే మార్కులే కీలకంగా మారుతాయన్నారు... ఇక ఈ ఏడాది టెన్త్ క్లాస్ పరీక్షలు రాసే విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు...

## వడ్డెరల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది: కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు



**నంది పత్రిక- ప్యాపిలి** వడ్డెర కులస్తుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, వారిని అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లె ఈశ్వర్ రావు అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని వడ్డెర కమ్యూనిటీ హాల్‌లో నిర్వహించిన 'వడ్డెరల ముఖ్య ఆత్మీయ సమావేశం'లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వడ్డెర్ల చిరకాల కోరికను మన్నించి, వడ్డె ఓబన్న జయంతిని అధికారికంగా ప్రకటించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కే దక్కుతుందని కొనియాడారు. కూటమి ప్రభుత్వ హయాంలో వడ్డెరలకు తగిన గుర్తింపు, రాజకీయ ప్రాధాన్యత లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన అధ్యక్షులు మరియు అఖిల భారత జాతీయ వడ్డెర సంక్షేమ సంఘం యువజన ప్రధాన కార్యదర్శి చల్లా అనుదీప్ కుమార్ మాట్లాడుతూ

**వడ్డెరలను తక్షణమే ఎస్టీ జాబితాలో చేర్చాలి.**

**ప్రతి మండల కేంద్రంలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.** ప్రతి నియోజకవర్గంలో వడ్డెర సామాజిక భవనాల (కమ్యూనిటీ హాల్స్) నిర్మాణం చేపట్టాలి.క్వారీల్లో ప్రాణాలకు తెగించి పనిచేసే వడ్డెర కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు తుమ్మిశెట్టి రమాదేవి, జంపేటి మహాలక్ష్మి, మాజీ డైరెక్టర్ వడ్డే తిరుపాలు బాబు, మంజుల సుబ్బారాయుడు, మాణిక్యం మరియు జిల్లా వడ్డెర సంఘం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## చెస్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానం



**వెలుగోడు ఫిబ్రవరి 21 నంది పత్రిక:** చెస్ క్రీడ మేధాశక్తిని పదును పెట్టే అత్యుత్తమ క్రీడ అని డాక్టర్ ఎం.ఎఫ్. ఇమ్మానియేల్ అన్నారు.శనివారం వెలుగోడులోని లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాలలో ఎం.జే. సామ్యూల్ 25వ వర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని విద్యార్థుల జూనియర్ మరియు సీనియర్ విభాగాలలో చెస్ టోర్నమెంట్ జరిగింది.ఈ టోర్నమెంట్‌ను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎం.ఎఫ్.ఇమ్మానియేల్ మరియు ఫాథర్ సతీష్ చేతుల మీదుగా ప్రారంభించి వారు మాట్లాడుతూ, విద్యార్థులలో ఏకాగ్రత, ఆలోచనా శక్తి, నిర్ణయాన్ని పెంపొందించేందుకు కృషి చేయడం ఎంతో ఉపయోగకరమని అన్నారు.ఈ టోర్నమెంట్‌లో లిటిల్ ఏంజిల్స్ పాఠశాల , బృందావనం పాఠశాల , జిబిఎం పాఠశాల డిపాల్ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.

**సీనియర్ విభాగం విజేతలు:** ప్రథమ స్థానం రేవంత్ (డిపాల్ పాఠశాల)ద్వితీయ స్థానం శివ కీర్తి హాసిని (డిపాల్ పాఠశాల)తృతీయ స్థానం ధరణిధర్ (లిటిల్ ఏంజిల్స్) పాఠశాల)

**జూనియర్ విభాగం విజేతలు:** ప్రథమ స్థానం ఆహీల్ ఖాన్ (లిటిల్ ఏంజిల్స్ పాఠశాల)ద్వితీయ స్థానం శివతేజ (జిబిఎం పాఠశాల)తృతీయ స్థానం వెంకటరమణ (లిటిల్ ఏంజిల్స్ పాఠశాల) విజేతలకు మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో అప్పయ్య ప్రశాంత, ఉపాధ్యాయులు అనిల్, అమిన్, ఫిరోజ్, రవి నాయక్, విద్యార్థులు ఉన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా జరిగింది.

## హాలహర్వి లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం



**ఎమ్మిగనూరు,ఫిబ్రవరి 21,(నంది పత్రిక)** గ్రామాలను అత్యంత పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేద్దామని ఎంపీడీవో పుల్లయ్య పేర్కొన్నారు.మండల పరిధిలోని హాలహర్వి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా గ్రామంలో ఈ కార్యక్రమం పై అవగాహన ర్యాలీ నిర్వహించి అధికారులు,ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.పాఠశాలలో మధ్యాహ్నం భోజనం తనిఖీ నిర్వహించి,విద్యార్థులను భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.అనంతరం పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను దేశంలోనే అత్యంత పరిశుభ్రత కలిగిన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టారన్నారని ఇకపై ప్రతి నెలా మూడవ శనివారాన్ని స్వచ్ఛ దివస్ గా జరుపుకోవాలన్నారు.ప్రతి ఇంటి నుండి వంద శాతం చెత్త సేకరణ చేయాలన్నారు.దానిలో తడి చెత్త,పొడి చెత్త వేరే చేయాలని చెత్త కుప్పలు లేని సమాజం తయారు చేయడమే మన లక్ష్యంగా ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడం మన బాధ్యత కావాలన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో సందీప్,పంచాయతీ కార్యదర్శి సుజాత,ప్రధానోపాధ్యాయులు బందే నవాజ్,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న, టీడీపి నాయకులు ప్రభుదాసు,నాగరాజు,జగన్నాథ్ రెడ్డి,మణి కుమార్,ఎర్రం నాయుడు,ఆనందు,ఏసేపు,హరి,బుడ్డ రంగన్న,ప్రభాకర్,కాజా,ఉపాధ్యాయులు,తి మ్మప్ప,సచివాలయ సిబ్బంది,అంగన్వాడి కార్యకర్తలు,ఆశ వర్కర్లు,పారిశుధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు



## ఉప సభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు

**ఆకివీడు: చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21, నంది పత్రిక** పరిశుభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, చెత్త నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని రాష్ట్ర శాసన సభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు అన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఆకివీడు మండలం దుంపగడప గ్రామం నందు స్వచ్ఛ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొన్నారు. తొలుత స్వచ్ఛ రథాన్ని ఉపసభాపతి, జిల్లా కలెక్టర్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. గృహాలలో పనికిరాని ప్లాస్టిక్, ఇనప వస్తువులు, పుస్తకాలు, పేపర్లు, తదితర వస్తువులను ఈ వాహనం ద్వారా అమ్మితే వాటి విలువకు సమానంగా వస్తువులను వారు అందజేయడం జరుగుతుంది. పలువురు గ్రామస్తులు చెత్తను వాహనానికి అందించి, వాటి విలువకు తగిన వస్తువులను పొందే ప్రక్రియను ఉపసభాపతి, జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి, స్వచ్ఛ రథం ఏర్పాటు చేసిన పంచాయతీరాజ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా వ్యర్థ రహిత పాలన అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. వీధులలో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థులు ప్లకార్డులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధాన్ని కచ్చితంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులకు తెలిపారు. వాణిజ్య సంస్థలు, హోటళ్లలో సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. దీని కొరకు ప్రతి మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచంద్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు. ప్రజలు ఈ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. మీ ఇల్లు శుభ్రంగా ఉంచుకున్నట్లుగానే వీధులను శుభ్రంగా ఉంచాలని. మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. అభివృద్ధి చెందే దేశాల సరసన భారత్ నిలిచిందన్నారు. అభివృద్ధి లక్ష్యంగా స్వచ్ఛత, పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. పరిశుభ్రతపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇంటి వద్దనే తడి, పొడి చెత్తలు వేరు చేయాలని సూచించారు. ముఖ్యంగా రేపటి పౌరులుగా ఎదిగే నేటి విద్యార్థులు పరిశుభ్రతపై పూర్తిస్థాయిలో అవగాహన పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ చెత్తరహిత సమాజ నిర్మాణానికి ప్రజలంతా సహకరించాలని, సింగిల్ యుజ్డ్ ప్లాస్టిక్ నిషేధాన్ని పక్కాగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా వినియోగిస్తే జరిమానాలు విధించాలన్నారు. బయట మార్కెట్లో ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలన్నారు. పారిశుద్ధ్యంపై అందరూ కలిసి పని



చేయాలన్నారు. మన ఇంటిని మాదిరిగా మన వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. పరిశుభ్రత కార్యక్రమాలపై చిన్నారుల్లో చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర శాసనసభ ఉప సభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, పలువురు అధికారులతో కలిసి స్వయంగా చీపురుపట్టి చెత్తను శుభ్రపరిచారు. . ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి ఎన్.రామ్నాథ్ రెడ్డి, స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, డీఈవో ఇ.నారాయణ, గ్రామ సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, స్థానిక నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సి ఎస్ ఆర్ నిధులు రూ.40 లక్షల వ్యయంతో దుంపగడప జిల్లా పరిషత్ హై స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి





**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక** ఆకివీడు మండలం దుంపగడప గ్రామంలో విశాఖపట్నం దేవి సీ ఫుడ్స్ లిమిటెడ్ చైర్మన్ అండ్ డైరెక్టర్ పి.బ్రహ్మానందం సమకూర్చిన సి ఎస్ ఆర్ నిధులు 40 లక్షల రూపాయల వ్యయంతో దుంపగడప జడ్పీ స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి శనివారం రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శంకుస్థాపన చేశారు. దుంపగడప జడ్పీ స్కూల్ తరగతి గదుల నిర్మాణానికి ఉన్నత విద్యాశాఖ దుంపగడపలో 0.75 సెంట్లు స్థలాన్ని కేటాయించడం జరిగింది. ఈ సందర్భంగా శాసనసభాపతి మాట్లాడుతూ దుంపగడపలో జిల్లా పరిషత్ స్కూల్ కు తరగతి గదులు నిర్మాణానికి ముందుకు వచ్చి నిధులు సమకూర్చిన దేవి సీ ఫుడ్స్ యాజమాన్యాన్ని ఉపసభాపతి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ పి.శ్యాంసుందర్, గ్రామ సర్పంచ్ ముద్దే విశ్వేశ్వరరావు, ఎస్ఎంసి చైర్మన్ ఉమాకాంత లక్ష్మి, డిప్యూటీ డిఇఓ ఎన్.రమేష్, గ్రామ పెద్దలు పిన్నమరాజు శ్రీనివాసరాజు, తహసిల్దార్ ఫరూక్, ఎంపీడీవో బాబురావు, అధికారులు, స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## జిల్లాకు కేటాయించిన కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను నూరు శాతం వినియోగించాలి: జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక** భీమవరం కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం సర్వే, వైద్య, వ్యవసాయ, విద్య, పంచాయతీరాజ్, ఐ సి డి ఎస్, ఉద్యానవన శాఖల అధికారులతో సమావేశమై కేంద్రం జిల్లాకు కేటాయించిన ప్రాయోజిత పథకాల నిధుల వినియోగంపై సమీక్షించారు. తొలుత ఏ ఏ శాఖలలో ఏ ఏ పథకాల కింద ఎంత నిధులు మంజూరయ్యాయి, వాటిని ఎంతవరకు ఖర్చు చేశారు, ఇంకా ఎంత ఖర్చు చేయాలి, ఏ ఏ పనులు ప్రోగ్రెస్ లో ఉన్నవి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల వినియోగానికి ఒక మాసం గడువు మాత్రమే ఉన్నదని, ఈ లోపుగా నిధులను నూరు శాతం సద్వినియోగం చేయాలన్నారు. ఏదైనా ఇబ్బందులు ఉంటే నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ పథకాలు రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తూ జాతీయ లక్ష్యాలను సాధించడానికి రూపొందించబడ్డాయన్నారు. కేంద్రం నుంచి 60:40 నిష్పత్తిలో, కొన్ని పథకాల్లో 90:10 లేదా పూర్తి కేంద్ర నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష ఎపీసి పి.శ్యాంసుందర్, డిఎంహెచ్ఓ డా.జి.గీతాబాయి, జిల్లా సర్వే అధికారి జాషువా, పంచాయితీ రాజు ఎస్.ఇ శ్రీనివాసరావు, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ అధికారి రాజేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.హరి ప్రసాద్, ఐసిడిఎస్ ఎఓ విజయ లక్ష్మీ , వ్యవసాయ శాఖ ఎడి, పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానాలు

**కేసముద్రం, ఫిబ్రవరి 21(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ తొలి చైర్ పర్సన్ బానోత్ సునీత వెంకన్న, వైస్ చైర్మన్ డా. అల్లం రమ నాగేశ్వర్ లను శనివారం కల్వల గ్రామ సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, మండల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కొంతం స్వరూప శ్రీనివాస్ లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ కేసముద్రం మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేసి, మున్సిపల్ పరిధిలోని ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఆకాక్షించారు.





## విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేగిరాజు శివ వర్మ చేస్తున్న ప్రాతళ్ళమెరక అభివృద్ధి అభినందనీయం :రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక** విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ 30వ వార్షిక వేడుకలు సందర్భంగా నిర్వహిస్తున్న అభివృద్ధి పథంలో ప్రాతళ్ళమెరక కార్యక్రమంలో భాగంగా సుమారు ఒక కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం చేసిన మంచినీటి చెరువు, మైక్రో ఫిల్టర్, మంచినీటి పైపులైను, సీసీ కెమెరా సిస్టం ఏర్పాటును, సుమారు రూ.1.25 కోట్ల వ్యయంతో గ్రామ మురుగునీటిపారుదల కోసం చేసిన డ్రైనేజ్ సిస్టంను, సుమారు రూ.50 లక్షల వ్యయంతో చినపేట మంచినీటి చెరువు సంరక్షణ కొరకు కట్టిన వాల్, వాకింగ్ ట్రాక్, సిసి రోడ్లను, సుమారు రూ.25 లక్షల వ్యయంతో స్వర్గీయ వత్సవాయి రాధామణి స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను, స్వర్గీయ వత్సవాయి సూర్యనారాయణ రాజు ప్రజా వైద్యశాల పునః ప్రారంభం, అంబులెన్స్, తదితర సుమారు మూడు కోట్ల రూపాయల వ్యయంతో చెప్పిన పలు అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మ, బాపట్ల మాజీ శాసనసభ్యులు మంతెన అనంత వర్మ శనివారం కాళ్ల మండలం ప్రాతళ్ళమెరకలో సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ పట్టణానికి మించిన పల్లెగా ప్రాతళ్ళమెరక అభివృద్ధి ఉందంటే దీని వెనుక విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ వేగిరాజు శివ వర్మ కృషి ఎంతో ఉందన్నారు. వారి కృషితోనే ప్రాతళ్ళమెరక అభివృద్ధి జిల్లాలోనే చెప్పుకోదగినదిగా నిలిచిందన్నారు. ప్రతి ఒక్కరు వారి స్వస్థలానికి ఎంతో కొంత చేస్తే ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు తోడై ఆ ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందుతాయి అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి దాతలు ముందుకు రావాలన్నారు. ప్రభుత్వం, ప్రవేటు భాగస్వామ్యంతో మరింత అభివృద్ధిని సాధించవచ్చు అన్నారు. ప్రాతళ్ళమెరక అభివృద్ధిలో విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా వేగిరాజు శివ వర్మ కృషి ఎంతో ఘనమైనదన్నారు. ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాలలో ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, బాపట్ల శాసనసభ్యులు వేగేశ్న నరేంద్ర వర్మ, బాపట్ల మాజీ శాసనసభ్యులు మంతెన అనంత వర్మ, ప్రాతళ్ళమెరక సర్పంచ్ ఉష, విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ దంపతులు వేగిరాజు శివ వర్మ, సుజాత, కంతేటి వెంకటరాజు, కంతేటి శ్రీనివాసరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పామర్రు - దిగమర్రు నేషనల్ హైవే 165 రెండవ దశ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆకువీడు - దిగమర్రు అలైన్మెంట్ పరిశీలన...

**ఆకివీడు-ఉండి చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 21, నంది పత్రిక** పామర్రు - దిగమర్రు నేషనల్ హైవే 165 నిర్మాణంలో భాగంగా ఇప్పటికే ఆకివీడు వరకు నిర్మాణం చేపట్టగా, రెండవ దశలో ఆకివీడు నుండి దిగమర్రు వరకు రోడ్డు నిర్మాణానికి సంబంధించిన రూట్ మ్యాప్ ప్రకారం ఉన్న సమస్యలు పరిశీలించుటకు శనివారం ఆంధ్రప్రదేశ్ రోడ్లు భవనముల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి కృష్ణ బాబు శనివారం ఆకివీడు చేరుకున్నారు. అనంతరం ఆకివీడు మండలం అజ్జమూర్రు గ్రామం, ఉండి మండలం పెద్దపుల్లేరు, చిన్నపుల్లేరు, వాంద్ర గ్రామాలలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి నేషనల్ హైవే 165 రూట్ మ్యాప్ ప్రకారం ఉన్న పాయింట్లును పరిశీలించారు. స్థానికంగా ఉన్న సమస్యలు ఇబ్బందులు మరియు భూ సేకరణ సమస్యల వంటి అంశాలను సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలతో మాట్లాడారు. హైవే 165 నిర్మాణమునకు ప్రజలు సహాయ సహకారాలను అందించాలని, పామర్రు, దిగమర్రు నేషనల్ హైవే 165 పూర్తికావటం ద్వారా పామర్రు దిగమర్రు మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు వాణిజ్య వ్యవసాయ రంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్థానిక ప్రజలు ముందుకు వచ్చి ప్రాజెక్ట్ నిర్మాణమునకు సహకరించాలని అన్నారు. క్షేత్రస్థాయి పర్యటన అనంతరం ఆకివీడు తహసిల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజుతో సమావేశమై రోడ్డు అలైన్మెంట్ పై పరిశీలనలోని అంశాలను చర్చించారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయమునకు చేరుకుని రోడ్డు నిర్మాణ విషయంలో చేపట్టవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డితో చర్చించి, పలు సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, మోర్త్ రీజనల్ ఆఫీసర్ జి.హరికృష్ణ, ఆర్డిఓ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, తహసిల్దార్లు అహ్మద్ ఫరూక్, కె.నాగార్జున, ఆర్ అండ్ బి ఇంజనీర్లు, సిబ్బంది, ప్రజలు, ఉన్నారు.





## విజన్ 2047 స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా పనిచేస్తున్నాము ...మంత్రి బీసి

### కోయిలకుంట్ల స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛఆంధ్ర లో పాల్గొన్న మంత్రి





**కోయిలకుంట్ల ఫిబ్రవరి 21నందిపత్రిక** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ 2047 స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా మేము పనిచేస్తున్నామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసి జనార్దన్ రెడ్డి అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కోయిలకుంట్లలో నిర్వహించిన కార్యక్రమం లో మంత్రి పాల్గొన్నారు.కోయిలకుంట్ల కు వచ్చిన మంత్రికి స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. సంత పేటలో ఆర్వో ప్లాంట్ ను మంత్రి పారంభించారు. అనంతరం మంత్రి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వినియోగము వలన అనర్థాలు, చెట్లు నాటడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. ఈ ప్లాస్టిక్ కు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వివిధ శాఖల అధికారులు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మంత్రితో కలిసి స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, కూటమి నేతలు. ఈ సందర్భంగా కోవెలకుంట్లలోని స్థానికంగా ఉన్న షాపుల వారికి తడి - పొడి చెత్త డస్ట్ బిన్ లు పంపిణీ చేసిన మంత్రిలి దుకాణాల యజమానులు, దుకాణాల్లో ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని మంత్రి కోరారు ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనల మేరకు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా ప్రతి 3 వ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము ప్రజల్లో ఈ కార్యక్రమం పై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.మన శరీరాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లే మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి మన ఇంటి నుంచే స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద ఉద్యమం ప్రారంభం కావాలి.ఆంధ్రప్రదేశ్ ను ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టం, అనారోగ్యం బారిన పడుతున్న అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి.నేడు సమాజంలో ప్లాస్టిక్ కారణంగా అనేకమంది క్యాన్సర్ బారిన పడుతున్నారు.ఇప్పటికీ చాలా ప్రాంతాల్లో చెత్త తెచ్చి డ్రైనేజీ కాలువల్లో, వీధుల్లో వేస్తున్నారు.. ఇది అనారోగ్యాలకు కారణం అవుతుంది డ్రైనేజీల్లో చెత్త అడ్డుగా నిలబడి రోడ్ల మీదకి బురద వచ్చి చేరే పరిస్థితి నెలకొంది చెత్త సేకరణ వాహనాలు వచ్చినప్పుడు మాత్రమే చెత్తను ఆ వాహనాల్లో విధిగా వేయాల్సిన అవసరం ఉంది.ప్రతి ఇంటిలో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. కార్యక్రమం లో ఆయా శాఖల అధికారులు. స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మంత్రి వెంట ఉన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో రైతు సమస్యలపై చర్చించాలి

### -వైసీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి




**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 21, నంది పత్రిక** అసెంబ్లీ సమావేశాలు వారంరోజుల నుండి జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో కర్నూల్, నంద్యాల జిల్లాలలోని ఎమ్మెల్యేలు రైతు సమస్యలపై చర్చించే వారేలేరని, ఇకనైనా రైతు సమస్యలపై చర్చించాలనీ వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అసెంబ్లీలో తన తీరును మార్చుకోవాలని, ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించి చట్టసభకు పంపిస్తే, నియోజకవర్గంలోని రైతు సమస్యలను పక్కన పెట్టి వ్యక్తిగత పనులకు ప్రాధాన్యత ఇవ్వడం శోచనీయమన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్సీ అసెంబ్లీలో మాట్లాడి సెనగ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించారని ఆవిధంగా రైతులు గిట్టుబాటుధర కల్పించి ఆళ్లగడ్డ నియోజక వర్గంలో మొక్కజొన్న, శెనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయించేవిడంగా చర్చించాలన్నారు.అసెంబ్లీ వేదికగా రైతుల కష్టాలు వినిపించాల్సిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అక్కడ రాజకీయంగా గత ప్రభుత్వంపై బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ప్రతిపక్ష నేతలపై విమర్శలు చేయడం వల్ల ప్రజలకు వచ్చే ప్రయోజనం లేదని ఇకనైనా ఎమ్మెల్యే తన పద్ధతి మార్చుకుని, రైతుల పక్షాన మాట్లాడి రైతు సమస్యల పరిష్కారాణికి కృషి చేయాలన్నారు. లేనిపక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన తెలిపారు.

## విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, విద్యపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 21 నంది పత్రిక** కాళ్ల మండలం దుంపగడప వివి గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులతో కొంత సమయం మాట్లాడి పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చదువు పైనే పూర్తి దృష్టి ఉంచాలన్నారు. ఇతర వ్యాపకాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తుపై దృష్టి సారించాలని హితువు పలికారు. సెల్ఫోన్ల వినియోగం తగ్గించాలని, తరచూ గ్రంథాలయానికి వెళ్లి పుస్తక పఠనం చేయాలని సూచించారు. ఒకసారి క్రమశిక్షణ తప్పితే కాలం తిరిగి రాదని, మంచి క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత భవిష్యత్తును అందిపుచ్చుకోవాలని తెలిపారు. గత సంవత్సరం డిగ్రీ ఫైనల్ ఇయర్ లో ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థిని శోభారాణికి రూ.3 వేలు నగదు బహుమతిని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.సుజాత, కళాశాల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుంచిటీ వక్కలిగా సమీక్ష సమావేశాన్ని జయప్రదం చేయండి

### శ్రీ సాయి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ మంజునాథ్

**అమరాపురం నంది పత్రిక న్యూస్ పీబ్రవరి 21:** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్ నాగవనపల్లి మంజునాథ్ మాట్లాడుతూ నేడు మండల పరిధిలో ఉన్నటువంటి కుంచిటి వక్కలిగా కుల బాంధవులకు తెలియజేయడం ఏమనగా ఈ పాఠశాల ఆవరణలో వక్కలిగ సేవా సమితి సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కావున కుల బాంధవులు ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి అనంతరాజు అధ్యక్ష పదవీకాలం ముగియడంతో నూతన అధ్యక్షుని ఎన్నుకోవడానికి నేడు డైరెక్టర్లను ఎన్నుకోవాల్సి వస్తుంది. తద్వారా ఆసక్తి ఉత్సాహ కలిగినటువంటి కుల బాంధవులు ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని శ్రీ సాయి విద్యానికేతన్ కరస్పాండెంట్, కుంచిటి ఒక్కలిగా సేవా సమితి అమరాపురం తరపున నాగావనపల్లి మంజునాథ్ విన్నవించారు.



# పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత.

## స్వచ్ఛరత వాహనం ప్రారంభం. మంత్రాలయం సొసైటీ చైర్మన్ శ్రీ ఎన్ రామకృష్ణ రెడ్డి

మంత్రాలయం ఫిబ్రవరి 21, ;-పరిసరాలు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని మంచాల సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన " స్వచ్ఛ ఆంధ్ర డే"కార్యక్రమం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్వచ్ఛరత వాహనాని ప్రారంభానికి టిడిపి ఇన్చార్జి రాఘవేంద్ర రెడ్డి ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ టిడిపి యువ నాయకులు రాకేష్ రెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి మండలానికి ఒక ప్రత్యేక వాహనాన్ని ఏర్పాటు చేసి, ప్రతి గ్రామంలో ఉన్న ప్లాస్టిక్, స్టీల్, స్క్రాప్ వంటి వ్యర్థాలను సేకరించి కొనుగోలు చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడడం జరుగుతుందన్నారు శుభ్రమైన మండలం అభివృద్ధి చెందిన మంత్రాలయం" అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. మంత్రాలయం నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వేగం పెంచుతూ, గ్రామాల పరిశుభ్రత, పర్యావరణ సంరక్షణ, ప్రజల ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాల్లో ఇన్చార్జి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని పేర్కొన్నారు. రోడ్ల అభివృద్ధి దిశగా పర్యావరణం పరిరక్షణ దిశగాగ్రామాలు శుభ్రత దిశగామంత్రాలయంలో మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.అభివృద్ధి అంటే మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తున్న నాయకత్వం ఇదే అని ప్రజలు అభిప్రాయపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నూర్జహాన్, వీ=ా రమాదేవిగారు,సీడీపీఓ రాజేశ్వరి,పంచాయతీ దేవాలప్మెంట్ ఆఫీసర్ ఉపేంద్ర రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య, మాలపల్లి వెంకటేష్,టౌన్ ఇంచార్జ్ వరదరాజులు,అశోక్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు తిమ్మప్ప, చేపల నాగేష్ఎంపీటీసీ వెంకటేష్, , మేకల నరసింహులు, నరసింహులు, మోజెస్ దాసు, పవన్ కుమార్, రాజన్న,మేకల నరసింహ,రఘు, ఎఎ నరసింహ, రఘు, మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...



## బోడగుట్ట తండా పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్



కేసముద్రం, ఫిబ్రవరి 21(నంది పత్రిక):ప్రజాస్వామ్య వ్యవస్థలో ముఖ్యమైన అంశం స్వయం పాలన అని కల్వల కాంప్లెక్స్ హెచ్ఎం బండారు నరేందర్ అన్నారు. మండలం లోని పీక్ల తండా శివారు ఎంపీపీఎస్ బోడగుట్ట తండా ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి బండారు నరేందర్ మాట్లాడుతూ స్వయం పరిపాలన అంటే మనం మన పనులను మనమే బాధ్యతగా నిర్వహించుకోవడమన్నారు ఇది ప్రతి వ్యక్తి తన బాధ్యతలను తెలుసుకుని, సమాజ అభివృద్ధికి కృషి చేయడం స్వయం పరిపాలన యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ దినోత్సవం ద్వారా మనం విద్యార్థులకు నాయకత్వ గుణాలు, క్రమశిక్షణ, బాధ్యతాభావం వంటి విలువలను నేర్పించ బడతాయన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషిస్తూ తరగతులను నిర్వహించడం ద్వారా నాయకత్వ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదుగుతారు అన్నారు. విద్యార్థులు స్వయంగా పాఠాలు చెప్పడం, సమయపాలన పాటించడం, ఇతరులను గౌరవించడం వంటి అంశాలు నేర్చుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. తల్లిదండ్రులు మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలన్నారు. అలాగే, సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని, పాటలు, నృత్యాలు, ప్రసంగాలు వంటి కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలికి తీస్తున్నాయని, ఇవి మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటంలో ముఖ్య పాత్ర పోషిస్తాయన్నారు. మనం నేర్చుకున్న విలువలను జీవితంలో అమలు చేస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమ బహుమతులను గనె పావన అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం డివి రమణ, ఉపాధ్యాయుడు గనె యాదగిరి, బహుమతి దాత గనె పావన, ఉపాధ్యాయులు గుగులోతు మైబు, గుగులోత్ శిరీష, గుగులోతు నీల, బానోతు పద్మ, నేటి ఎంఈఓ జి మనీష్, నేటి హెచ్ఎం, జి.వసంత, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మాజీ డీసీసీ అధ్యక్షులు నల్లెల కుమార్ స్వామి 3వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళి

### రాష్ట యువజన కార్యదర్శి కుంజాసూర్యకూసుమాంజలి



ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21( నంది పత్రిక ) ములుగు జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షులు దివంగత నేత నల్లెల కుమారస్వామి 3వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క తనయుడు, రాష్ట్ర యువజన కార్యదర్శికుంజాసూర్యకూసుమాంజలి తో పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల ఇంచార్జి ఇర్సవడ్ల వెంకన్న పాల్గొన్నారు.జనహృదయనేతగా పేరుగాంచిన నల్లెల కుమారస్వామి ప్రజాసేవలను స్మరించుకుంటూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి తెలిపారు. అనంతరంఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరియు ప్రజా సమస్యల పరిష్కారానికి నల్లెల కుమారస్వామి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు నల్లెల కుమారస్వామి ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని వారు సంకల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, సర్పంచులు గద్దల నవీన్, దేవులపల్లి విజయ్ కుమార్, గోవిందరావుపేట మండల యూత్ అధ్యక్షుడు చింత క్రాంతి, మండల యూత్ ఉపాధ్యక్షుడు సయ్యద్ ముస్తఫా, మహిళలు మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వేను ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 21, నంది పత్రిక ఏకీకృత కుటుంబ సర్వే ను అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చి సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఏకీకృత కుటుంబ సర్వే పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో 6,30,947 కుటుంబాలను సర్వే చేయవలసి ఉండగా నేటి వరకు 4,73,506 కుటుంబాల సర్వేను వివిధ శాఖల సిబ్బంది పూర్తి చేయడం జరిగిందన్నారు. శాఖల వారీగా సూచించిన కుటుంబ సర్వే లక్ష్యాలను త్వరగా పూర్తిచేసి నివేదిక అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై. దోసి రెడ్డి, డిపిఓ ఎన్ రామ్నాథ్ రెడ్డి, జిల్లా విద్యుత్ శాఖ అధికారి పులి ఉషారాణి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జి గీతా బాయ్, జిల్లా సర్వే అధికారి జాషువా, జిల్లా ఫిషరీస్ అధికారి ప్రసాద్, జిల్లా పంచాయతీరాజ్ అధికారి వెంకట్రావు, వ్యవసాయ శాఖ ఏడి కే ఏ ఎస్ ఎస్ శ్రీనివాసరావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కోటిలింగరాజు, పాల్గొన్నారు.

## ఘనంగా టిడిపి ఇంచార్జ్ జన్మదిన వేడుకలు.



మంత్రాలయం ,ఫిబ్రవరి 21, . మంత్రాలయంలో టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సొసైటీ చైర్మన్ రామకృష్ణారెడ్డి యువ నాయకులు రాకేష్ రెడ్డి రాజారెడ్డి హాజరయ్యారు. సందర్భంగా బాణసంచ పేల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్ లక్ష్మయ్య చావడి వెంకటేష్ పవన్ ఇంచార్జ్ వరదరాజు ఎంపిటిసి వెంకటేష్ పవన్ కుమార్ నరసింహులు మోజేష్ దాసు రఘు రాజన్న మల్లికార్జున భాస్కర్ రెడ్డి రజాక్ రవి బసవరాజు తదితరులు పాల్గొన్నారు..

## 'మై టిడిపి' యాప్ పోస్టర్ ను ఆవిష్కరించిన ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 21 ( నంది పత్రిక ) నంద్యాల: తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు మరియు పార్టీ సమాచారాన్ని కార్యకర్తలకు వేగంగా చేరవేసేందుకు రూపొందించిన 'మై టిడిపి' (వీ ఎణూ) యాప్ పోస్టర్ను నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ శనివారం పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని "స్టేట్ టు బూత్ – లీడర్ టు కేడర్" అనే నినాదంతో ఈ యాప్ను పార్టీ రూపొందించిందని తెలిపారు. పార్టీ కార్యక్రమాలు మరియు ప్రజా సమస్యలపై సంబంధించిన సమాచారం క్షణాల్లో కార్యకర్తల మొబైల్కు చేరుతుందని ఆయన పేర్కొన్నారు. పార్టీకి సంబంధించిన ప్రతి అప్డేట్ నేరుగా కార్యకర్తలకు అందుతుందని . పోస్టర్పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేయడం ద్వారా సులభంగా యాప్ను డౌన్లోడ్ చేసుకోవచ్చు అని తెలిపారు . యాప్ వినియోగంలో ఏవైనా సందేహాలు ఉంటే 8886629888 నంబర్కు ఉదయం 9:00 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు సంప్రదించవచ్చని సూచించారు. నంద్యాల నియోజకవర్గంలోని తెలుగుదేశం కుటుంబ సభ్యులందరూ ఈ యాప్ను డౌన్లోడ్ చేసుకుని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృపాకర్, రంగ ప్రసాద్, గోవింద నాయుడు,భాస్కర్, సైలాబ్, నూనెపల్లె జయప్రకాష్ (జెపి), బాలు, జార్జ్, శరత్ పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం అన్నదానం కొరకు 50 వేలు విరాళం.



బేతంచెర్ల ఫిబ్రవరి 21 ( నందిపత్రిక ). నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ ఎస్ రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన శ్రీ మద్దులేటీ లక్ష్మీ నర సింహ స్వామి దేవస్థానం నందు జరుగు నిత్యాన్న దాన కార్యక్రమం నకు కడప జిల్లా బ్రహ్మం గారి మఠం వాసి వి. సురేంద్రా రెడ్డి 50 వేలు రూపాయలు ను, శ్రీ మద్దులేటీ స్వామి వారి దేవస్థానం నందు ప్రతిరోజు నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంనకు విరాళం ను శనివారం నాడు ఉపకమీషనర్ & శ్రీ మద్దులేటీ స్వామి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.స్వామి వారి తీర్థ ప్రసాదములను, అన్న దాన కార్యక్రమానికి 50 వేలు విరాళం అందజేసిన వి. సురేంద్ర రెడ్డికి అందించారు.

## సోదరుడి జ్ఞాపకార్థం విద్యార్థులకు కుర్చీలు, పలకల పంపిణీ.

కేసముద్రం, ఫిబ్రవరి 21(నంది పత్రిక):తమ సోదరుడిని మర్చిపోలేక అతని జ్ఞాపకార్థం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని జమలాపురం అంగన్వాడి కేంద్రంలోని విద్యార్థులకు కుర్చీలు, పలకలను శనివారం అందజేశారు. 14వ వార్డు పరిధి బడితండాకు చెందిన అజ్మీర సందీప్ ఐదవ వర్ధంతి సందర్భంగా సందీప్ జ్ఞాపకార్థంగా తన సోదరీమణులైన అజ్మీర సృజన, బానోతు ప్రియాంక జమలాపురం(బడి తండా) లోని అంగనవాడి కేంద్రంలో పిల్లలకి కుర్చీలు, పలకలను 14వ వార్డు కౌన్సిలర్ బానోత్ అరుణకుమారి దేవేందర్ ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత, బానోతు ప్రియాంక-వీరన్న, మాజీ వార్డ్ మెంబర్ గుగులోతు భద్రమ్మ-విజయ్, వాంకుడోత్ మౌనిక- ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ములుగు జిల్లా వ్యాప్తంగా జోరుగా" మద్యం" దందా!!



- గ్రామాల్లో"మద్యం" అనధికార విక్రయాలు
- లైసెన్స్డ్ దుకాణాల నుంచే అక్రమంగా సరఫరా
- బాటిల్పై అదనంగా రూ.40 వసూలు
- గుడుంబా స్థావరంలపై దాడులు చేయరు..
- పల్లెటూరులో అధిక ధరలకు అమ్ముతున్న బెల్ట్ షాపులును పట్టించుకోరు
- ఎక్సైజ్ శాఖ మొత్తం మామూళ్లకు అలవాటు పడింది..

ములుగు జిల్లా బ్యూరో ఫిబ్రవరి 21(నంది పత్రిక) ములుగుజిల్లా ఏటూరునాగారం, నూగుర్ వెంకటాపూర్ ఏజన్సీ ఏరియా పరిధిలో ఉన్న ఆయా ఆరు మండలాల్లో నూతన ఎక్సైజ్ పాలసీ సంవత్సరం నుంచి ఎక్కడ పడితే అక్కడే "బెల్టు"మద్యం షాపులు దర్శనమిస్తున్నాయి. కొందరు అధికార "మద్యం" వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి అనధికారికంగా అక్రమ మద్యం వ్యాపారం దందా కొనసాగిస్తున్నారు. గ్రామ, పల్లె, మండల కేంద్రం అనే తేడా లేకుండా పెద్ద ఎత్తున "బెల్టు" షాపులు నిర్వహిస్తూ మందుబాబు ల జేబులను గుల్ల చేస్తున్నారు.అసలు షాపుల కన్నా గ్రామాల్లో వెలసిన "బెల్టు" దుకాణాల ద్వారానే మద్యం విక్రయాలు జోరుగా.. హుషారుగా మరింత ఎక్కువగా జరుగుతున్నాయి.

మంగపేట లాంటి 1/70 యాక్ట్ ఉన్న మండలం లో 25 గ్రామపంచాయతీ ల్లో పలుచోట్ల, మరి కొన్నిచోట్ల వ్యాపారులు పోటాపోటీగా ఆలాంటి తమ ఆర్థిక మద్దతు కూడా ఇచ్చి బెల్ట్ షాపులను ఏర్పాటు చేస్తున్నారు.దీంతో కమలాపురం, మంగపేట, బోరు నరసాపురం, మల్లూరు,తిమ్మంపేట, చెరుపల్లి, రాజుపేట లాంటి పలు ప్రధాన గ్రామాల్లో ఎక్కడికక్కడే 'బెల్ట్ "షాపులు పదుల సంఖ్యలో కనిపిస్తున్నాయి. సిండికేట్లు ఒక్కో బాటిల్పై రూ.పది నుంచి రూ.15 అదనంగా ఇచ్చి మద్యం కొనుగోలు చేసుకుంటున్నా రు.అదే గ్రామాల్లో అయితే ఒక బాటిల్పై అదనంగా రూ.20 నుంచి రూ.30 పెంచి అమ్మకాలు చేపడుతున్నారు.కొన్నిసార్లు డిమాండ్ను బట్టి రూ.50 అదనంగా వసూలు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. మరోవైపు అడ్డదారిలో సంపాదన కోసం వ్యాపారు లు అడ్డదారులు వెతుక్కుంటున్నారు. ఈ మేరకు బెల్టు షాపులను ప్రోత్సహిస్తున్నా రు.ఏటూరునాగారం మండలంలో మూడు మద్యం దు కాణాలు ఉన్నాయి.కన్నాయిగూడెం మండలంలో రెండు షాపులు ఉన్నాయి.తాడ్వాయి మండలం లోని మూడు ఉండగా, అందులో ఒక దుకాణం నుంచి కేవలం "బెల్ట్" షాపులకే మద్యం సరఫరా అవుతుందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.వ్యాపారులు సైతం అసలు షాపుల కన్నా గ్రామాల్లో ఉన్న అనధికార "బెల్ట్" షాప్ల ద్వారా ఎక్కువ మద్యం అమ్మకాలు జరిగేలా చూస్తున్నారు. కిరాణా షాపులు, బడ్డీల్లో మద్యం అమ్మకాలు జరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఏ సమయంలోనైనా మద్యం దొరుకుతుంది. బెల్ట్ నిర్వాహకు లు లైసెన్స్ దుకాణాల్లో మద్యం సీసాలను కొనుగోలు చేసి ఆటోలు, ద్విచక్ర వాహనాలపై గ్రామీణ ప్రాంతాలకు తీసుకొని వచ్చి విక్రయాలు చేపడుతున్నారు.కొన్ని గ్రామాల్లో మూడు నుంచి ఏడు వరకు మద్యం "బెల్ట్" దుకాణాలు ఉన్నాయి.అంటే పరిస్థితి ఏ మేరకు ఉందొ అర్థం అవుతుంది. "బెల్ట్" దుకాణాలను నివారించాల్సిన బాధ్యత ఏటూరునాగారం ఎక్సైజ్శాఖ అధికారులపై ఉంది. కానీ,వారు ఎప్పుడు కూడా ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు సర్వత్రా నెలకొని ఉన్నాయి.నెలకోసారి ముందస్తుగా సమాచారం ఇచ్చి ఆపై తూతూ మంత్రంగా దాడులు నిర్వహించి చేతులు దులుపుకొంటున్నారని అన్ని గ్రామాల్లో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్టు షాపులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

**ప్రతి బాటిల్ పై పైసా వసూల్..** వైన్ షాపుల నిర్వాహకులు , ప్రింటెడ్ ధర కంటే క్వార్టర్కు రూ.10, ఫుల్ బాటిల్కు రూ.40 చొప్పున అధిక ధరలకు విక్రయి స్తూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెడు తున్నారు. మరికొన్ని గ్రామాల్లో నిర్వాహకులు ఇష్టారాజ్యంగా మద్యాన్ని అధిక ధరలకు అమ్మి అక్రమంగా డబ్బు లు సంపాదిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com